WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, జూలై 6, 2025 | సంపుటి - 21 | సంచిక 291 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## భర్తలను చంపేస్తున్న భార్యలు

- పరాయి మగాడి మోజులో హత్యలు
- హైదరాబాద్‌లోని బాచుపల్లిలో మరో ఘటన వెలుగులోకి
- ప్రియుడితో మాట్లాడొద్దన్నందుకు మర్డర్



2లో..

## నీటికుంటలో పడి అక్కాతమ్ముళ్ల మృతి

ఆదిలాబాద్ జిల్లాలో మావల పరిధిలోని గ్రీన్‌సిటీ సమీపంలో ఘటన

## హిమాచల్ అతలాకుతలం

- భారీ వర్షాలు, వరదలతో కొట్టుకుపోయిన రోడ్లు, భవనాలు, వంతెనలు
- ఇప్పటికే 72 మంది మృతి చెందారని వెల్లడి
- 700 కోట్లకు పైగానష్టం వాటిల్లిందన్న సీఎం సుఖ్వీందర్



2లో..

## టెక్సాస్‌లో భారీ వరదలు

**24మంది మృతి.. 30మంది బాలికల గల్లంతు**

అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షా లు కురుస్తున్నాయి. దీంతో వరదలు సంభవించాయి. టెక్సాస్ రాష్ట్రంలో భారీ వర్షా లు కురవడంతో నదులు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. టెక్సాస్ వరదలు ముంచెత్తడంతో ప్రజలు విలవిలలాడిపోతున్నారు.



2లో..

## ఆస్పత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జ్





## ప్రతి రెవెన్యూ గ్రామానికి జీపీఓలు

- వీఆర్‌వో, వీఏవోలకు మరో అవకాశం
- రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి భేటీ

**హైదరాబాద్, నినాదం:**

గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి ( జీపీవో) ను నియమిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందుకోసం గతంలో విఆర్‌వో ,విఎవో గా పనిచేసినవారికి జీపీవోలుగా అవకాశం కల్పించడానికి ప్రత్యేక పరీక్ష నిర్వహించడం జరిగింది. ఇందులో 3,454 మంది అర్హత సాధించారని తెలిపారు.

2లో..



# ఎవర్నీ వదలిపెట్టం

## చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

- సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు
- లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు
- పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం
- లైంగిక దాడులపై సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

*చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.*

2లో..

**హైదరాబాద్,జులై5(నినాదం):**

లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో సీఎం మాట్లాడారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు. సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## స్టాంప్ సవరణ చట్టం కోసం కసరత్తు

- అసెంబ్లీలో సవరణకు నిర్ణయం
- అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి

*రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సాధారణ ప్రజలకు నష్టం కలిగించకుండా వ్యాపార ఒప్పందాలపై పారదర్శకత ఉండేలా స్టాంప్ విధానాన్ని అమలు చేయాలనుకుంటున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇందుకు అనుగుణంగా తెలంగాణ సవరణ బిల్లు-2025ను తీసుకురావాలని నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.*

# అసెంబ్లీలోనే చర్చిద్దాం

## ఏ అంశమైనా చర్చకు మేం సిద్ధం

- బనకచర్ల కావచ్చు.. మరేదైనా కావచ్చు
- ప్రెస్‌క్లబ్ కాదు.. అసెంబ్లీలో సరైన వేదిక
- కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందన



*ఏ అంశమైనా చర్చకు అసెంబ్లీ దేవాలయం లాంటిదని, అక్కడే అన్ని విషయాలు చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.*

**హైదరాబాద్, జులై5(నినాదం):**

బనకచర్ల , రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ శాసనసభ స్పీకర్‌కి లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చకు సిద్ధమని మంత్రి పొన్నం ప్రకటించారు. విదేశాలకు వెళ్లడంతో ఈ విషయం కేటీఆర్‌కి తెలియకపోవచ్చని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే దేవాలయం లాంటి అసెంబ్లీలో చర్చ జరగాలని అన్నారు. ఎక్కడో ప్రెస్‌క్లబ్‌లో ఇలాంటి చర్చలు సహేతుకం కాదన్నారు.

2లో..




## వ్యవసాయంపై చర్చకు సిద్ధం

- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటా
- ఎవరు రైతులకు మేలు చేశారో.. చేయలేదో తేలుస్తాం
- చర్చకు కేసిఆర్ అవసరం లేదు.. నేను చాలు
- మీడియా సమావేశంలో రేవంత్‌కు కేటీఆర్ ప్రతిసవాల్

**హైదరాబాద్, జులై5(నినాదం):**

వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా రావడానికి సిద్ధమని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటానని, సీఎం రేవంత్‌రెడ్డి చర్చకు రావాలన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతుల బాగుపై కాంగ్రెస్ పార్టీ నేతల మాటలు.. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎరువులు, విత్తనాల కోసం రైతులు క్యూలైన్లలో చెప్పులు పెట్టడమేనా అని ప్రశ్నించారు.



## భూసమీకరణ ద్వారా మరో 20వేల ఎకరాలు

- స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం
- ఇందుకోసం 10వేల ఎకరాలు కేటాయింపు
- 4 కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
- పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ
- ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడమీ
- కిమ్స్ మెడకల్ కాలేజీ సహా 16 సంస్థలకు 65 ఎకరాలు
- చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డిఏ సమావేశంలో ఆమోదం

5లో..

## ఏపీలో నరకాసుర పాలన

- రోజు ఎక్కడో ఓ చోట వైసిపి నేతల హత్యలు
- వల్లభనేని వంశీని పరామర్శించిన పేర్నినాని, కొడాలి నాని



టిడిపి నేతలు ప్రతి రోజూ వైఎస్ఆర్ సిపి నేతలపై హత్యలు, హత్యా యత్నాలు చేస్తున్నారని మాజీ మంత్రి పేర్నినానిఆరోపించారు. ప్రతిరోజూ ఆడపిల్లలు బలవుతున్నారని అన్నారు. ఎపిలో నరకాసుర పాలన జరుగుతోందని, మనుషుల రూపంలో ఉన్న సైకోల పాలన నడుస్తోందని ధ్వజమెత్తారు. రాజకీయ ముసుగులో హత్యలు చేస్తున్నారని విమర్శించారు. సిఎం చంద్రబాబు నాయుడు పాలనపై ప్రజల్లో ఏహ్యభావం ఏర్పడిరదని చెప్పారు. వైయస్ఆర్ సిపి వాళ్లకు పనులు చేయొద్దని చెబుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయని విమర్శించారు.

## వారు పార్టీని వీడినా నష్టం లేదు

- పార్టీ విధానాలు నచ్చని వారు వెళ్లిపోవచ్చు..
- అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు
- గజమాలతో సత్కరించిన బీజేపీ అగ్రనేతలు
- మీడియా సమావేశంలో కొత్త అధ్యక్షుడి స్పష్టీకరణ



**హైదరాబాద్,జూలై5(నినాదం):** భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రామచందర్‌రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాషాయ నేతలు ఆయన్ను గజమాలతో సత్కరించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రామచందర్ రావుకు కిషన్ రెడ్డి అప్పగించారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడికి బీజేపీ శ్రేణులు అభినందనలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడారు.

2లో..

## రాజాసింగ్‌ను వదిలించుకునేందుకు సిద్ధం

**ఇక ఎంతమాత్రం ఉపేక్షించరాదన్న భావన**

**త్వరలోనే బీజేపీ నిర్ణయం తీసుకునే అవకాశం**

హైదరాబాద్, నినాదం:

పంటి కింద రాయిలా పరిణమించిన గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్‌ను వదిలించుకోవాలని బీజేపీ భావిస్తున్నట్టు- తెలుస్తున్నది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక తీరుపై కేంద్ర నాయకత్వం మీద నిరసన గళం విప్పిన రాజాసింగ్ ఏకంగా పార్టీకి రాజీనామా చేస్తూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశారు.

2లో..





## చదువుకుంటామన్న చిన్నారులకు అండ

**నెల్లూరు జిల్లా ఘటనపై మంత్రి లోకేశ్ హామీ**

పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క సాధనం విద్య. ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్న కసి, పట్టుదల ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవచ్చు : మంత్రి లోకేశ్

5లో..

## మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం

- ఒకేవేదికను పంచుకున్న ఠాక్రే సోదరులు
- దాదాపు 20 ఏళ్ల తరవాత ఒక్కటైన వేళ
- ఇక కలిసే సాగుతామని ఇద్దరూ ప్రకటన



## వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా సిద్ధమే

కొత్త రాష్ట్రాన్ని కేంద్రం ఇబ్బందులు పెట్టినా కేసీఆర్ నిలబడ్డారని గుర్తు చేశారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. నీటికి పల్లం ఎలా తెలుసో తెలంగాణ కు నీరు ఎవరు తీసుకు వచ్చారో అందరికి తెలుసు.. తెలంగాణ లో ఏ రైతును, ఎద్దును అడిగినా వ్యవసాయం పండుగ ఎవరు చేశారో చెప్తారు.. సీఎం నిన్న రంకెలు వేశాడు.. ఆయన సభ పెట్టాడంటే బూతులతోనే మాట్లాడతాడు.. మా పార్టీ తరుపున మీ సవాలు స్వీకరిస్తున్నాం.. ఎక్కడ చర్చ పెట్టినా వస్తాం.. మీకు కేసీఆర్ అవసరం లేదు.. మేము చాలు.. 72 గంటలు ఇస్తున్నాం.. మీరు ప్రిపేర్ అయి రండి.. సీఎంకు బేసిన్ లు తెలియదు బెండకాయలు తెలియదు.. సమైక్య రాష్ట్రంలో నీళ్లు ఇవ్వలేదు కాబట్టే తెలంగాణ ఉద్యమం పుట్టింది..సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నీళ్లు ఆంధ్రకు, నిధులు ఢిల్లీకి, నియామకాలు ఆయన అనునాయులకు వచ్చాయని అంటూ విమర్శలు గుప్పించారు. ఇందిరమ్మ రాజ్యం గొప్పతనం తెలియాలి అంటే బట్టలు విప్పి కొడతాం అన్నారు.. బనకచర్ల ద్వారా మీ గురువు చంద్రబాబు తీసుకెళ్తుంటే మీ తీరు తెలంగాణ సమాజం చూస్తూనే ఉంది. బురద జల్లి తప్పించుకునే అలవాటు సీఎం కి ఉంది.. 8 వ తారీఖు 11 గంటలకు సోమజిగూడా ప్రెస్ క్లబ్ కు మేము వస్తాము.. మీరు రండి మీడియా ముందే చర్చిద్దాం.. కేసీఆర్ ప్రభుత్వం నాట్లు వచ్చినప్పుడు రైతు బంధు ఇచ్చేది... ఓట్లు వచ్చేముందు రైతు భరోసా ఇస్తుంది కాంగ్రెస్.. ఇప్పటి వరకు రైతులకు ఎకరానికి 19 వేలు ఎగ్గొట్టారు. అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం.. మందికి పుట్టిన బిడ్డలు నా బిడ్డలు అనడానికి సిగ్గు లేదా.. మేము ఇచ్చిన ఉద్యోగాలు మీరు ఇచ్చినట్లు– చెప్పుకుంటున్నారు.. అశోక్ నగర్ లో చర్చకు వస్తావా.. ఈ మూడు రోజులు మీకు టైం ఇస్తున్నాం.. అప్పటివరకు మీరు చెప్పకుంటే.. 8వ తేదీన మేము సోమజిగూడా ప్రెస్‌క్లబ్ లో సిద్ధం గా ఉంటాం.. మీలాగా మందబలంతో కాకుండా 10,15 మందితో వస్తాం.. ఈయన ఇచ్చే డబ్బులతో ఢిల్లీటకీ టకీ అని మోగుతున్నాయి.. కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పినట్లు– చంద్రబాబు కోవర్ట్ రేవంత్ రెడ్డినే.. ఆ ఎమ్మెల్యే చాలా కరెక్టు గా చెప్పాడు.. అలా చెప్పిన ఎమ్మెల్యేను అభినందిస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు.

## అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సవాల్ చేయాల్సిన కేటీఆర్ ప్రెస్ క్లబ్‌లో చర్చ చేద్దాం అంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రెస్ క్లబ్‌లో చర్చ చేయడం సరైన విధానం కాదు. తెలంగాణ ప్రజానీకానికి తెలియాలంటే అసెంబ్లీలోనే చర్చ జరగాలి. చర్చకు మేము సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా.. చర్చ బషీర్ బాగ్‌లో కాదు శాసన సభలో చేద్దాం. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయండని కేసీఆర్‌తో లేఖ రాయించండని సూచించారు. బనకచర్లకు పునాది వేసింది బీఆర్ఎస్.. బేసిన్లు, భేషజాలు లేవని ఏపీకి నీటిని కట్టబెట్టింది ఆ పార్టీనేనని ఆరోపించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌తో నీటి ఒప్పందాలు చేసుకుంది ఎవరని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు, బనకచర్లపై అప్పుడు మౌనంగా ఉన్నది ఎవరని నిలదీశారు. తెలంగాణకు అన్యాయం చేసింది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీనేనని విమర్శించారు. ఇవన్నీ మరచి సవాళ్లు చేస్తే ప్రజలు నమ్మరని అన్నారు. అలాగే కేసీఆర్ను అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనమని చెప్పండన్నారు. మేము చర్చకు భయపడే వాళ్లం కాదన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట సవాళ్లు చేయడం ఏంటని ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి చూపిస్తామని కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.



## ఆస్పత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జ్

హైదరాబాద్, నినాదం:

మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ సోమాజిగూడ యశోద ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగా ఆయన గురువారం ఆసుపత్రిలో చేరారు. బ్లడ్ షుగర్, సోడియం స్థాయులు మానిటర్ చేయడానికి ఆసుపత్రిలో చేరాల్సిందిగా వైద్యులు సూచించారు. దీంతో ఆయన రెండు రోజులు అక్కడే ఉండి చికిత్స పొందారు. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో శనివారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి నందినగర్‌లోని నివాసానికి వెళ్లారు.

# ప్రతి రెవెన్యూ గ్రామానికి జీపీఓలు



రెవెన్యూ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు విఆర్‌వో, విఎవోలకు మరో అవకాశం కల్పించి ఇందుకు సంబంధించి అర్హత పరీక్ష త్వరలో నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ కార్యదర్శి డి ఎస్ లోకేష్ కుమార్‌తో కలిసి రెవెన్యూ సంఘాలతో సమావేశమై ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారిని నియమించడంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని విఆర్‌వో విఎవో వ్యవస్థను రద్దు చేసి సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందన్నారు.రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం లక్ష్యంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, అదేవిధంగా సామాన్య ప్రజలకు రెవెన్యూ సేవలను చేరువ చేయడానికి ప్రజా కోణంలో నిర్ణయాలు తీసుకొని గ్రామ పాలనా అధికారుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మీ అందరి సహకారంతో రెవెన్యూ సదస్సులు విజయవంతమయ్యాయని సంతృప్తి వ్యక్తం చేశారు. భూ భారతి ఫలితాలు ప్రతి పేదవాడికి చేరేలా చట్టం అమలుకు క్షేత్రస్థాయిలో పనిచేయాలని కోరారు. పదవులు శాశ్వతం కాదని పదవిలో ఉన్నప్పుడు తీసుకున్న సంస్కరణలు విధాన పరమైన నిర్ణయాలు పదిమందికి మేలు జరిగేలా ఉండాలన్నారు. సమావేశంలో తెలంగాణ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వంగా రవీందర్ రెడ్డి, కె. గౌతమ్ కుమార్, తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వి. లచ్చిరెడ్డి, కె. రామకృష్ణ, తెలంగాణ తహసీ ల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. రాములు, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. రామ్‌రెడ్డి,వి. భిక్షం, ట్రెసా అసోసియేట్ అధ్యక్షులు పి.రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు నిరంజన్, రాష్ట్ర నాయకులు రమణరెడ్డి , రామకృష్ణా రెడ్డి, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సిసిఎల్‌ఎ యూనిట్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఆర్. రాంబాబు, క్రిష్ణచైతన్య, తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు జి. ఉపేందర్ రావు. లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# స్టాంప్ సవరణ చట్టం కోసం కసరత్తు

రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సాధారణ ప్రజలకు నష్టం కలిగించకుండా వ్యాపార ఒప్పందాలపై పారదర్శకత ఉండేలా స్టాంప్ విధానాన్ని అమలు చేయాలనుకుంటున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇందుకు అనుగుణంగా తెలంగాణ సవరణ బిల్లు–2025ను తీసుకురావాలని నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ సవరణ బిల్లుపై శనివారం నాడు డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి. ఎస్.లోకేష్ కుమార్, న్యాయ వ్యవహారాల కార్యదర్శి రెండ్ల తిరుపతి, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, ముఖ్యమంత్రి కార్యాలయ ఒఎస్డి వేముల శ్రీనివాస్ తదితరులతో సమావేశం నిర్వహించారు. భారతీయ స్టాంపు చట్టం 1899 ప్రకారం, తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లను మరియు 26 ఆర్టికల్స్ ను సవరించుట కొరకు 2021 సంవత్సరంలో శాసనసభలో సవరణ బిల్లును ఆమోదించి కేంద్రప్రభుత్వం ఆమోదం కొరకు పంపడం జరిగిందని అయితే ఈ బిల్లుపై కేంద్రం వ్యక్తం చేసిన అభ్యంతరాలకు సమాధానం ఇచ్చినప్పటికీ 2023 జనవరిలో భారత ప్రభుత్వం ఈ సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపించడం జరిగిందని ఈ సందర్భంగా అధికారులు మంత్రి దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2021లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లును ఉపసంహరించుకొని ప్రస్తుత కాలానికి అనుగుణంగా 2025 సవరణ బిల్లును తీసుకురావాలని నిర్ణయించినట్లు– వెల్లడిరచారు. సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని, నిబంధనలు కట్టుదిట్టమైన రూపంలోకి తీసుకురావడం కొత్త ఒప్పందాలకు చట్టబద్ధత కల్పించడం లక్ష్యంగా బిల్లును రూపొందించాలని అలాగే పాత చట్టంలో లేనివాటిని కొత్త చట్టం పరిధిలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని సూచించారు. సామాన్య మధ్యతరగతి ప్రజానీకంపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరల సవరణ జరగాలన్నారు. ఏపి ప్రాంతాల్లో ఎక్కువ వ్యత్యాసం ఉంది అక్కడ హేతబద్ధంగా ఎంత శాతం పెంచేందుకు అవకాశం ఉంది తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యుదయం కోసం ఎన్నో చర్యలు చేపడుతోందని దీనిలో భాగంగా మహిళలకు స్టాంప్ డ్యూటీ– తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని అలాగే కొత్త, పాత అపార్ట్‌మెంట్ లకు స్టాంప్ డ్యూటీ– ఒకే విధంగా ఉందని పాత అపార్ట్ మెంట్‌లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణనలోకి తీసుకొని స్టాంప్ డ్యూటీ– తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని ఈ రెండు అంశాలపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి విధివిధానాలపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.

## ఎవర్నీ వదలిపెట్టం..



ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినందిస్తున్నా.. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ–లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు–గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.

# వారు పార్టీని వీడినా నష్టం లేదు



సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్షుడి వరకు రావడం బీజేపీలోనే సాధ్యమని.. ఇందుకు తన ఎన్నికే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి స్పష్టమైన కార్యచరణతో ముందుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతామన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ చేసిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిసి ఇష్టమొచ్చినట్లు హామీలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు ఉసురు తగులుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతపై దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన యూరియాను రాష్ట్ర పాలకులు తినేశారా అని ఆరోపించారు. మోడీ, బీజేపీని తిట్టడమే కాంగ్రెస్ సామాజిన న్యాయ సభ ఉద్దేశమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. అంతకుముందు తన నివాసం నుంచి ర్యాలీగా వచ్చిన రామచందర్‌రావు ఉస్మానియా వర్సిటీలోని సరస్వతీ దేవాలయంలో, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ విధానాలు నచ్చనివారు పార్టీని వీడినా నష్టం లేదంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ విధానాలు, నిర్ణయాలు నచ్చక ఎవరు పార్టీని వీడినా నష్టం లేదని రామచంద్రరావు అన్నారు. పార్టీని నమ్ముకున్నవారిని బీజేపీ ఎప్పుడూ మోసం చేయదని, అందుకు తానే ఉదాహరణ అని చెప్పారు. పార్టీ అభివృద్ధికి పని చేసిన వారందరికీ అవకాశాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ దోపిడీకి తెలంగాణ అక్షయ పాత్రగా మారిందని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆరోపించారు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీ దోపిడీకి అక్షయపాత్రలుగా మారాయని వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్క హామీని కూడా సమర్థంగా అమలు చేయలేకపోందని, ప్రజలకు ఏం సమాధానం చెబుతుందని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ సందర్భంగా రామచంద్రరావు స్పందిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో 6 గ్యారంటీ–లు, 13 హామీలు అంటూ భారీగా హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని అన్నారు. కులగణన పేరిట బీసీలకు అన్యాయం చేసి, ముస్లింలను బీసీ కోటాలో చేర్చడమే కాంగ్రెస్ సామాజిక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు మళ్లీ మోసపోరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్ల పాలనలో వెనుకబడిన వర్గాల వారిని ఎన్నడూ ప్రధానమంత్రి గాని ముఖ్యమంత్రిగా చేయలేద ని విమర్శించారు.

### రాజాసింగ్‌ను వదిలించుకునేందుకు సిద్ధం

ఈ లేఖ ఆధారంగా స్పీకర్‌కు లేఖ రాసి తన అసెంబ్లీ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయించాలని మాట్లాడారు. తాను ఇక ఏమాత్రం బీజేపీ సభ్యుడిని కానని కూడా ప్రకటించారు. దీంతో ఇదే అదునుగా ఆయనను పార్టీ నుంచి బయటకు పంపాలని రాష్ట్రంలోని పలువురు నేతలు పావులు కదుపుతున్నట్టు– తెలిసింది. పలుమార్లు పార్టీని, పార్టీ నేతలను ఇరుకున పెట్టేలా వ్యవహరించిన రాజాసింగ్‌ను వదిలించుకోవడానికి ఇదే కలిసి వచ్చిన సమయమని వారు భావిస్తున్నట్టు సమాచారం. ఇంకెంతకాలం ఆయనను భరించాలని పలువురు నేతలు పార్టీ అధిష్ఠానం పెద్దల వద్ద ప్రస్తావించినట్టు తెల్సింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి, సంస్థాగత వ్యవహారాల జాతీయ కార్యదర్శి తదితరులకు ఇదే విషయాన్ని రాష్ట్ర పార్టీ నివేదించినట్టు– సమాచారం. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కేంద్ర పార్టీకి ఒక లేఖను కూడా పంపినట్టు– తెలిసింది. లేఖపై సంతకం చేసిన వారిలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్, కొత్త అధ్యక్షుడు రాంచందర్‌రావు సహా ముఖ్య నేతలంతా ఉన్నట్టు– చెప్తున్నారు. కేంద్ర నాయకత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ ఇస్తే స్పీకర్‌కు రాజాసింగ్‌పై పార్టీ నిర్ణయాన్ని వివరిస్తూ లేఖ రాయాలని నిర్ణయించినట్టు– తెలిసింది. పార్టీ ఆదేశాలు వస్తే అప్పుడు స్పీకర్‌కు లేఖ ఇస్తామని బీజేపీకి చెందిన కీలక నేత ఒకరు వెల్లడిరచారు. ఒకవేళ బీజేపీ కేంద్ర నాయకత్వం సమ్మతిస్తే జులై నెలాఖరులోపే రాజాసింగ్ వ్యవహారం తేలిపోతుందని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. పార్టీతోపాటు– అసెంబ్లీ స్పీకర్ కూడా ఆయన రాజీనామాను ఆమోదిస్తే గోషామహల్‌లో ఉప ఎన్నిక తప్పదని తెలుస్తున్నది. జూబ్లీహిల్స్‌తోపాటే గోషామహల్‌కు కూడా ఉప ఎన్నిక జరిగే అవకాశాలు ఉంటాయి. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్‌లో షెడ్యూల్ విడుదల కానుంది. అప్పుడే రాష్ట్రంలోని ఈ రెండు నియోజకవర్గాలకు కూడా ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.




## భర్తలను చంపేస్తున్న భార్యలు

**హైదరాబాద్, నినాదం:**

ఈ మధ్య ప్రియుడి కోసం భార్యలు కట్టుకున్న భర్తలను క్రూరంగా హతమారుస్తున్న ఘటనలు వెలుగు చూస్తేనే ఉన్నాయి. తాజాగా అలాంటి ఓ ఘటన నారాయణపేట జిల్లా పరిధిలో చోటు– చేసుకుంది. ప్రియుడితో మాట్లాడొద్దని చెప్పినందుకు కట్టుకున్న భర్తని దారుణంగా హత్య చేసింది ఓ భార్య. భర్తను హత్య చేసి ఆత్మహత్యగా క్రియేట్ చేసింది. తాగిన మత్తులో ఉన్న భర్త ఛాతిపై కూర్చొని గొంతు నులిమి కిరాతకంగా చంపింది. కర్ణాటక సరిహద్దులోని నారాయణపేట జిల్లా(మండలం) కోటకొండ గ్రామానికి చెందిన అంజిల(32)కు ధన్వాడ మండలం రాంకిష్టయ్య పల్లి గ్రామానికి చెందిన రాధతో పదేళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌లోని బాచుపల్లికి వచ్చారు. ఇక్కడే కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇంతలో రాధ ధన్వాడకు చెందిన ఓ యువకుడితో వివాహేతర బంధం పెట్టుకుంది. ఈ విషయం కాస్త అంజిలప్పకు తెలిసింది. దీంతో ఆ యువకుడితో మాట్లాడొద్దని అంజిలప్ప రాధను మందలించాడు. దీంతో భర్తను అడ్డుతొలగించుకోవాలని భార్య ప్లాన్ వేసింది. గత నెల 23న తాగిన మత్తులో ఉన్న భర్త అంజిలప్ప పడుకుని ఉండగా.. గొంతు నులిమి హత్య చేసింది.తన భర్త అకస్మాత్తుగా చనిపోయాడని అందరినీ నమ్మించింది. అంత్యక్రియల కోసం భర్త మృతదేహాన్ని గ్రామానికి తీసుకెళ్లింది. మృతదేహం గొంతుపై ఉన్న గాయాలు గమనించిన కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టంలో గొంతుపై ఒత్తిడి వేయడం వల్ల అంజిలప్ప మరణించినట్లు– తేలింది. దీంతో భార్యను అనుమానించిన పోలీసులు.. తమదైన రీతిలో విచారించారు. భర్తను తానే చంపినట్లు భార్య రాధ ఒప్పుకుంది. తన ప్రియుడితో మాట్లాడ వద్దని మందలించడం వల్లనే చంపానని చెప్పింది. ఆమెను అరెస్ట్ చేసిన బాచుపల్లి పోలీసులు రిమాండ్ కు తరలించారు.

## అక్కాతమ్ముళ్ల మృతి

**అదిలాబాద్, నినాదం:**

ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. మావల పరిధిలోని గ్రీన్ సిటీ సమీపంలో సైకిళ్లు నడుపుతూ వెళ్తుండగా.. ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న నీటి కుంటలో పడి అక్క వినూత్న (11), తమ్ముడు విధాత (9) మృతి చెందారు. వారి మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలిని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు– వెల్లడించారు.



## హిమాచల్ అతలాకుతలం

**సిమ్లా, నినాదం:**

హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వీటి ప్రభావంతో కురుస్తున్న కుండపోత వర్షాలతో హిమాచల్ ప్రాంతంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. కొండచరియలు విరిగి పడుతున్నారు. ఇప్పటివరకూ 72 మంది మృతి చెందారు. 40 మంది గల్లంతయ్యారు. ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా 500కి పైగా రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో వరద సహాయక చర్యలు ముమ్మరం కొనసాగుతున్నాయి. 7 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని అంచనా నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ఈ ఏడాది భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్ అతలాకుతలమవుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక వరదలు, భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుండి కనీసం 72 మంది ప్రాణాలు కోల్పోయారని, 40 మంది గల్లంతయ్యారని, 100 మందికి పైగా గాయపడ్డారని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు నివేదించారు. రాష్ట్రంలో 14 ప్రాంతాల్లో భారీ వర్షాలు సంభవించాయని, మౌలిక సదుపాయాలను తీవ్రంగా దెబ్బతీశాయని ముఖ్యమంత్రి సుఖు చెప్పారు. రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ సెంటర్ ప్రాథమిక అంచనాల ప్రకారం, భారీ వర్షాల వల్ల కలిగిన నష్టం రూ.541 కోట్లుగా అంచనా వేయగా, వాస్తవ నష్టాలు రూ.700 కోట్లకు దగ్గరగా ఉండవచ్చని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నష్టానికి సంబంధించి ఇంకా నివేదికలు వస్తున్నాయి. అనేక భవనాలు, రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. కాంగ్రా, సిర్మౌర్, మండి జిల్లాల్లో ఆదివారం అతి భారీ నుండి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని స్థానిక వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇక ఇవాళ, సోమ, మంగళవారాల్లో ఉనా, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, చంబా, సోలన్, సిమ్లా, కులు జిల్లాలకు కూడా ఆరంజ్ అలర్ట్స్ జారీ చేశారు. ఆరంజ్ అలర్ట్ తీవ్రమైన వాతావరణ ముప్పును సూచిస్తుంది. జిల్లాల వారీగా మృతుల సంఖ్య వివరాలు చూస్తే, మండిలో డజనుకు పైగా చనిపోగా, 40 మంది తప్పిపోయినట్లు– సమాచారం. కాంగ్రా జిల్లాలో 13 మంది మరణించారు. చంబా జిల్లాలో 6 గురు, సిమ్లా జిల్లాలో 5 మంది, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, కిన్నౌర్, కులు, లాహౌల్ స్పితి, సిర్మౌర్, సోలన్, ఉనాలో కూడా మరణాలు సంభవించాయి. ఇప్పటికే పలు మార్లు రెడ్, ఆరంజ్ రెయిన్ అలర్ట్స్ జారీ చేశారు.

## టెక్సాస్‌లో భారీ వరదలు

న్యూయార్క్:

అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరదలు సంభవించాయి. టెక్సాస్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురవడంతో నదులు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. టెక్సాస్ వరదలు ముంచెత్తడంతో ప్రజలు విలవిలలాడి పోతున్నారు. భారీ వరదలు విలయతాండవం సృష్టించడంతో 24 మంది మృతి చెందారు. 30 మంది బాలికలు గల్లంతైనట్టు సమాచారం. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గ్వాడాలు పే నది ఉప్పొంగ ప్రవహిస్తుండడంతో లోతట్టు– ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ ప్రకృతి విపత్తులో ఇప్పటివరకు 24 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మందికి పైగా బాలికలు గల్లంతయ్యారు. వర్షాల కారణంగా హంట్ ప్రాంతంలోని గ్వాడాలుపే నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇప్పటి వరకు 24 మంది మృతి చెందినట్లు స్థానిక అధికారులు ధ్రువీకరించారు. వరదల్లో చిక్కుకున్న దాదాపు 200 మందికి పైగా ప్రజలను రక్షించారు. గ్వాడాలుపే నదీ తీరంలో ఉన్న ప్రముఖ క్రిస్టియన్ క్యాంప్‌లో వేసవి శిక్షణాశిబిరం నిర్వహిస్తున్నారు. ఈ క్యాంప్‌ను వరదలు ముంచెత్తడంతో ఇందులో దాదాపు 23–25 మంది బాలికలు గల్లంతైనట్లు అధికారులు వెల్లడిరచారు. దీంతో ఈ బాలికల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# విద్య, వైద్య రంగంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ



- ఆధునిక సాంకేతిక పట్ల విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలి
- డిజిటల్ పాఠశాలగా మంథని జడ్పిహెచ్ఎస్ ను తీర్చిదిద్దాలి
- ఏఐ టూల్స్, స్పోకన్ ఇంగ్లీష్ పై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించాలి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**మంథని జూలై 5( నినాదం న్యూస్):** విద్య వైద్యం రంగంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.శనివారం మంథని పట్టణంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు చేశారు.మంథని జూనియర్ కళాశాల మైదానంలో 35 లక్షల నిధులతో చేపట్టిన సింథటిక్ టెన్నిస్ కోర్టు, 10 లక్షలతో చేపట్టిన చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులకు, 4 కోట్ల 5 లక్షల 50 వేల రూపాయలతో చేపట్టిన రావుల చెరువు బ్యూటిఫికేషన్ పనులకు , 2 కోట్ల 99 లక్షల రూపాయలతో చేపట్టిన అయ్యగారి చెరువు బ్యూటిఫికేషన్ పనులకు , గంగపురి వద్ద 2 కోట్ల 55 లక్షల రూపాయలతో చేపట్టిన 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు



శంకుస్థాపన చేశారు. మంథని పట్టణంలోని బోయిన్ పేట వద్ద 12 లక్షల రూపాయలతో నిర్మించిన చిల్డ్రన్ పార్క్, పోచమ్మ వాడ పాల కేంద్రం వద్ద ఉష ఇంటర్నేషనల్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మహిళ కుట్టు శిక్షణ కేంద్రాన్ని , సీతారామ సేవా సదన్ సౌజన్యంతో మంత్ర పురి పరిసర గ్రామ ప్రజలకు బ్రహ్మ తీర్థం ముక్తి దామం (గ్యాస్ ఆధారిత జ్వ లన యంత్రం) , జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో సీడ్స్ ఎన్.జి.ఓ ద్వారా 58 లక్షలతో నిర్మించిన అధునాతన డిజిటల్ క్లాస్ లు, లైబ్రరీని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా , వైద్యం రంగాల పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని అన్నారు. పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని నమ్మకం కలిగిస్తూ బడి బాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. మంథని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 25 మంది కొత్త విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుంచి వచ్చి చేరడం చాలా సంతోషకరమని అన్నారు.గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని అన్నారు. నిబంధనల ప్రకారం ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతులకు తన వంతు ప్రయత్నం చేస్తానని మంత్రి తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహించి నూతనంగా 10 వేల పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని అన్నారు. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను మొదటి ఏడాదిలోనే భర్తీ చేశామని ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు ఎక్కడ ఎటువంటి ఆరోపణలు రాకుండా పారదర్శకంగా పూర్తి చేసామని చెప్పారు. మంథని నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో డిజిటల్ క్లాస్ లను ఏర్పాటు చేయాలని, దీని కోసం సిఎస్ఆర్ నిధులు వినియోగిస్తామని రోబోటిక్స్, డ్రైవర్ లెస్ కార్లు వంటి సాంకేతిక అంశాలు పిల్లలకు నేర్పాలన్నారు. మంథని లో ఉన్న ప్రోటో టైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ను విద్యార్థులు వాడుకోవాలని మంత్రి సూచించారు. ఏఐ టూల్స్ (కృత్రిమ మేధస్సు) పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని అన్నారు. టీచర్స్ కు కూడా ఏ.ఐ బోధన పై శిక్షణ అందిస్తామని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్ రావాల్సిన అవసరం ఉందని, దీని కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. మంథని పాఠశాలలో టీచర్లకు డిజిటల్ స్టాఫ్ రూమ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. మంథని పట్టణంలో చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ ఏర్పాటు చేశామని, 30 మంది యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. స్థానిక యువతకు , విద్యార్థులకు నైపుణ్యాలు పెంచితే పరిశ్రమలు కూడా ఇక్కడ అధికంగా వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE 1 SENIOR CIVIL JUDGE: R.R.DIST AT: L.B.NAGAR
O.S..No. 228 of 2025

BETWEEN:
Desani Bhanu Rithvik Reddy and another ...Plaintiffs
AND
All concerned and another ....Defendants
To,
All concerned

Please take notice that the Plaintiffs filed the present suit for claiming declaration and the Hon'ble court ordered to take notice through Paper Publication for public notice, hence if any person/s having any objections can approach the Hon'ble court and appear before the Hon'ble court by in person or through their advocate on 17/07/2025, otherwise the matte will be decided as per law.

Sd/-
K.V. L.N.MURTHY
K.V.M.RAO
K.SOMRAJ
R.NEETHIKA
#103,ASHOKA CHAMBERS
ADARSH NAGAR
HYDERABAD-63
Cell: 9848-416979
7680872137

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా NAKREKAL బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 06.10.2025 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Elevated Ground Floor, H.NO: 18-2/3,
Main Road, Nakrekal,
Nalgonda District, Telangana State,
Pin – 508211.
Phone No - 08682252533, 09188902842, 08138949800.
Email id - mgnak3236@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

यूनियन बैंक Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చౌటుప్పల్ బ్రాంచ్

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ క్రింద తెలుపబడిన కాతాదారుడు మా బ్యాంకు నందు బంగారు ఆభరణములు తాకట్టు పెట్టి రుణం పొందియున్నారు. ఇట్టి రుణమును సకాలంలో తిరిగి చెల్లించనందున తాకట్టు పెట్టిన బంగారు ఆభరణములను తేది: 23.07.2025 మధ్యాహ్నం 3.00 గం॥లకు మా బ్యాంకు ఆవరణములో వేలం నిర్వహించబడును.


| ఖాతా నెం. | రుణగ్రహీతల పేరు మరియు చిరునామా | రుణం | నికర బరవు |
|---|---|---|---|
| 126516540006264 | చితుకూరి జితేందర్ తండ్రి చితుకూరి భాస్కర్ రెడ్డి, డి.నెం. 2-21, చొక్కరపల్లి, గన్నేర్వరం, గానీర్వారం, కరీంనగర్-505530. | రూ. 1,03,000/- | 25.00 గ్రాములు |

షరతులు: 1) వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 10,000/- ధరావత్తు సొమ్ముగా చెల్లించి పాల్గొనవలెను. 2) వేలం పాట ద్వారా ఆభరణములు పొందిన వారు మొత్తం సొమ్మును వెంటనే చెల్లించవలెను. 3) బ్రాంచి మేనేజరుకు వేలంను నిర్వహించుటకు/రద్దుచేయుటకు/ఆమోదించుటకు/వాయిదా వేయుటకు అధికారము కలదు. ఇతర వివరములకు బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించగలరు.

## ఎంపి ఈటలను కలిసిన శివనాగరాజు

### జమ్మికుంటలోని ముంపు కాలనీల సమస్యలపై చర్య తీసుకోండి

### సానుకూలంగా స్పందించిన ఈటల



**జమ్మికుంట, జూలై 5 (నినాదం న్యూస్):**జమ్మికుంట పట్టణంలో వర్షాకాలం వచ్చిందంటే ఇళ్లలోకి నీరు వచ్చి సామాన్య కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఎం పి ఈటల రాజేందర్ ను కలసి సమస్యలను వివరించిన బి.జె.వై.ఎం నాయకుడు శివ నాగరాజు. ఈ సమస్యల దృష్ట్యా సానుకూలంగా ఎం పి ఈటల స్పందిస్తూ జమ్మికుంట బి జె వై ఎం నాయకులూ నిరుపేద కుటుంబాలకు ఆసరాగా ఉండాలని నా సహాయ సహకారాలు ఎల్లవేళలా పట్టణ ప్రజలకు వుంటాయని తెలిపినట్లు శివ నాగరాజు పత్రిక ప్రకటనలో తెలిపారు . ఈ కార్యక్రమంలో బి.జె.వై.ఎం నాయకులూ సాధిక్ తదితరులు పాల్గొన్నారు .

## జర్నలిస్ట్ సంక్షేమానికి పకడ్బందీ చర్యలు

- ప్రభుత్వ పథకాల్లో జర్నలిస్టులకు భాగస్వామ్యం చేస్తాం
- రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు

**మంథని జూలై 5( నినాదం న్యూస్):** జర్నలిస్ట్ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.శనివారం మంథని పట్టణంలో మంథని ప్రెస్ క్లబ్ ను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న, అధికారంలో ఉన్నా కూడా రాజకీయాలకతీతంగా మంథని ప్రజల శ్రేయస్సు అభివృద్ధి కోసం పని చేశానని అన్నారు. ప్రెస్ క్లబ్ లోని మీడియా మిత్రులు ఫోర్త్ పిల్లర్ లాగా తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని మంత్రి సూచించారు. గత పాలకుల హయాంలో కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి



కృషి చేశామని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పత్రికలు, పాత్రికేయ మిత్రులు వారధిగా ఉన్నారని అన్నారు. మంథని ప్రాంతంలో ఉన్న పాత్రికేయులకు గతంలో పట్టాలు పంపిణీ చేశామని మంత్రి గుర్తు చేశారు.జర్నలిస్ట్ మిత్రులు కోరిన విధంగా ఇందిరమ్మ ఇండ్లు, సిఎస్ఆర్ నిధులు, ఇతర సంక్షేమ పథకాలు అమలు లో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు నాయకులు పాల్గొన్నారు.

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.
సంప్రదించు నెం.: 022-68194000/022-66211000. బ్రాంచ్: తిరుమల టాకీస్ క్రాస్ రోడ్

వేలం సహిత అమ్మకపు ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద క్ర.సం. 1 అయిన రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి పూర్తిగా చెల్లించమని కోరుతూ, విఫలమైనచో బకాయి వసూలు కొరకు క్రింద తెలిపిన తేదీన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని రూల్ 8 సబ్ రూల్ 6 యొక్క సెక్షన్ 13(4)లోని నిబంధనల క్రింద వివరణాత్మకముగా తెలిపినట్లు క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను బహిరంగ వేలం ద్వారా అమ్మబడునని ఈ అమ్మకపు నోటీసు జారీచేయుచున్నాము. మరియు సదరు చట్టం క్రింద క్ర.సం. 1లోని రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు వేలం నోటీసుగా కూడా జారీచేయుచున్నాము.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు & హామీదారు/ల పేరు | స్థిరాస్తి వివరణ | స్వాధీనత తేది | రావలసిన బకాయి మొత్తం రూ.లలో | రిజర్వు ధర మరియు ధరావత్తు సొమ్ము రూ.లలో | ఆస్తి తనిఖీ తేది | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | NLAP011 1013287 | తొండూర్ సతీష్ & తొండూర్ సాయి లక్ష్మీ & బండ సాయి కుమార్ | తెలంగాణ పిన్-503002, నిజామాబాద్, సుభాష్‌నగర్ పిఓ (ఎన్‌జెడ్‌బి), నిజామాబాద్, మహాలక్ష్మీ గుడి దగ్గర, నిజామాబాద్, దుబ్బ, గుర్బాబడి రోడ్ వద్ద మున్సిపల్ నెం. 6-25-198తో ప్రస్తుతమున్న ఖాళీ ప్రదేశము (కూల్చిన గృహము). సరిహద్దులు: తూర్పు: ఫస్ట్ పార్టీకి కేటాయించిన షెడ్యూల్ "ఎ", పడమర: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: తుల రాజాబాయి ఆస్తి, ఉత్తరం: తాండూరు నారాయణ ఓపెన్ ప్లాట్. | 04-06-2025 | రూ. 7,52,058/- | రూ. 22,49,910/- & రూ. 5,62,477/- | 12-07-2025 | 08.08.2025న మ॥ 3.00 గం॥కు |

వేలం ప్రదేశము: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇ.నెం. 2-4-95, మహిళా పోలీస్ స్టేషన్ దగ్గర, మున్సిపల్ ఆఫీస్, బోయిగల్లీ రోడ్ ఎదురుగా, పీక్రి బజార్, శివాజీనగర్, తిరుమల టాకీస్ క్రాస్ రోడ్, నిజామాబాద్-503001

నియమ నిబంధనలు: (1) వేలంలో పాల్గొనుటకు ఔత్సాహిక బిడ్డర్లు ధరావత్తు సొమ్మును "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిడి తీసి డిపాజిట్ చేయవలెను. (2) విజేత బిడ్డరు బిడ్డు మొత్తములో 25%ను అతను/ఆమె పేరున అమ్మకం నిర్ణయించిన తరువాత ధరావత్తు సొమ్మును మినహాయించి డిపాజిట్ చేయవలెను మరియు అమ్మకంలోని బ్యాలెన్స్ మొత్తమును అమ్మకం ముగిసిన తేది నుండి 15 రోజులలోగా చెల్లించవలెను. (3) విజేత బిడ్డరు అమ్మకం రిజర్వు ధర అనుసరించి మిగిలిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనచో అతను/ఆమె అంతకు ముందు చెల్లించిన డిపాజిట్లు అన్నియూ రద్దగును మరియు రద్దు అయిన మొత్తముపై ఎటువంటి క్లెయిములకు హక్కు లేదు. (4) ఏదైనా కారణం చేత బహిరంగ వేలం రోజున రిజర్వు ధరకు మించి అమ్మకం కానిచో అనంతరం సంబంధిత ఆస్తిపై సౌకర్యవంతమైన తేదీన రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు, హామీదారు/లకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా ప్రైవేట్ ఒప్పందం/ టెండర్లు కోరుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు. (5) సదరు అమ్మకం "ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏది ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన నిర్వహించబడును. ఆసక్తి గల వ్యక్తులు ఆస్తికి సంబంధించి ప్రభుత్వ/ ప్రభుత్వ రంగ శాఖల నుండి ఏదైనా క్లెయిములు/బకాయిలపై మరియు ఆస్తి యొక్క టైటిల్ గురించి వారంతటవారే క్షుణ్ణముగా విచారించుకోవలెను. సదరు ఆస్తులపై ఏదైనా చట్టబద్ధ లేదా ఇతర బకాయిలను కొనుగోలుదారులు/ బిడ్డర్లు మాత్రమే భరించవలెను. స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ ఫీజు మొ॥ వంటి వాటితో కలుపుకొని ఏదైనా అన్ని వ్యయములను కొనుగోలుదారు మాత్రమే చెల్లించి మరియు ఆస్తిని బదిలీ చేయించుకోవలెను మరియు వాటికి సంబంధించి కంపెనీ వారు బాధ్యత వహించరు. (6) ఎటువంటి ముందస్తు కారణం తెలుపకుండా అన్ని లేదా ఏదైనా బిడ్డను స్వీకరించుటకు లేదా నిరాకరించుటకు లేదా వేలం రద్దు చేయుటకు/ వాయిదా వేయుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు మరియు ఎటువంటి నోటీసు లేకుండా అమ్మకం ఈ ప్రకటనలోని నియమ నిబంధనలలో ఏదైనా తీసివేయుటకు లేదా కలుపుటకు అధీకృత అధికారి విచక్షణ మేరకు అతనిదే బాధ్యత. (7) ఔత్సాహిక బిడ్డరు ధరావత్తు చెల్లింపు సమయంలో వేలం తేదీ కంటే ముందుగా కార్యాలయ పనివేళలలో కంపెనీ వద్ద గల ఆస్తి పత్రముల కాపీలను తనిఖీ చేసుకోవచ్చును. (8) ఈ ప్రకటన వేలం/ బిడ్డింగ్‌లో పాల్గొనుట ద్వారా కొనుగోలుకు ఆఫర్ చేస్తూ ప్రజానీకము నుండి ఆహ్వానము కోరుట మాత్రమే తప్ప పైన తెలిపిన ఆస్తిపై అమ్మకు ఆఫర్ కాదని గమనించగలరు.

తేది: 06.07.2025, ప్రదేశము: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

## దేవాలయాలకు గ్రాంట్ చెక్కులు పంపిణీ

**హైదరాబాద్, (నినాదం):** ఆషాఢ బోనాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధి మరియు బోనాలకు సంబంధించిన ఇతర అవసరాల నిమిత్తం నిధులను మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన వివిధ దేవాలయాలకు గ్రాంట్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వం తరపున ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్



యాదవ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే కోటా నెల్లిమర్ పాల్గొని ఉజ్జయిని మహంకాళి ఆలయంలో మల్లయ్య కమిటీ సభ్యులకు చెక్కులను అందించారు.

# హిందువులారా ఏకం కండి

- సంఘటిత శక్తిగా మారితేనే హిందువులకు రక్ష
- పహల్గాం ఘటన తరువాత హిందువుల ఆలోచనల్లో మార్పు వచ్చింది
- జగన్నాథ్ రథయాత్రలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులందుకున్న కేంద్ర మంత్రి సంజయ్

**కరీంనగర్, జులై 5(నినాదం న్యూస్):** పహల్గాం ఘటన తరువాత హిందువుల ఆలోచనల్లో మార్పు వచ్చిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. హిందువులంతా ఏకమై ఓటు బ్యాంకుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. సంఘటిత శక్తిగా మారితేనే హిందువులకు రక్ష అని పేర్కొన్నారు. ఈరోజు సాయంత్రం కరీంనగర్ లో కొనసాగుతున్న జగన్నాథ రథయాత్రలో భాగంగా టవర్ సర్కిల్ వద్దకు విచ్చేసిన బండి సంజయ్ మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, నిజామాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు బసవ లక్ష్మీ నారాయణ తదితరులతో కలిసి జగన్నాథ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు బండి సంజయ్ కు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ, కరీంనగర్ లో శ్రీ జగన్నాథ్ రథయాత్రలో అద్భుతంగా కొనసాగుతోంది. వేలాది మంది హిందువులంతా పాల్గొంటున్నారు. ఈ రథయాత్రలో పాల్గొంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని నమ్మకముంది. కరీంనగర్ లో ఇది 4వ యాత్ర. ప్రతి జిల్లాలో యాత్రను కొనసాగించడం ఆనవాయితీగా మారింది. కరీంనగర్ లో జగన్నాథ్ ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయించినం. నిర్వాహకులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాం. భజనలతో, కీర్తనలతో భక్తి హోరు కొనసాగుతోంది. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ పాల్గొంటున్నారు.హిందూ సమాజమంతా ఐక్యంగా ఉండాలి. పెహెల్గాంలో ఏం జరిగిందో తెలుసు? పేరు, మతం అడిగి హిందువులను ఏ విధంగా హతమార్చారో మనమంతా చూసినం. ఆ ఘటన తరువాత నరేంద్రమోదీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ తరువాత హిందువులంతా సంఘటితమయ్యారు. హిందువులంతా ఓటు బ్యాంకు మారాలి. ఏ కష్టమొచ్చినా నష్టమొచ్చినా మన సమజం మనది. అందరం కలిసికట్టుగా ఉండాలనే ఆలోచన వచ్చింది. సర్వేజన సుఖినోభవంతు అని కోరుకునే హిందువులపై దాడులు జరుగుతుంటే హిందూ సమాజంలో చైతన్యం వచ్చింది. శనివారం రోజున కరీంనగర్ జగన్నాథ్ రథయాత్రకు అశేషంగా తరలివచ్చిన జనమే ఇందుకు నిదర్శనం. రాబోయే రోజుల్లోనూ హిందువులంతా సంఘటిత శక్తిగా ఉండాలి. అందరికీ స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాన్నారు.



## బిసి యోధులను అవమానానికి గురి చేయడం తగదు

### గుంజపడుగు హరిప్రసాద్ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు

**కరీంనగర్, జులై 5(నినాదం న్యూస్):** బీసీ యోధుల జయంతి లేక వర్ధంతి సమయంలో కరీంనగర్ జిల్లా అధికారులు మహనీయులను స్మరించుకోవడంలో వివక్షకు గురి చేయడం తగదని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.నిన్నటి రోజున జరిగిన దొడ్డి కొమరయ్య వర్ధంతి కార్యక్రమంలో వారిని స్మరించుకోవడంలో జిల్లా అధికారులు వివక్షకు గురిచేయడం తగదని అలా చేసిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. మహనీయుల జయంతి మరియు వర్ధంతి సందర్భంగా బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వారి జీవితమంతా బీసీ వర్గాల కోసం. బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసిన ఎంతో మంది మహనీయులు అమరులైనారు. వారి చరిత్రను భావి ప్రపంచానికి తెలియాలన్న, ఈ సమాజానికి తెలియపరచాలన్న వారి జయంతి లేక వర్ధంతిల సందర్భంగా వారికి సరైన గుర్తింపుని ఇచ్చి గౌరవంగా వారిసేవలను స్మరించుకోవడం ద్వారా మహనీయుల చరిత్రను మనం మన బావితరాలకు అందించిన వారమవుతాము. కానీ నిన్న కరీంనగర్ లో జరిగిన దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా జిల్లా అధికారులు అగ్ర వర్ణాలలో ఉన్న నాయకులకు ఒకతీరుగా బడుగు బలహీన వర్గాల మహనీయులకు ఒక విధంగా వారి వర్గాలను బట్టి ప్రాధాన్యతనిస్తూ వారిని స్మరించుకోవడంలో కూడా వర్గ వివక్షను చూయించినారు. అలా బిసి యోధుల పట్ల వివక్షతను ప్రదర్శించిన కరీంనగర్ జిల్లా అధికారులపైన ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేస్తున్నామని దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా అధికారులు పూర్తిగా వివక్షను ప్రదర్శిస్తూ బీసీలలో ఒకటి రెండు కులాల వారిని మాత్రమే ఆహ్వానించి మిగిలిన బడుగు బలహీన వర్గాలను కానీ బిసి కులాలకు కానీ ఎవ్వరికీ కనీస సమాచారం కూడ ఇవ్వకుండా బిసిలను అవమానించడం జిల్లా యంత్రాంగా నికి తగదని తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య కి నివాళులు అర్పించేందుకు వెళ్ళిన బిసి నాయకులకు కుల సంఘాల ప్రతినిధులకు జిల్లా అధికారులు కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా ఎర్పాటు చేయకుండా ఆరు బయటనే తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య చిన్న చిత్రపటం పెట్టి అక్కడే పూలు వేయించిన తీరును బిసి కుల సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.గతంలో కూడ బిసి మహనీయుల జయంతి వర్ధంతిల సందర్భంగా కూడ బిసిలకు ఎవరికీ సమాచారం ఇవ్వకుండా జిల్లా యంత్రాంగం చేపట్టిన సందర్భాలు ఉన్నాయి. దొడ్డి కొమరయ్య వర్ధంతిలో కూడా ఇలాంటి వివక్షనే అధికారులు ప్రదర్శించినారు అలా బిసి కులాల మీద వివక్ష చూయించిన అధికారులు ఎవ్వరైనా సరే ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేని ఎడలో బీసీ సమాజమంతా ఏకమై బిసి కుల సంఘాల అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.



## శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు కృషి చేయాలి

- ప్రిన్సిపల్ బండారి కమలాకర్
- డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ముందస్తు జయంతి వేడుకలు

**సుల్తానాబాద్, జులై 05(నినాదం న్యూస్):** డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు కృ షి చేయాలని శ్రీవాణి కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్ స్పష్ట చేశారు.శనివారం మై భారత్ పె ద్దపల్లి శ్రీ వివేకానంద యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో సుల్తానాబాద్ శ్రీవాణి జూ నియర్, డిగ్రీ, పీజీ కాలేజీ లో ముందస్తుగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ముందస్తు జయంతి వేడు కలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కు వ్యాసరచన పోటీ, ఉపన్యాస పోటీలు నిర్వ హించి ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజే శారు. అనంతరం వారుమాట్లాడుతూ, శ్యాం ప్రసా ద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగించాలని విద్యా ర్థులకు సూచించారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ, జనసం ఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీ య పార్టీని స్థాపించిన నేతగా మన్నలను పొందార ని అన్నారు. కలకత్తా విశ్వవిద్యాలయం కులపతి గా పనిచేసిన అశుతోష్ ముఖర్జీ కుమారుడైన శ్యాంప్రసాద్ ముఖర్జీ కోల్‌కత లోనే ఉన్నత విద్యా భ్యాసం అభ్యసించి, కాంగ్రెసు వాదిగానే రాజకీయ జీవితం ఆరంభించారని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో కళాశాల అధ్యాపకులు శ్రావణ్, గణేష్, నెహ్రూ యువ కేంద్ర వాలంటరీ రేషవేణి మహేష్ యూత్ సభ్యులు నితిన్ రాకేష్ యూత్ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ



**వనపర్తి ప్రతినిధి, జులై 5 (నినాదం న్యూస్):** పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ తీసుకు న్న విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల ప్రిన్సి పాల్ భద్రాసేన్ ఉచితంగా విద్యార్థులకు వాటర్ బాటిళ్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భద్రాసేన్ మాట్లాడుతూ మన కళాశాలలో చేరిన విద్యార్థులకు అడ్మిషన్ డ్రైవ్ సందర్భంగా జూన్ నెలలో కూడా అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు కళా శాల అధ్యాపకులు ద్వారా పరీక్షల్లో ఉపయోగపడే విధంగా ఎగ్జామ్ ప్యాడ్స్ కూడా పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. కళాశాలకు వచ్చిన మొదటి సంవ త్సరం విద్యార్థిని, విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపి ణీ చేసి విద్యార్థులు మంచిగా చదువుకోవాలంటే మంచి ఆలోచనతో ఉండాలని కోరారు. మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండాలని, ఆరోగ్యం మంచిగా ఉండాలంటే మంచి ఆహారంతో పాటు నీళ్లు బాగా తాగాలని కోరారు. మంచినీళ్లు మన ఆరోగ్యాన్ని కాపాడుతుందని, లంచ్ టైం లో వాటర్ బాటిల్స్ చాలా మంచిగా ప్రతి విద్యార్థికి ఉపయోగకరంగా ఉంటా యని తెలియజేశారు. ఈ సంవత్సరం గత సంవత్స రం కంటే విద్యార్థులు మన కళాశాలలో ఎక్కువ మంది చేరారని, అందుకు కృషి చేసిన కళాశాల అధ్యాపకులకు, బోధనేతర సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరం బాధ్యతగా ఉండాలని, విద్యార్థులు రెగ్యులర్గా కళాశాలకు రావాలని, క్లాసులు వినాలని, బాధ్యతగా క్రమశిక్షణగా మెలగాలని, మంచి అలవాట్లు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు.

ఎంపీసీ, బైపిసి విద్యార్థులకు నీట్, జేఈఈ, మెయిన్స్ అడ్వాన్స్, ఆర్ట్స్ విద్యార్థులకు ఈ సంవత్సరం నుండి పిపిటి కోచింగ్ క్లాసులు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అందరూ విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని మీ భవిష్యత్తును మంచి మార్గంలో నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణకుమారి, హనుమంత్ రెడ్డి, కృష్ణయ్య, రవీందర్, జ్ఞానేశ్వర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, ఈశ్వర్, వెంకటలక్ష్మి, శిల్ప, బోధనేతర సిబ్బంది విమలాదేవి, వెంకటేష్, మధు,వెంకట్ రాములు, వేణు పాల్గొన్నారు

## కరీంనగర్ జిల్లాలో ఉన్నత స్థానాల్లో మల్యాల వాసులు

**మల్యాల, జులై 5 (నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లాలో మల్యాల మండల కేంద్రానికి చెందిన ఇరువురు వ్యక్తులు ఉన్నత స్థాయి ఉద్యోగాలలో రాణిస్తున్నారు. మల్యాల మండల కేంద్రానికి చెందిన వాసాల సతీష్ కుమార్ నాలుగు రోజుల క్రితం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్లో అసిస్టెంట్ కమిషనర్ గా విధుల్లో చేరగా అలాగే మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది మల్యాల ప్రతాప్ కరీంనగర్ కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన వారు ఉన్నతస్థాయి





స్థానాల్లో ఉండడం పట్ల మల్యాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

## ఆర్థిక వైఫల్యాలకు
# చికిత్స లేదా ?



బ్యాంకులకు లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారంతా విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. దేశంలోనే ఉన్న మరికొందరు ఎగవేత దారులు రాజకీయాలను అడ్డం పెట్టుకుని దర్జాగా బతికేస్తున్నారు. రాజకీయాల్లో ఉంటూ అవినీతికి పాల్పడుతున్న వారు పదవులు వెలగబెడుతున్నారు. రాష్ట్రాల వనరులను లూటీ చేసిన వారు,దేశ సంపదను లూటీ చేసిన వారు పదవులతో మనలను పాలిస్తున్నారు. రాజకీయ నాయకుల, వ్యాపారుల అవినీతి కారణంగా దేశ వనరులు దెబ్బతింటున్నాయి. ఖజానా ఖాళీ అవుతోంది. వారి జీత భత్యాలు, వారి విలాసాల కారణంగా లక్షల కోట్లు ఏటా వృధా అవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకులను మేపడానికి అవుతున్న లెక్కలు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. అధికారం, దర్పం అనుభవించడానికే చాలామంది రాజకీయాల్లో ఆసక్తి చూపుతున్నారు. కానీ సామాన్యులు, ఓట్లేసిన వారు మాత్రం అడుక్కునే పరిస్థితి కల్పించి వారికి బిచ్చమేస్తున్నారు. కిలోరూపాయి బియ్యం, పెన్షన్ల పందేరాలతో పాలనను చేస్తున్నట్లు భ్రమింప చేస్తున్నారు. అవినీతి, అక్రమాల కట్టడి చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారు. అనేక అక్రమాలు వెలుగుచూస్తున్నా..అరికట్టడంలో విఫలం అవుతున్నారు. అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక అశ్లీలత పెరిగిపోయింది. అశ్లీల వెబ్‌సైట్లను అరికట్టడం లేదు. పాన్,గుట్కా, మందులకు సంబంధించి ప్రకటనలు యదేచ్ఛగా టీవీల్లో వచ్చేస్తున్నాయి. అశ్లీల ప్రకటనలు కూడా యువతను పెడదారి పట్టిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ఇటీవలి కాలం వరకు లోన్ యాప్ వాళ్లు చేసిన హింసాకాండ అంతా ఇంతాకాదు. వడ్డీలతో డబ్బులు సంపాదించాలనుకున్న వారు ఇలా ఏర్పాటు చేసి ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న తీరును చూశాం. ఇక దేశంలో విరివివిగా రుణాలు ఇచ్చి, ఉపాధిరంగాలను ప్రోత్సహిస్తే యువత సమస్య తీరేది. నిరుద్యోగు లకు ఉపాధి దక్కేది. భారతీయ బ్యాంకులు సామాన్యులకు రుణాలు ఇవ్వండంలో ఎంత కఠినంగా ఉంటున్నాయో వేరుగా చెప్పనక్కర లేదు. సూటుబూటు వేసుకుని వచ్చే వారికి అప్పనంగా వేలకోట్లు కట్టబెట్టి రుణాలు ఇస్తున్న బ్యాంకులు.. సామాన్యులకు మాత్రం లక్ష ఇవాలంటే సవాలక్ష కొర్రీలు పెడుతున్నాయి. మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారు ఇలాగే బ్యాంకులకు వేలకోట్లు ఎగవేసి విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో వీరిని పట్టుకుని తీసుకుని రావడంలో పూర్తిగా విఫలం అయ్యారు. నిజానికి మన బ్యాంకులు సులభంగా పేద, మధ్య తరగతి ప్రజలకు రుణాలు ఇచ్చినట్లయితే ఉపాధి రంగం బలపడేది. పెట్టుబడుల కోసం విదే శాల చుట్టూ తిరగాల్సిన అవసరం వచ్చేది కాదు. లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారిని ఏమీ చేయలేక బ్యాక్లరు చేతులెత్తేస్తున్నారు.

రాయపాటి సాంబశివరావు లాంటి రాజకీయవేత్తలు వందల కోట్లు ఎగవేసినా కిమ్మనరు. నిజానికి ఏళ్లతరబడి బ్యాంకుల్లో అకౌంట్లు పెట్టి నడుపుతున్న సామాన్యుల అవసరాలను గుర్తించడంలో బ్యాంకులు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పాలి. ప్రధాని ప్రవేశ పెట్టిన రుణ పథకాలు కూడా సామాన్యులందరికీ అందడం లేదు. అలాగే ప్రజలు కూడా ఇచ్చిన రుణాలు చెల్లించాలన్న శ్రద్ధ కనబర్చకపోవడం కూడా ప్రధాన కారణంగా చూడాలి. రుణమిస్తే ఎగవేయవచ్చన్న ఆలోచన కూడా ప్రజల్లో బాగా బలపడిపోయింది. అందుకే ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు ప్రజల అవసరాలను గుర్తించి వారిని లోబర్చుకుంటున్నారు. రుణాల పేరుతో వారిని జలగల్లా పీలుస్తున్నారు. ఎటువంటి ష్యూరిటీ లేకుండా... మన గురించి తెలియకుండా.. కనీసం ముఖం చూడకుండా లోన్ ఇస్తామంటే ఎవరు కాదంటారు? అవసరం ఉన్నా లేకున్నా తీసుకుంటారు! కానీ, ఆ తరువాతే అసలు సినిమా మొదలవుతుంది. ఫోన్లలోనే బెదిరింపులు, వేధింపులు వస్తుంటాయి.
అప్పుల యాప్‌ల వలలో చిక్కుకున్నట్లే! అసలుకు ఎన్నో రెట్లు వడ్డీ కట్టిన వారు కొందరయితే... డబ్బులు కట్టలేక... పరువు పోతోందనే ఆవేదనతో ఆత్మహత్యలు చేసుకుంటున్న వారు మరికొందరు! దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల ప్రజలు అప్పుల యాప్‌ల బారిన పడ్డారని.. పెరుగుతన్న బాధితులు సంఖ్యను బట్టి అర్థం చేసుకోవచ్చు. కరోనా కారణంగా చాలామంది ఉద్యోగాలు పోయి..ఉపాధి కూలిపోయి...చేతుల్లో డబ్బులు లేక ఇలాంటి యాప్‌లను ఆశ్రయించరు.చేస్తున్న ఉద్యోగాలు ఊడిపోవడంతో... అప్పు ఇచ్చే వారికోసం చాలామంది ఎదురు చూస్తున్నారు.సరిగ్గా ఇలాంటి వారినే అప్పుల యాప్‌లు వలలో వేసుకుంటున్నాయి. ష్యూరిటీలేదం టూనే... నిబంధనల్లో భాగంగా ఫోన్‌లోని కాంటాక్ట్స్ మొత్తం 'యాక్సెస్' తీసుకుంటాయి. అలా తమ వలలో చిక్కుకున్న వారిని వడ్డీ మీద వడ్డీ లాగుతారు. కట్టలేని పరిస్థితి వస్తే... ఫోన్లు చేసి వేధిస్తారు. బెదిరిస్తారు. అప్పు తీసుకున్న వారి ఫోన్లలోని కాంటాక్ట్స్‌కు మెసేజ్‌లు పంపిస్తారు. జాతీయ బ్యాంకుల అండ లేకపోవడంతో రుణ యాప్ నుంచి అప్పు తీసుకుని... ఎంతోమంది ఊబిలో కూరుకు పోతున్నారు. హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై లాంటి నగరాలు కేంద్రంగా ఎన్నెన్నో యాప్‌లు పుట్టుకొస్తున్నాయి. ఈ యాప్‌లు... చైనాకు చెందినవిగా పోలీసులు చెబుతున్నారు. కొందరు దేశంలోని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుని, రుణాలిస్తున్నట్లు సైబర్ పోలీసులు అనుమానిస్తున్నారు. మరికొందరు ఆర్బీఐ మార్గదర్శకాలను పట్టించుకోకుండా అధిక వడ్డీలు వసూలు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని అరికట్టడమే గాకుండా బ్యాంకుల రుణ పద్ధతిని ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్చాలి. బ్యాంకులు ప్రజల డబ్బుతో పెద్దలకు దోచిపెట్టడం గాకుండా బతికేందుకు అసవరమైన విధంగా రుణాలు ఇవ్వగలగాలి.

ఎడిటోరియల్

# మసూద్ అజహర్, హఫీజ్ సయీద్‌లు ఎక్కడ ?

## మా దగ్గరే ఉంటే అడ్రస్ చెప్పండి
## పాక్ నేత బిలావల్ భుట్టో వ్యంగ్య వ్యాఖ్యలు



**లాహోర్:**మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, జైషే మహ్మద్ ముఠా అధినేత మసూద్ అజార్, లష్కరే తోయిబా చీఫ్ హఫీజ్ సయీద్‌లు ఎక్కడున్నారో చెప్పాలని ఆ దేశ మాజీ మంత్రి, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ అధినేత బిలావల్ భుట్టో అన్నారు. వీరు పాకిస్థాన్‌లో స్వేచ్ఛగా తిరుగుతున్నారని భారత్ ఎన్నిసార్లు చెబుతున్నా.. పాక్ మాత్రం దాన్ని అంగీకరించట్లేదు. తాజాగా బిలావల్ భుట్టో కూడా మరోసారి అబద్ధాలతో ముందుకు వచ్చి అమాయకత్వం నటించారు. మసూద్ ఎక్కడున్నాడో తమకు తెలియదని అంటున్నారు. అతడు పాక్‌లో ఎక్కడున్నాడో భారత్ చెబితే సంతోషంగా అరెస్టు చేస్తామంటూ వ్యంగ్యంగా మాట్లాడారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బిలావల్ భుట్టో ఈ వ్యాఖ్యలు చేశారు. హఫీజ్ సయీద్ స్వేచ్ఛగా తిరుగుతున్నాడంటూ వస్తున్న వార్తలు అవాస్తవం. అతడు పాక్ కస్టడీలోనే ఉన్నాడు. ఇక, మసూద్ అజార్ విషయానికొస్తే అతడు ఎక్కడున్నాడో మేం గుర్తించలేకపోతున్నాం. అరెస్టు చేయలేకపోతున్నాం. గతంలో జరిగిన కొన్ని ఘటనలను గుర్తుచేసుకుంటే.. బహుశా అతడు అఫ్గానిస్థాన్‌లో ఉండి ఉంటాడని భావిస్తున్నాం.

ఒకవేళ అతడు పాక్ గడ్డ పైనే ఉన్నట్లు- భారత ప్రభుత్వం మాకు కచ్చితమైన సమాచారం ఇస్తే.. మేం సంతోషంగా అతడిని అరెస్టు చేస్తాం. కానీ, న్యూదిల్లీ ఆ వివరాలు ఇవ్వదని అంటూ భుట్టో ఆరోపణలు చేశారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లో జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతంగా చేపట్టిన సంగతి తెలిసిందే. పాక్, పీఓకేలోని జైషే, లష్కరే ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భీకర దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో ఉగ్రముఠాల ప్రధాన కార్యాలయాలు ధ్వంసమయ్యాయి. అంతేకాదు.. భారత్ దాడుల్లో తమ కుటుంబంలో 10 మంది చనిపోయారని మసూద్ అజార్ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఈ పరిణామాల వేళ.. భుట్టో తాజాగా చేసిన వ్యాఖ్యలు దాయాది ద్వంద్వవైఖరికి అద్దం పడుతున్నాయి. పాక్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మహ్మద్ ఉగ్ర ముఠా అధినేత అయిన మసూద్.. భారత్‌లో పలు భీకర దాడులకు సూత్ర ధారి. 1995లో భారత్ అతడిని అరెస్టు చేసింది. అయితే, 1999లో కొందరు ఉగ్రవాదులు విమానాన్ని హైజాక్ చేసి అతడిని విడిపించుకున్నారు. ఆ తర్వాత అతడు జైషేను స్థాపించాడు. 2001లో పార్లమెంట్‌పై జరిగిన ఉగ్రదాడి, 2008లో ముంబయిలో జరిగిన బాంబు పేలుళ్లలోనూ ఇతడి ప్రమేయం ఉంది. 2019లో మసూద్‌ను ఐరాస అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. అయినా అతడిని అప్పగించడంలో పాక్ మెలికలు పెడుతునే ఉంది.

# అతనిదంతా క్రిమినల్ మనస్తత్వం
## క్రికెటర్ షమీపై మాజీ భార్య హసీన్ జహాన్




**కోల్‌కతా,జూలై5 (నినాదం):** టీమ్‌ఇండియా సీనియర్ బౌలర్ మహ్మద్ షమీపై అతడి మాజీ భార్య హసీన్ జహాన్ సంచలన ఆరోపణలు చేశారు. అతడో కర్కశ వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని దుయ్యబట్టారు. ఇటీవల విడాకుల సందర్భంగా తనకు ఇచ్చే భరణం సరిపోదని ఆమె తెలిపింది. తాజాగా అతడు వ్యక్తిత్వం లేని, క్రూరమైన మనస్తత్వం కలిగిన వాడని, అందుకే తనను ఎంతగానో వేధించాడని ఆమె ఆరోపించారు. వీరి విడాకుల కేసుకు సంబంధించి ఇటీవల కలకత్తా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. 2018లో హసీన్ అతడిపై గృహహింస కేసు పెట్టింది. దీనిపై కొన్నేళ్లుగా విచారణ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఇటీవల హసీన్, ఆమె కుమార్తె సంరక్షణ కోసం రూ.4 లక్షలను భరణం కింద చెల్లించాలని షమీని కలకత్తా హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో షమీని విమర్శిస్తూ హసీన్ జహాన్ ఇన్‌స్టా వేదికగా సుదీర్ఘ పోస్ట్ చేశారు. గత ఏడేళ్లుగా మన మధ్య న్యాయపోరాటం జరుగుతోంది. నీ క్యారెక్టర్ లేనితనం, దురాశ, క్రూరమైన మనస్తత్వంతో సొంత కుటుంబాన్నే చేజేతులా నాశనం చేశావ్. మమ్మల్ని చంపడానికి, మా పరువు తీసి వేధించడానికి, నన్ను ఓడించడానికి నువ్వు ఎంతమంది క్రిమినల్స్‌కు డబ్బు ఇచ్చి ఉంటావ్. దానివల్ల నువ్వు ఏమైనా సాధించావా? పురుషాధిక్య సమాజంలో నాపై నిందలేసి నువ్వు మద్దతు కూడగట్టు-గలవేమో..! కానీ, ఏదో ఒకరోజు నీకు కూడా కష్టకాలం మొదలవుతుంది. అప్పుడు నీకు అండగా నిలిచినవాళ్లే నిన్ను తరిమేస్తారు. చట్టంపై నాకు నమ్మకం ఉందని షమీని ఆమె దుయ్యబట్టారు. క్రిమినల్స్, వేశ్యలకు నువ్వు ఇచ్చిన డబ్బును.. మన కుమార్తె చదువు కోసం వెచ్చించి ఉంటే, మన భవిష్యత్తు కోసం ఉపయోగించి ఉంటే ఇప్పుడు మన జీవితం ఎంతో బాగుండేది. మనమంతా ఎంతో మర్యాదగా జీవించేవాళ్లం అంటూ హసీన్ జహాన్ రాసుకొచ్చారు. నాకు ఆ భగవంతుడు ఎంత ధైర్యాన్ని, సహనాన్ని ఇచ్చాడో చూడు. నిజం కోసం నేను ఏళ్లతరబడి పోరాడుతూనే ఉన్నాను... ఉంటాను కూడా. అందుకే, నువ్వు ఎంతమంది క్రిమినల్స్‌తో చేతులు కలిపినా నన్ను ఏమీ చేయలేకపోతున్నావ్. ఈ 2014లో హసీన్‌తో షమీకి వివాహమైంది. వీరికి కుమార్తె జన్మించింది. అయితే, ఆ తర్వాత వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడివిడిగా ఉంటున్నారు.

# జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి
## జూలై5న రచయిత జయంతి



**విజయవాడ,జూలై5(నినాదం)** జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ1927 జూలై 5వ తేదీన కృష్ణా జిల్లా లోని నందిగామ తాలూకా కంచికచర్ల సమీపంలోని మోగులూరు గ్రామంలో రావూరి కోటయ్య, మల్లికాంబ దంపతులకు జన్మించారు. వీరి విద్యాభ్యాసం 8వ తరగతి వరకే సాగింది. వీరిది దేశభక్తుల కుటుంబం. తండ్రి స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారు. పేదరికంతో చినిగిన బట్టలు వేసుకున్నందుకు తరగతి గదిలో జరిగిన అవమానాల కారణంగా 8వ తరగతి అభ్యసిస్తున్నప్పుడు మధ్యలోనే చదుపు ఆపివేశారు. బతుకు పోరాటం కోసం కూలీగా పనిచేశారు. తిండి కోసం సైన్యంలో చేరారు. 1948లో వివాహం అనంతరం తెనాలి చేరి అక్కడ ఒక ప్రెస్సులో పనిచేశారు. కొన్నాళ్ళ తర్వాత ఒక పత్రికకు ఉపసంపాదకుడుగా పనిచేశారు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి కొన్నాళ్ళు ఒక కంపెనీలో సేల్స్‌మన్‌గా, ఆ తర్వాత హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలో కళాకారునిగా చేరినారు.పేదరికం నుంచి జ్ఞానపీఠ్ అవార్డు వరకు అతను సాగించిన జీవన సమరం ఎన్నో మలుపులు తిరిగింది.భరద్వాజ తన తొలి కథను 16 ఏళ్ల ప్రాయంలో వ్రాశారు. ఇది జానపద శైలిలోసాగే కథ. భరద్వాజపై చలం ప్రభావం అధికంగా ఉన్నది. చిన్నప్పుడు తాను పడ్డ కష్టాలు, బాధలు రావూరి రచనల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఆయన రచనలో సాహిత్యమే కాదు, సాంఘిక విలువలూ కనిపిస్తాయి. రావూరి భరద్వాజను నిలబెట్టే రచనల్లో అతి ముఖ్యమైనది పాకుడురాళ్లు నవల. భారత దేశపు అత్యున్నత సాహితీ పురస్కారం 'జ్ఞానపీఠ అవార్డు' అందుకున్న మూడవ తెలుగు సాహిత్య దిగ్గజం డాక్టర్ రావూరి భరద్వాజ. ఆయన కలం నుండి జాలువారిన అద్భుత సంచలన నవల 'పాకుడు రాళ్ళు' ఏప్రిల్ 17, 2013న ఈయనకు ప్రకటించబడ్డ జ్ఞానపీఠ్ అవార్డు తెలుగు సాహిత్యానికే గర్వకారణం. విశ్వనాథ సత్యనారాయణ, సి.నారాయణరెడ్డిల సరసన ఇతన్ని ఈ అవార్డు చేర్చిననూ రచనా ప్రపంచంలో ఇతని శైలి మాత్రం అంతకంటె గొప్పది.

# హైదరాబాదీ క్రికెట్ ఆల్ రౌండర్ జయసింహ
## ఎం.ఎల్.జయసింహ వర్ధంతి




భారత దేశంలో క్రికెట్ అంతగా ప్రాచుర్యం పొందని రోజుల్లోనే స్టైలిష్ క్రికెటర్ గా తెరపైకి వచ్చిన సాటిలేని మేటి హైదరాబాదీ క్రికెట్ లెజెండ్ ఎం. ఎల్.జయసింహ. పదిహేనేళ్ల వయసులోనే హైదరాబాద్ జట్టు తరపున ఆంధ్రప్రదేశ్ జట్టుపై ఆడిన తొలి మ్యాచ్ లో తొంభై పరుగులు సాధించి, అందరి దృష్టినీ ఆకర్షించాడు. క్రికెట్ ప్రపంచంలో "కల్టివేటెడ్ స్టైలిస్ట్'గా గుర్తింపు పొందిన ఎం.ఎల్.జయసింహగా చిరపరిచితులైన మోటగానహళ్ళి లక్ష్మీనరసు జయసింహ సికింద్రాబాద్ లో 1939 మార్చి 3న జన్మించాడు. అయన చదువు సంధ్యలన్నీ ఇక్కడే సాగాయి, హైదరాబాద్ జట్టు తరపునే ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో అరంగేట్రం చేశాడు.

బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.... ఇలా అన్ని అంశాల్లోనూ రాణించి ఆల్ రౌండర్‌గా సత్తా చాటుకున్నాడు. క్రికెట్లో ఇప్పటి రికార్డులతో పోల్చి చూస్తే జయసింహ రికార్డులు పెద్దగా అనిపించక పోవచ్చు. అయితే, అప్పటి పరిస్థితుల్లో ఆయన సాధించిన రికార్డులు తక్కు వేమీ కాదు.
అప్పట్లో ఆధునిక క్రికెట్ కోచింగ్ సౌకర్యాలు అంతంత మాత్రమే. ఇప్పటిలా అప్పట్లో క్రికెటర్లకు ఆకర్ష ఆకర్షణీయమైన ఆదాయావకాశాలు ఉండేవి కాదు. అలాంటి పరిస్థితుల్లో రాణించడం అంత తేలిక కాదు. ఫస్ట్ క్లాస్ క్రికెట్లో తొలి మ్యాచ్లోనే తొంభై పరుగులతో శుభారంభం చేసిన జయసింహ, ఆ తర్వాత మద్రాస్, మైసూరు జట్లతో ఆడిన మ్యాచ్లలో సెంచరీలు కొట్టాడు.

అదే సీజన్లో రంజీ మ్యాచ్‌లలో పౌలర్‌గా కూడా రాణించి, ఇరవై వికెట్లు తీసి, 1959లో ఇంగ్లండ్ కు వెళ్లిన భారత క్రికెట్ జట్టులో చోటు సంపాదించు కున్నాడు. లార్డ్స్ మైదానంలో తొలి అంతర్జాతీయ టెస్ట్ ఆడాడు. తొలి టెస్ట్ లో విఫలమైనా, ఆ తర్వాతి రెండు టెస్ట్ మ్యాచ్ లలోనూ రాణించి, క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించాడు.

ఒక టెస్ట్ మ్యాచ్ లో వరుసగా ఐదురోజులూ బ్యాటింగ్ చేసిన తొలి క్రికెటర్ గా జయసింహ ఘనత సాధించాడు. ప్రపంచంలో ఈ ఘనత సాధించిన తొలి క్రికెటర్ జయసింహ అయితే, ఈ ఘనత సాధించిన రెండో భారత క్రికెటర్ రవిశాస్త్రి. ఆస్ట్రేలియా జట్టుపై 1960లో కలకత్తాలో ఆడిన మ్యాచ్ లో జయసింహ తొలిరోజు ఆట ముగిసే సమయంలో బ్యాటింగ్ ప్రారంభించాడు. రెండో రోజు ఇరవై పరుగుల వద్ద ఉండగా, ఇన్నింగ్స్ డిక్లేర్ చేశారు. సెకండ్ ఇన్నింగ్స్ లో మూడో రోజు ఆట ముగిసే సమయానికి మళ్లీ బ్యాటింగ్ అవ కాశం వచ్చింది. నాలుగో రోజంతా బ్యాటింగ్ చేసి 59 పరుగులు చేశాడు. చివరిగా ఐదో రోజు 74 పరుగుల వద్ద ఔటయ్యాడు, రెండేళ్ల తర్వాత పాకిస్థాన్ జట్టుపై కాన్పూర్ లో ఆడిన టెస్ట్ మ్యాచ్ లో ఒక సింగిల్ రన్ కోసం తొందర పడి 99 పరుగుల వద్ద ఔటయ్యాడు. తొలి నాళ్లలో మిడిల్ ఆర్డర్ బ్యాట్స్ మన్ గా ఉన్న జయసింహ, క్రమంగా ఓపెనర్‌గా ఎదిగాడు. ఓపెనర్‌గానే ఇంగ్లాండ్, శ్రీలంక జట్లపై సెంచరీలు చేశాడు.

వెస్ట్ ఇండీస్ పై 1970-71లో చివరి టెస్ట్ సిరీస్ ఆడిన జయ సింహ, జూనియర్లకు మార్గదర్శిగా ఉండేవాడు. ఆటలో జయసింహ ఇచ్చిన సలహాలు విలువైనవని మాజీ కెప్టెన్ అజిత్ వాడేకర్ కొనియాడటమే ఇందుకు నిదర్శనం. మరో మాజీ కెప్టెన్ నవాబ్ మహమ్మద్ మన్సూర్ అలీఖాన్ పటౌడీ (టైగర్ పటౌడీ) సైతం జయసింహ నాయకత్వంలో పలు మ్యాచ్ లు ఆడాడు. 'లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ బ్యాటింగ్ శైలిలో జయసింహనే గురువుగా పరిగణించేవాడు. క్రికెటర్ గా విరమించుకున్నాక కొన్నాళ్లు సెలెక్టర్ గా, శ్రీలంక పర్యటనలో భారత జట్టుకు మేనేజర్ గా వ్యవహరించాడు. కొన్నాళ్లు కామెంటేటర్ గానూ ఆటతో బాంధవ్యాన్ని కొనసాగించిన జయసింహ, 1999 జూలై 6న లంగ్ కేన్సర్ తో సైనిక్ పురిలోని తన నివాసంలో కన్ను మూశాడు.
జయసింహ ట్రాక్ రికార్డును చూస్తే...
జయసింహ 39 టెస్టు మ్యాచులలో 2056 పరుగులు చేసి, 30.68 బ్యాటింగ్ సరాసరి సాధించాడు.3 సెంచరీలు, 12 అర్ధ సెంచరీలు సాధించి, 129 అత్యధిక స్కోరు సాధించాడు. అలాగే 2097 బంతులు బౌలింగ్ చేసి, 92.11 బౌలింగ్ సరాసరితో 9 వికెట్లు సాధించాడు. 54 పరుగులు ఇచ్చి 2వికెట్లు తీసుకున్నట్లు, 27 క్యాచ్ లు పట్టినట్లు నమోదై ఉంది. అలాగే 245 ఫస్ట్ క్లాస్ మ్యాచ్ లు ఆడి, 37.44 బ్యాటింగ్ సరాసరితో 13,526 పరుగులు చేసి, 359 అత్యధిక స్కోరుతో 33 సెంచరీలు, 65 అర్ధ శతకాలు సాధించాడు. 37771 బంతులు వేసి, 431 వికెట్లు పడగొట్టి, 29.86 సరసరితో 3 మ్యాచుల్లో... ఒక ఇన్నింగ్స్ లో 10 వికెట్లు, 18 మ్యాచుల్లో... ఇన్నింగ్స్ లో 5వికెట్లు తీసి, 45పరుగులు ఇచ్చి 7వికెట్లు ఇన్నింగ్స్ లో తీసిన, 157 క్యాచ్ లు పట్టిన రికార్డు సొంతం చేసుకున్నాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## ఆరుద్ర పురుగులు



ఆకసాన ఆరేసిన మేఘాల దుప్పట్లు
ఉరుములు మెరుపుల హెచ్చరికల నాదాలు
చిటపట చినుకుల తొలకరి తుళ్లింతలు
తానమాడిన మట్టి తన్మయత్వపు దృశ్యాలు
ఆరుద్ర పురుగుల అపురూప పరుగులు
తాకిన క్షణమే సిగ్గుతో ముడుచుకునే తీరులు
అరచేతిలో భయంతో నిశ్చల రీతులు
చెరసాలనే వదిలి ఉసిళ్ల ఉరుకులు
దీపం చుట్టు ఆత్మార్పణ ప్రదక్షిణలు
అగ్గిపెట్టెల్లో దూరిన బంగారు పురుగులు
అపురూప ఆస్తులంటూ పిల్లల మురిపాలు !

ఏరువాక నాగటి సాళ్ల నేల తల్లి గర్భాన..
తడిమట్టితో విత్తు వియ్యమంది వికసించ..
భూమాత దేహమంతా కప్పిన హరిత చీరలు
రైతు మదిలో శ్రీమంతాల శుభకార్యాలు
నిండు గర్భిణివోలె గుమ్ముల్లో ధాన్యాలు
అన్నామృత వర్షమే కురిసిన శుభవేళలు
దిగులును తరిమే అపురూప దిగుబడులు
ఫలసాయంతో లోక కళ్యాణ ఉత్సవాలు
సాగుబడిలో బాగుపడిన సంతోషాలు
స్వర్ణభారతి కంఠాన సంపదల సరాగాలు
ఊరు ఊరంతా ఉత్సవ తోరణాల శోభలు !

**మధుపాళీ**
**9949700037**


## వారసత్వ ఆస్తి కేసులో
# సైఫ్‌కు చుక్కెదురు
### ఎనిమీ ప్రాపర్టీపై వేసిన కేసు కొట్టివేత





**భోపాల్,జూలై5 (నినాదం):** దివంగత క్రికెటర్ పటౌడీ కుమారుడు బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కు మధ్యప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురైంది. మధ్యప్రదేశ్‌లోని తన పూర్వీకుల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా పేర్కొనాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సైఫ్ అలీఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టి వేసింది. ఈ ఆస్తికి సంబంధించి ప్రభుత్వానికి హక్కులు సంక్రమిస్తాయి. ఎనిమీ ప్రాపర్టీ కింది ఇవి దఖలు పడ్డాయి. దీనిని సవాల్ చేస్తూ వేసిన పిటిషన్ తిరస్కరణకు గురయ్యింది. సైఫ్ కుటుంబానికి చెందిన రూ.15వేల కోట్ల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా నిర్ణయిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా ఈ విషయంపై మరోసారి విచారణ జరపాలని, ఏడాదిలోగా తుది నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. తాజా పరిణామంతో ఆ ఆస్తుల యాజమాన్య హక్కులపై సందిగ్ధం నెలకొంది. భోపాల్‌లో సైఫ్ కుటు-ంబానికి అతడి నాన్నమ్మ సాజిదా సుల్తాన్ నుంచి పలు విలాసవంతమైన భవంతులు వారసత్వంగా వచ్చాయి. భోపాల్ చివరి నవాబు హమీదుల్లా ఖాన్ కుమార్తె సాజిదా. ఆయన పెద్ద కుమార్తె అబీదా సుల్తాన్ దేశ విభజన నేపథ్యంలో 1950లో పాకిస్థాన్‌కు వలస వెళ్లారు. సాజిదా ఇక్కడే నివసిస్తూ పటౌడీ నవాబు అయిన ఇఫ్తిఖర్ అలీఖాన్(సైఫ్ తా)ను వివాహమాడారు. సాజిదాకు ఆమె తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తులు కాలక్రమంలో ఆమె వారసులైన సైఫ్ కుటు-ంబానికి దక్కాయి. అయితే హమీదుల్లాకు చట్టబద్ధ వారసురాలు అబీదా మాత్రమే అని, ఆమె పాక్‌కు వలస వెళ్లినందువల్ల ఎనిమీ యాక్ట్ ప్రకారం ఆ ఆస్తులను కాందిశీకుల ఆస్తులుగా గుర్తిస్తున్నట్లు కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ కార్యాలయం 2015లో ప్రకటించింది. దీన్ని సవాలు చేస్తూ సైఫ్ కుటుంబసభ్యులు మధ్యప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా దీనిని కోర్టు తిరస్కరించడంతో ఇక ఆశలు వదులుకోవాల్సిందే.

# తొలి ఏకాదశి విశిష్టత



ఆషాఢ మాసంలోని ఏకాదశిని దేవశయనీ ఏకాదశి అంటారు. తెలుగు ప్రజలు తొలి ఏకాదశిగా పరిగణిస్తారు. ఈ రోజున శ్రీమహావిష్ణువు యోగ నిద్రలోకి వెళ్తాడు.ఈ చాతుర్మాస తర్వాత ప్రారంభమవుతుంది. దేవశయని ఏకాదశి నుండి నాలుగు నెలల పాటు విష్ణువు నిద్రించే కాలం ఉంటుంది.భాగవత మహాపురాణం ప్రకారం,విష్ణువు ఈ రోజున నిద్రపోతాడు లేదా లోతైన ధ్యానంలోకి వెళ్లి నాలుగు నెలల తర్వాత ప్రబోధిని ఏకాదశి నాడు మేల్కొంటాడు.

ఈ కాలం జన్మాష్టమి, గణేష్ చతుర్థి, నవరాత్రి , దీపావళి వంటి ముఖ్యమైన హిందూ పండుగలతో నిండి ఉంటుంది. చాలా మంది భక్తులు ఉపవాసాలు పాటిస్తారు. ఆధ్యాత్మికంగా గొప్ప చాతుర్మాసానికి సిద్ధమవుతూ విష్ణువు ఆశీర్వాదం కోరుకుంటారు.దేవశయనీ ఏకాదశికి సిద్ధమయ్యే భక్తులు,మునుపటి దశమి తిథి నాడు కొన్ని ఆచారాలను పాటించడం ద్వారా ప్రారంభిస్తారు. వారు తామర ఆహారం, ఉప్పు, బార్లీ, మాంసం, గోధుమలు , పప్పు ధాన్యాలు తినకుండా ఉంటారు. వారి మనస్సు, శరీరాన్ని శుద్ధి చేసుకోవడానికి నేలపై పడుకుంటారు.దశమి, ఏకాదశి తిథి రెండింటిలోనూ నిజం మాట్లాడాలి.బాధ కలిగించే మాటలను నివారించడం తప్పనిసరి. ఉపవాసం దశమి తిథి నాడు ప్రారంభమై ద్వాదశి తిథి ఉదయం వరకు కొనసాగుతుంది.భక్తులు ఏకాదశి తిథి నాడు, భక్తులు ఉదయాన్నే నిద్రలేచి, స్నానం చేసి విష్ణువును భక్తితో పూజిస్తారు. ఎర్రటి వస్త్రంతో కుంభాన్ని కట్టి, దాని పైన భగవంతుని విగ్రహం లేదా చిత్రాన్ని ఉంచుతారు. ఆ తర్వాత కుంభాన్ని పూజిస్తారు, తరువాత ధూపం, దీపాలు వెలిగించి పువ్వులు విష్ణువుకు సమర్పిస్తారు.
ఈ ఆచారాలు,ఉపవాస నియమాలను పాటించడం ద్వారా, భక్తులు తమ ఆత్మలను శుద్ధి చేసుకోవడానికి మరియు ఆధ్యాత్మిక వృద్ధిని సాధించడానికి ప్రయత్నిస్తారు. భక్తి మరియు అంకితభావంతో, వారు ఉపవాసాలు పాటిస్తూ విష్ణువును పూజిస్తారు, ఈ ఏకాదశి పాటించడంలో ఒక కాలతీత కథ ఉంది.నీతిమంతుడైన మాంధాత రాజు తన రాజ్యం మూడు సంవత్సరాల కరువుతో బాధపడుతూ, ప్రజలు ఆకలితో ఇబ్బంది అలమటిస్తూ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నాడు.పరిష్కారం కనుగొనాలని నిశ్చయించుకున్న మాంధాత రాజు పవిత్ర పురుషుల నుండి జ్ఞానం కోసం ఒక ప్రయాణాన్ని ప్రారంభించాడు. చివరికి అతనికి మార్గదర్శకత్వం అందించినది అంగీర మహర్షి, దేవశయని ఏకాదశి నాడు విష్ణువును పూజించి,అత్యంత భక్తితో ఉపవాసం ఉండాలని రాజుకు సలహా ఇచ్చాడు.మాంధాత రాజు తన రాజ్యానికి తిరిగి వచ్చి తన ప్రజలతో కలిసి దేవశయని ఏకాదశి ఉపవాసం ఆచరించడం ప్రారంభించాడు. వారు విష్ణువును హృదయపూర్వకంగా పూజించడంతో, రాజ్యం యొక్క అదృష్టం మారడం ప్రారంభమైంది. వర్షాలు తిరిగి వచ్చాయి. వాటితో పాటు పంటలు సమృద్ధిగా పండి కరువు పోవడం వలన రాజ్యం మళ్ళీ అభివృద్ధి చెందింది. మాంధాత రాజు ప్రజలు సంతోషించారు.
పురాణాల ప్రకారం, దేవశయని ఏకాదశి ఉపవాసం భక్తితో ఆచరించే వారికి శాంతి, ఆనందం, శ్రేయస్సు లభిస్తుంది. ఈ పవిత్ర రోజున విష్ణువును పూజించడం ద్వారా, భక్తులు జనన మరణ చక్రం నుండి విముక్తి పొంది,చివరికి మోక్షాన్ని పొందవచ్చు.

**ఆళవందార్ వేణు మాధవ్**
**8686051752,హైదరాబాద్**

# చదువుకుంటామన్న చిన్నారులకు అండ

- నెల్లూరు జిల్లా ఘటనపై మంత్రి లోకేశ్ హామీ

**అమరావతి, జులై 5(నినాదం న్యూస్):** చదువంటేనే అమ్మో అని భయపడిపోతున్న కాలంలో.. మాకు చదువు చెప్పించండి సారూ! అంటూ నెల్లూరులో భిక్షాటన చేసే ఇద్దరు బాలురు అధికారులను బతిమాలిన సంఘటన ఐటీ-, విద్యాశాఖ మంత్రి నారా లోకష్ దృష్టికి వెళ్లింది. దీనిపై ఆయన వెంటనే ఎక్స్ వేదికగా స్పందించారు. నెల్లూరు విఆర్ స్కూలు వద్ద పెంచలయ్య, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారులు తమకు చదువు చెప్పించాలని కమిషనర్‌ను ప్రాధేయపడటం నన్ను కదిలించింది. ఆ చిన్నారుల విద్యాభ్యాసానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేయాల్సిందిగా అక్కడి అధికారులను ఆదేశించాను. పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క సాధనం విద్య. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్న కసి, పట్టుదల ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవచ్చు. నెల్లూరులోని ఈ చిన్నారులు తమ కలలను సాకారం చేసుకునేందుకు అన్నివిధాల అండగా నిలుస్తాం అని పేర్కొన్నారు. అలాగే అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన వెంకటరామ శ్రీకాంత్ అనే వ్యక్తికీ ఆపదలో అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. రోజు కూలీ చేసుకుంటూ బతికే శ్రీకాంత్ తీవ్ర అనారోగ్యంతో మంచం పట్టడంతో వాళ్ల కుటుంబ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. చికిత్సకు రూ.9 లక్షల వరకూ ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పడంతో.. చివరి ప్రయత్నంగా తమ సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న శ్రీకాంత్‌తో పాటు-, ఆయన తండ్రి కూడా అనారోగ్యంగా ఉన్నారని.. దయచేసి ఆదుకోవాలని ఎక్స్ వేదికగా ఓ యూజర్ చేసిన అభ్యర్థనకు మంత్రి లోకేష్ స్పందించారు. వీళ్కెనంత త్వరగా సాయం అందిస్తామని తెలిపారు.

# భూసమీకరణ ద్వారా మరో 20వేల ఎకరాలు

- స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం
- ఇందుకోసం 10వేల ఎకరాలు కేటాయింపు
- నాలుగు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
- పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడమీ
- కిమ్స్ మెడకల్ కాలేజీ సహా 16 సంస్థలకు 65 ఎకరాలు
- చంద్రబాబు అధ్యక్షతన సిఆర్డిఎ సమావేశంలో ఆమోదం



**అమరావతి, జులై 5(నినాదం న్యూస్):** రాజధాని నిర్మాణానికి అవసరమైన ఇసుకను కృష్ణా నదిలో తవ్వుకునేలా సీఆర్‌డీఏకు అనుమతులు మంజూరు చేశారు. ప్రణాళిక ప్రకారం వచ్చే మూడేళ్లలో రాజధాని అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తవుతుందని పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్‌ఎఫ్‌పీగా పిలిచేందుకు ఆమోదం ఇచ్చారు. రాజధాని అమరావతిలో స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం కోసమే 10వేల ఎకరాలు అవసరమవుతుందని మంత్రి నారాయణ అన్నారు. భూ సేకరణ వల్ల రైతులు నష్టపోతారనే ఉద్దేశంతోనే భూ సమీకరణకు వెళ్తున్నట్లు- తెలిపారు. అమరావతి రెండో దశ భూ సమీకరణకు ఇప్పటికే 7 గ్రామాల పరిధిలో 20 వేల ఎకరాలు ఇచ్చేందుకు రైతులు సమ్మతించినట్లు తెలిపారు. ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన సీఆర్‌డీఏ 50వ అథారిటీ- సమావేశంలో 7 అంశాలకు ఆమోదం తెలిపినట్లు నారాయణ వెల్లడిరచారు. ఈ భేటీకి పురపాలక శాఖ మంత్రి నారాయణ, సీఎస్ విజయానంద్ సహా ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో మొత్తం ఏడు అంశాలకు సీఆర్డీఏ అథారిటీ- గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ- ఏర్పాటుకు మరో 2,500 ఎకరాల చొప్పున కేటాయించేందుకు సీఎం అంగీకరించారని వివరించారు. అమరావతిలో 5 స్టార్ హోటళ్లకు అనుబంధంగా 10వేల మంది సామర్థంతో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు అదనంగా 2.5 ఎకరాలు, 7,500 మంది సామర్థంలో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు మరో 2 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయించారు. రాజధాని పరిధిలోని అమరావతి మండలంలో 4, తుళ్లూరు మండలంలో 3 గ్రామాల్లో అదనంగా 20, 494 ఎకరాల మేర భూ సమీకరణకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. రాజధానిలో హైడెన్సిటీ- రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపగా.. మందడం, రాయపూడి, పిచుకలపాలెంలోని ఫైనాన్స్, స్పోర్ట్ సిటీల్లో దాదాపు 58 ఎకరాల్లో హైడెన్సిటీ- రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ ఎఫ్ పీ పిలిచేందుకు ఆమోదం తెలిపింది. ఇక, అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హోటళ్ల సమీపంలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ ప్రతిపాదనకు అథారిటీ- ఆమోదం తెలిపింది. మందడం, తూళ్లురు, లింగాయపాలెంలో 2.5 ఎకరాల చొప్పున నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి క్యూబీఎస్ ప్రాతిపదికనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు ఇసుక డ్రెడ్జింగ్ కోసం సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది. ప్రకాశం బ్యారేజి ఎగువన డీసిల్టేషన్ పక్రియ ద్వారా ఇసుక తవ్వుకునేందుకు సీఆర్డీఏ అథారిటీ- పర్మిషన్ ఇచ్చింది. వచ్చే రెండేళ్లలో రాజధాని నిర్మాణానికి 159.54 క్యూబిక్ వీటర్ల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేసింది. భూముల కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ- తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీ- ఆమోదం తెలిపింది. అయితే, సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడవిరీ, ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడవిరీ, కిమ్స్ సహా 16 సంస్థలకు 65 ఎకరాల మేర భూ కేటాయింపులకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది. రాజధానిలోని ఈ-15 రహదారిపై 6 లేన్ల ఆర్వోబీ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజుల స్మారక చిహ్నాల ఏర్పాటుకు స్థలం కేటాయించడానికి ఆమోదం లభించింది. మందడం, తుళ్లూరు, లింగాయపాలెంలో 2.5 ఎకరాల చొప్పున నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి క్యూబీఎస్ ప్రాతిపదికన ఆమోదంఅమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనుల కోసం ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ పక్రియ ద్వారా ఇసుక తవ్వుకునేందుకు అనుమతి ఇచ్చారు. వచ్చే రెండేళ్లలో రాజధాని నిర్మాణానికి 159.54 క్యూబిక్ వీటర్ల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేశారు. భూముల కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ- తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీ- ఆమోదం ఇచ్చింది.

# ఎపిలో నరకాసుర పాలన జరుగుతోంది

- రోజూ ఎక్కడో ఓ చోట వైసిపి నేతల హత్యలు
- వల్లభనేని వంశీని పరామర్శించిన పేర్నినాని, కొడాలి నాని



**విజయవాడ,జులై 5(నినాదం న్యూస్):** టిడిపి నేతలు ప్రతి రోజూ వైఎస్‌ఆర్ సిపి నేతలపై హత్యలు, హత్యా యత్నాలు చేస్తున్నారని మాజీ మంత్రి పేర్నినానిఆరోపించారు. ప్రతిరోజూ ఆడపిల్లలు బలవుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన విరిడియాతో మాట్లాడుతూ.. ఎపిలో నరకాసుర పాలన జరుగుతోందని, మనుషుల రూపంలో ఉన్న సైకోల పాలన నడుస్తోందని ధ్వజమెత్తారు. రాజకీయ ముసుగులో హత్యలు చేస్తున్నారని విమర్శించారు. సిఎం చంద్రబాబు నాయుడు పాలనపై ప్రజల్లో ఏహ్యాభావం ఏర్పడిరదని చెప్పారు. వైయస్‌ఆర్ సిపి వాళ్లకు పనులు చేయొద్దని చెబుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయని విమర్శించారు. పోలీస్ వ్యవస్థ ఎక్కడుంది అని ప్రశ్నించారు. చంద్రబాబుతో సహా టిడిపి నేతలు కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని దాడులు చేయమని, భయపెట్టమని, ఊళ్లోంచి తరిమేయమని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి మాజీ సర్పంచ్ నాగమల్లేశ్వరరావు కుటుంబానికి మంచి పేరుందని, నాగమల్లేశ్వర రావు కుటుంబానికి నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్ర ఉందని తెలియజేశారు. టిడిపి నేతల దోపిడిని అడ్డుకోవడమే నాగమల్లేశ్వరరావు చేసిన నేరమా? అని వైసిపి మాజీ ఎమ్మెల్యే బాబురావు వీరిద దాడి చేసి కొడుతుంటే అడ్డుపడిరది నాగమల్లేశ్వరరావు కాదా? అని పేర్ని నాని నిలదీశారు. కృష్ణా జిల్లా గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీ ఇటీవల జైలు నుంచి బెయిల్ పై విడుదలయ్యారు. ఈ నేపథ్యంలో, ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలో ఉన్న ఓ వైసీపీ నేత ఇంట్లో వంశీని మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్నినాని ఆత్మీయంగా కలిసి పరామర్శించారు. అలాగే, వంశీ ఆరోగ్యంపై ఇరువురు నేతలు అడిగి తెలుసుకున్నారు. అయితే, వల్లభనేని వంశీ, కొడాలి నాని, పేర్నినాని మధ్య కొంతసేపు పలు అంశాలపై చర్చలు జరిగాయి. వంశీతో పాటు-, అన్ని కేసుల్లో అరెస్టయిన ఆయన అనుచరులను కూడా కొడాలి నాని పరామర్శించారు. ఈ ఉదయం కోర్టు విధించిన షరతుల మేరకు గుడివాడ, గన్నవరం పోలీస్ స్టేషన్లలో కొడాలి నాని, వల్లభనేని వంశీ సంతకాలు చేశారు.

# ఉపాధి హామీలో పంట సాగుకు సహాయం



**విజయవాడ, జులై 5(నినాదం న్యూస్):** ప్రస్తుత పరిస్థితుల్లో మునగ సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుం దని.. ఈ నేపథ్యంలో అన్నదాతలు ఉపా ధి హామి పథకం సహాయంతో మునగ సాగు చేపట్టి, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ శనివారం నందిగామ మండలం, సోమవారం గ్రామంలో ఓ రైతు పొలంలో మునగ విత్తనాలు నాటి రెండు వరుసల్లో మునగ పంట పెంపకం పద్ధతికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మునగ సాగును ప్రధాన పంటగా లేదా పొలం గట్ల వెంబడి చుట్టూ అంతర పంటగా చేపట్టవచ్చని తెలిపారు. ప్రత్తి, మిరప, మొక్కజొన్న, కూరగాయలు పండించే రైతులు వారి పొలం చుట్టూ రెండు వరుసల్లో ఎకరానికి 190 మొక్కలు నాటితే ఉపాధి హామి పథకం నుంచి రెండేళ్లకుగాను పూర్తి ఉచితంగా రూ. 31 వేల ఆర్థిక సహాయం అందుతుంద న్నారు. ఈ మొక్కల ద్వారా దాదాపు రూ. 1,50,000 అదనపు ఆదాయం పొందొచ్చన్నారు. ఎకరంలో మునగను ప్రధాన పంటగా సాగుచేస్తే 448 మొక్కలకుగాను ఉపాధి హామీ పథకం నుంచి రెండేళ్లకు రూ. 94,275 ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. దీనిద్వారా ఎలాంటి పెట్టు-బడి లేకుండా రూ. 2.60 లక్షల నుంచి రూ. మూడు లక్షల వరకు ఆదాయం పొందొచ్చన్నారు. పూర్తి వివరాలకు ఎంపీడీవో/???పాధి హామి ఏపీవో, గ్రామ సచివాలయ హార్టికల్చర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, ప్లాంటేషన్ మేనేజర్ కె.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# దార్శనిక ప్రణాళికలతో స్వర్ణాంధ్ర సాకారానికి గట్టి పునాదులు

- శాఖలవారీగా వృద్ధికి అవకాశమున్న అంశాలతో జిల్లా, నియోజకవర్గ ప్రణాళికలు
- వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా రూపకల్పన
- 2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జిల్లా స్థూల ఉత్పత్తి లక్ష్యం
- పశు సంవర్ధక, ఉద్యాన, ఎంఎస్‌ఎంఈ, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి
- క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలపైనా చొరవ

జిల్లా దార్శనిక ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్



**విజయవాడ, జులై 5(నినాదం న్యూస్):** ఎన్టీఆర్ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా ఉన్న వనరులను గుర్తించేలా టీంలను ఏర్పాటు- చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి కాంక్షకులుగా ఉన్న వారిని గుర్తించి.. వారి సలహాలను తీసుకుంటామన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. అగ్రికల్చరల్, ఇండస్ట్రీయల్, సర్వీస్ సెక్టార్లపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. చిరు వ్యాపారులు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన చేయూతను ఇస్తామని ప్రకటించారు. ఏటా లక్ష్యాలను నిర్దేశించుకుని.. వాటిని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా తీర ప్రాంతాలను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ ఆధారిత నియోజకవర్గాలలో వ్యవసాయం, పరిశ్రమలు నెలకొల్పడంపై శ్రద్ధ పెడుతున్నామని అన్నారు. బ్యాంకుల నుంచి సబ్సీడీ రుణాలు ఇప్పించి.. వారు ఆర్థికంగా నిలబడేలా చేస్తామని తెలిపారు. రాష్ట్రంతో పాటు-, ఇతర రాష్ట్రాల పారిశ్రామికవేత్తలు ఈ ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చేలా అనుమతులను సరళతరం చేస్తామని మంత్రి అన్నారు. మైనింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి.. అవసరమైన అనుమతులు ఇస్తామని అన్నారు. పర్యాటక ప్రదేశాల సందర్శనకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని.. అందుకే జిల్లాలో ఆయా ప్రదేశాలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసి ప్రజలు తిలకించేలా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తామన్నారు మంత్రి. కొండపల్లి బొమ్మల ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు- కళాకారులను ప్రోత్సహిస్తామని అన్నారు. అమరావతి నుంచి అనేక ప్రధాన ప్రాంతాలకు వెళ్లేలా ప్రధాన రహదారులు అనుసంధానం చేస్తామన్నారు. త్వరలోనే ఎక్స్ ప్రెస్ హైవే కూడా వస్తున్న నేపథ్యంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్చలు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రతీ అంశాన్ని పరిగణలోకి తీసుకుని అన్ని విధాలా ఎన్టీఆర్ జిల్లాను అభివృద్ధి చేసేలా కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల వారీగా చర్చించామని.. తప్పకుండా త్వరలోనే ఫలితాలను అందరూ చూస్తారని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. వికసిత్ భారత్‌లో స్వర్ణాంధ్రకు కీలకభాగస్వామ్యం లక్ష్యంగా అందుబాటు లో ఉన్న వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా ఎన్టీఆర్ జిల్లా, నియోజకవర్గాల దార్శనిక కార్యాచరణ ప్రణాళికల ముసాయిదాలను తయారు చేశామని.. 2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జీడీడీపీని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, జిల్లా దార్శనిక కార్యాచరణ ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్ అన్నారు. శనివారం ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన జిల్లా, నియోజకవర్గ దార్శనిక ప్రణాళికలు, స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్‌పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాత), గద్దె రామ్మోహన్, కొలికపూడి శ్రీనివాసరావు, బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్, కేడీసీసీ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రణాళికపై కలెక్టర్ లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వగా ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన ప్రణాళికలను ఆయా నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధికి అవకాశమున్న అంశాలు, కీలక ప్రగతి సూచికలు, పర్యాటక రంగ అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌పీవోలు), వ్యవసాయ యాంత్రీకరణ తదితరాలపై చర్చించి, ప్రణాళికల్లో చేర్చాల్సిన అంశాలపై దిశానిర్దేశర చేశారు. జిల్లాలో సగటున 18.5 శాతం వార్షిక వృద్ధి సాధనకు కార్యాచరణపై సూచనలు చేశారు.అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సుపరిపాలనలో కీలక అధ్యాయం పీ4 అని.. స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికల రూపకల్పన జరిగిందని.. వీటిని సరైన కార్యాచరణతో అమలుచేసేందుకు ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు- తెలిపారు. 2023-24లో జిల్లా తలసరి ఆదాయం రూ. 3,21,651 కాగా దీన్ని 2028-29 నాటికి రూ. 6,38,946కు, 2047-48 నాటికి రూ. 62,88,851కు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశిరచుకున్నట్లు వివరించారు. నియోజకవర్గాల స్థూల ఉత్పత్తి, విలువ జోడింపులను పెంచడం ద్వారా జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని.. ఇది స్వర్ణాంధ్రకు దోహద పడుతుందన్న ఉద్దేశంతో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గాల దార్శనిక ప్రణాళిక యూనిట్లను గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. స్వల్ప, మాధ్యమిక, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశిరచుకోవడం జరిగిందని.. వాటిని చేరుకునేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, అభివృద్ధి ఆకాంక్షితులు సమన్వయంతో పనిచేయనున్నట్లు- వివరించారు. క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలతో పాటు ఆధ్యాత్మిక, ఎకో, నదీ పర్యాటకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు- తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసుకుంటూ, సద్వినియోగం చేసుకొని లక్ష్యాల సాధనకు కృషిచేయనున్నట్లు- తెలిపారు. ఇది తొలి అడుగు మాత్రమేనని.. ప్రగతిపై నిరంతర మదింపు ఉంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. యువత సుస్థిర ఉపాధి అవకాశాలు పొందేందుకు నైపుణ్యాభివృద్ధి కీలకమని.. ఆటోనగర్‌లో ఆటోమొబైల్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు- చాలా ముఖ్యమని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నగరంలో కొత్తగా వివిధ ప్రాంతాల్లో ఈట్ స్ట్రీట్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు.

# అసెంబ్లీకి రమ్మంటే భయమెందుకు

- చర్చలంటే ప్రెస్ క్లబ్‌లో పెడతారా కెటిఆర్, హరీష్ సెకండ్ బెంచ్ లీడర్స్
- బిఆర్‌ఎస్ నేతల తీరుపై మండిపడ్డ జగ్గారెడ్డి



**హైదరాబాద్,జులై5(నినాదం న్యూస్):** తీవ్ర విమర్శలు, ప్రతివిమర్శలతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కుతున్న క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో చర్చ జరగాలన్న సీఎం రేవంత్ రెడ్డి పిలుపుపై బీఆర్‌ఎస్ నేతలు చర్చకు భయపడుతున్నారని, అసెంబ్లీని తప్పించుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణలో విచిత్రమైన పరిస్థితి కనిపిస్తోంది. ప్రతిపక్ష పార్టీలు అధికార పక్షాన్ని అసెంబ్లీ పెట్టాలని కోరుతాయని, కానీ అందుకు విపక్ష బిఆర్‌ఎస్ సిద్ధంగా లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ పెడతా, ప్రతిపక్ష నాయకుడు రావాలి అంటున్నాడు, కానీ కెసిఆర్ అందుకు సిద్ధంగా లేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ చర్చను పక్కనపెట్టి ప్రెస్ క్లబ్‌కు, బోట్స్ క్లబ్‌కు రావాలని కేటీఆర్ పిలవడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. ఇంకా రెండు రోజులు గడిస్తే... కల్లు దుకాణం దగ్గర రా అంటాడేమో కేటీఆర్, అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడి స్థానంలో సెకండ్ బెంచ్ నాయకులు మాట్లాడుతుండటాన్ని కూడా జగ్గారెడ్డి తీవ్రంగా ఖండించారు. కేటీఆర్, హరీష్‌రావు లాంటి నేతలు మొదటి బెంచ్‌కు చెందకుండా సెకండ్ బెంచ్‌లో ఉంటూ మాట్లాడుతున్నారు. అసలు అసెంబ్లీలో చర్చకు రావాలంటే వీళ్లెందుకు మధ్యలో వస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్, కేసీఆర్ గతంలో ఆంధ్రావారిపై చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, ఇప్పుడు వారి తీరుపై ప్రశ్నించారు. 'ఆంధ్రోళ్లను తిట్టింది నువ్వే. కాళ్లకు ముళ్ళు గుచ్చుకుంటే నోటితో తీయమన్నది కేసీఆర్. కానీ ఇప్పుడు నీళ్లను దొంగతనం చేసినవాళ్లను ఇంటికి పిలిచి మీటింగ్ పెడుతున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. పోలీసుల ను అడ్డం పెట్టుకుని బీఆర్‌ఎస్ పాలన కొనసాగిం దని, ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఆరోపించారు. మా ఫోన్లు వింటూ మీరు పరిపాలిం చారు. ఇప్పుడు అదే మీ ఇంట్లో జరిగితే కోపం రాకుండా ఉంటుందా? అని ప్రశ్నించారు. ఇక చంద్రబాబు, కేసీఆర్ మధ్య సంబంధాన్ని గుర్తు చేస్తూ... 'కేసీఆర్ కూడా చంద్రబాబుకే శిష్యుడు. ఇద్దరూ యూత్ కాంగ్రెస్‌లో పనిచేశారు.

# ఎన్‌డిఎకు జాతి ప్రయోజనాలే ముఖ్యం

- ఏదేశంతో అయినా ఒప్పందాల్లో ఇదే ప్రధానం
- కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టిన కేంద్రమంత్రి పీయూష్



**న్యూఢిల్లీ,జులై5(నినాదం న్యూస్):** ఎన్డీఏ ప్రభుత్వానికి జాతీయ ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత అని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సుంకాల విషయంలో ప్రధాని ఓ నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దేశ ప్రజల గురించి పట్టించుకోక పోవడం వల్ల బలహీనంగా మారిన దేశాన్ని బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్నని తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీపై గోయల్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఆ పార్టీ నేతలు జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకున్నారని వ్యాఖ్యానించారు. భారత్‌కు ప్రపంచంలోని ఏ దేశంతో అయినా పోటీ- పడగలిగే సామర్థం ఉందని తాము విశ్వాసిస్తున్నామన్నారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటే మాత్రమే ఏ దేశంతో అయినా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ సంసిద్ధతను వ్యక్తం చేస్తుందని గోయల్ అన్నారు. అలా కానీ పక్షంలో ఎట్టిపరిస్థితుల్లోనే ప్రపంచ దేశాలతో వాణిజ్య సంబంధాలను ఏర్పరుచుకోమని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్.. మారిషస్, యునైటె-డ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, నార్వే, యూకే వంటి దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని గోయల్ వెల్లడించారు. ప్రస్తుతం ఈయూ దేశాల కూటమి, అమెరికా, ఒమన్, పెరూ, చిలీ సహా ఇతర అభివృద్ధి చెందిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందని అన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. యూఎస్ పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు. అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ఎ÷-లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది.

# జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి

**విజయవాడ,జులై5(నినాదం న్యూస్):** జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ1927 జూలై 5వ తేదీన కృష్ణా జిల్లా లోని నందిగామ తాలూకా కంచికచర్ల సమీపంలోని మోగులూరు గ్రామంలో రావూరి కోటయ్య, మల్లికాంబ దంపతులకు జన్మించారు. వీరి విద్యాభ్యాసం 8వ తరగతి వరకే సాగింది. వీరి ది దేశభక్తుల కుటుంబం. తండ్రి స్వాతంత్య్ర సంగ్రా మంలో పాల్గొన్నారు. పేదరికంతో చినిగిన బట్టలు వేసుకున్నందుకు తరగతి గదిలో జరిగిన అవమా నాల కారణంగా 8వ తరగతి అభ్యసిస్తున్నప్పుడు మధ్యలోనే చదువు ఆపివేశారు. బతుకు పోరాటం కోసం కూలీగా పనిచేశారు. తిండి కోసం సైన్యంలో చేరారు. 1948లో వివాహం అనంతరం తెనాలి చేరి అక్కడ ఒక ప్రెస్సులో పనిచేశారు. కొన్నాళ్ళ తర్వాత ఒక పత్రికకు ఉపసంపాదకుడుగా పనిచే శారు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి కొన్నాళ్ళు ఒక కంపెనీలో సేల్స్‌మన్‌గా, ఆ తర్వాత హైదరా బాదు ఆకాశవాణి కేంద్రంలో కళాకారునిగా చేరి నారు.పేదరికం నుంచి జ్ఞానపీఠ్ అవార్డు వరకు అతను సాగించిన జీవన సమరం ఎన్నో మలుపులు తిరిగింది.భరద్వాజ తన తొలి కథను 16 ఏళ్ల ప్రాయంలో వ్రాశారు. ఇది జానపద శైలిలోసాగే కథ. భరద్వాజపై చలం ప్రభావం అధికంగా ఉన్నది. చిన్నప్పుడు తాను పడ్డ కష్టాలు, బాధలు రావూరి రచనల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఆయన రచనలో సాహిత్యమే కాదు, సాంఘిక విలువలూ కనిపిస్తాయి.

రావూరి భరద్వా జను నిలబెట్టే రచనల్లో అతి ముఖ్యమైనది పాకుడు రాళ్లు నవల. భారత దేశపు అత్యున్నత సాహితీ పురస్కారం 'జ్ఞానపీఠ అవార్డు' అందుకున్న మూడవ తెలుగు సాహిత్య దిగ్గజం డాక్టర్ రావూరి భరద్వాజ. ఆయన కలం నుండి జాలువారిన అద్భుత సంచలన నవల 'పాకుడు రాళ్ళు' ఏప్రిల్ 17, 2013న ఈయనకు ప్రకటించబడ్డ జ్ఞానపీఠ్ అవార్డు తెలుగు సాహిత్యానికే గర్వకారణం. విశ్వనాథ సత్యనారాయణ, సి.నారాయణరెడ్డిల సరసన ఇతన్ని ఈ అవార్డు చేర్చిననూ రచనా ప్రపంచంలో ఇతని శైలి మాత్రం అంతకంటె గొప్పది.

## అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా పరీక్షలు వాయిదా

**హైదరాబాద్, జులై5(నినాదం న్యూస్):** ఉస్మానియా యూనివర్సిటీ- పరిధిలోని అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా ఇన్ బయో ఇన్ఫర్మేటిక్స్ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ఓయూ ఎగ్జామ్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల ఏడవ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు- గతంలో ప్రకటించినప్పటికీ, వివిధ కారణాల రీత్యా ఈ పరీక్షలను వాయిదా వేసినట్లు- చెప్పారు. ఈ పరీక్షలను తిరిగి ఈ నెల 23వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు- ప్రకటించారు. పరీక్ష కేంద్రం, సమయంలో మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ లో చూసుకోవాలని సూచించారు.

## దుర్గాబాయ్ దేశముఖ్ మహిళాసభ

**హైదరాబాద్, జులై 5(నినాదం న్యూస్):** దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ వొకేషనల్ కోర్స్ సెంటర్లో పలు కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్, హెల్త్ కేర్ మల్టీపర్పస్ వర్కర్ , ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, డయాలసిస్ అసిస్టెంట్, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ తదితర సర్టిఫికెట్ కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత పదవ తరగతి అని వివరించారు. రెస్పిరేటరీ థెరపీ టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, కార్డియాలజీ టెక్నీషియన్, రేడియోగ్రఫీ అసిస్టెంట్, క్యాథ్ ల్యాబ్ టెక్నీషియన్, పర్ఫ్యూజన్ టెక్నీషియన్ వంటి పారా మెడికల్ డిప్లొమా కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత ఇంటర్మీడియట్ అని చెప్పారు.

# గోదావరికి జలకళ

## క్రమంగా పెరుగుతున్న వరద



మణుగూరు, జూలై 5 (నినాదం న్యూస్): ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నదికి జలకళ ప్రారంభమైంది. శనివారం మణుగూరు మండలం రాయి గూడెం వద్ద గోదావరి ఉధృతి క్రమక్రమంగా పెరుగుతుంది. నిన్న మొన్నటి వరకు ఇసుకదిబ్బలతో దర్శనమిచ్చిన గోదావరి ఒక్కసారిగా వరదరావడంతో గోదావరి వరవళ్ళుతొక్కుతుంది. గోదావరి నదికి భారీగా వరదరావడంతో ఇసుక రీచ్ లు ముసుగుపడిపోయాయి. గోదావరి ఉపనదులైన మంజీరా ప్రాణహిత తాలి పేరు నదులు పొంగిపొర్లు తుంటో, నదిలో వరద ఉధృతి గంట గంటకు పెరుగుతున్నట్లు జల వనరుల శాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. ఇప్పటికే గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న వరద ముంపు గుర్తి గ్రామాల్లో పోలీస్ రెవెన్యూ అధికారులు ముందు జాగ్రత్తల చర్యలు చేపట్టారు. అన్ని గ్రామాల్లో ముందుగానే నిత్యవసర సరుకులను చేరవేసినట్లు రెవిన్యూ శాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. ముంపు కు గురయ్యేప్రాంత వాసులకు హెచ్చరికలు జారీ చేస్తూ వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని అత్యవసర పరిస్థితులలో సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. గోదావరి నది కి క్రమక్రమంగా వరద పెరుగుతున్న దృష్ట్యా పర్యాటకులు గాని ఈతకలు వెళ్లడం గాని చేపలవేటకు వెళ్లకూడదని రెవెన్యూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితులు అయితే రెస్క్యూ చేసేందుకు రెస్క్యూ టీం లను, మరియు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను ముందుగానే సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఎటువంటి పరిస్థితైనా ఎదుర్కొనేందుకు ముందుగానే ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే గోదావరి వరద 20 అడుగుల కి చేరుకోవడంతో జిల్లా ఉన్నత అధికారులు మండల అధికారులను అప్రమత్తం చేశారు.

## మాజీ మంత్రి అజయ్‌ను పరామర్శించిన మాజీ మంత్రులు



ఖమ్మం, జూలై 05(నినాదం): మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను మాజీ మంత్రులు కల్వకుంట్ల రామారావు, హరీష్ లు పరామర్శించారు. శనివారం వైరల్ ఫీవర్‌తో బాధపడుతూ, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ఆస్పత్రికి వెళ్లి అజయ్ యోగక్షేమాలు తెలుసుకున్నారు.

## టీడీపీ సీనియర్ నేతకు ఘన నివాళి



ఖమ్మం,జూలై 05(నినాదం): ఖమ్మంరూరల్ మండల పార్టీ అధ్యక్షులు సానబోయిన శ్రీనివాస్ గౌడ్, అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది, ఖమ్మం లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడనడంతో మెరుగైన వైద్యం కోసం తన అనుచరులు హుటాహుటిన హైద్రాబాదు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు, వారి పార్థివ దేహాన్ని ముందుగా తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో కార్యకర్తల సందర్శనార్థం ఉంచారు, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కొండబాల కరుణాకర్, వారికి పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు, తన కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని నింపారు, వారి మరణం టీడీపీ పార్టీకి తీరని లోటని వారు పార్టీకి చేసిన సేవలను పలువురు నాయకులు గుర్తుచేసుకున్నారు, అనంతరం వారి స్వగ్రామం అయిన నాయుడుపేట గ్రామానికి తీసుకు వెళ్ళి నాయకులు కార్యకర్తలు అభిమానులు సందర్శించి ఘననివాళులు అర్పించారు. తదుపరి కార్యక్రమంగా ఖమ్మం జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, పాలేరు నియోజకవర్గం టీడీపీ భాధ్యులు కొండబాల కరుణాకర్ కొంత దూరం వరకు దివంగత సానబోయిన శ్రీనివాస్ గౌడ్ లిపార్థివ దేహం పాడె మోసారులి అనంతరం మేళతాళాలతో అంత్యక్రియలు జరిగాయి, అంత్యక్రియలలో పాల్గొన్న రాష్ట్ర జిల్లా మండల నాయకులు, అభిమానులు కార్యకర్తలు భారీ జన సందోహంతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు కేతినేని హరీష్, గుత్తా సీతయ్య, ప్యారిస్ వెంకన్న, గుండెపిన్ని నాగేశ్వరరావు, కూచిపూడి జై, చంద్ర రవి, అబ్దుల్ మజీద్, చింతనిప్పు నాగేశ్వర్ రావు, బోడేపూడి రవి, కొలికొండ మురళీ, గడిపూడి వెంకటేశ్వర్లు, కొప్పుల నాగేశ్వరరావు, సుందర్ రామిరెడ్డి, మండపల్లి కోటేశ్వరరావు, పాలడుగు క్రిష్ణ ప్రసాద్, చుండూరు రాజారాజేశ్వరి, నల్లమల రంజిత్, పెనుగొండ ఉపేందర్, తాత సుధాకర్, నల్లమాస మల్లయ్య , అరకట్ల కొండలరావు, నామా ప్రసాద్ , రావుట్ల సత్యనారాయణ, మైనేని రవి కుమార్, నాగార్జున శ్రీనివాస్, చేతుల నాగేశ్వరరావు, నరాటి బాలక్రిష్ణ, గార్ల సైదులు, తాడిశెట్టి స్వాతి ఉపేందర్, చావా రామారావు, చావా అజయ్, నల్లమోతు సత్యనారాయణ, కర్ణాటి అశ్వనీకుమార్, ఉన్నం శ్రీనివాస్, మందపల్లి రజని, మేకల సత్యవతి, మంగమ్మ, తలపనేని జయరాం, ఓర్సు కృష్ణ, జేమ్స్, విజయ్, తదితరులు నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు.

## నారాయణ పాఠశాలలో రెడ్ కలర్ డే

నిజామాబాద్ (ప్రతినిధి, జూలై 5 (నినాదం న్యూస్) : నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లోని నారాయణ పాఠశాలలో ఈ కిడ్స్ ఇంట్లో ఆఫ్ రెడ్ కలర్ డేని శనివారం జరుపుకున్నారు. ఈ వేడుకలో చిన్నారులందరూ చక్కటి ఎరుపు రంగు దుస్తులతో విచ్చేసి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల మేనేజర్ గోవర్ధన్ రెడ్డి, డీజీఎం రమణారెడ్డి, నిజామాబాద్ ఏజీఎం శివాజీ పాటిల్, ప్రిన్సిపాల్ చందన, కోఆర్డినేటర్ కల్పన, వైస్ ప్రిన్సిపాల్ తిరుమలలు పాల్గొని చిన్నపిల్ల నుంచే చిన్నారులకు ఇటువంటివి కార్యక్రమాలు చేయించి వారికి అవగాహన, బోధన చేయడం జరుగుతుందన్నారు.



## రోడ్డు పనులు ప్రారంభం



ఖమ్మం, జూలై 05(నినాదం): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో కోయచలక నుండి కామంచికల్ పోయే రోడ్డు ఉభయ గ్రామాల మాజీ ఉపసర్పంచులు ఎండపల్లి సత్యం .చెరుకూరి పూర్ణచంద్రరావు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెరుకూరి సీతారాములు . మారంశెట్టి హనుమంతరావు .అమర అప్పారావు . ఎండపల్లి జగన్ మోహన్ రావు . భూషయ్య . కాంగ్రెస్ పార్టీ నాయకులు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు తుమ్మల నాగేశ్వరావు కి ధన్యవాదాలు తెలియజేసినారు.

## వైభవంగా భ్రమరాంబ చండీయాగం



మణుగూరు, జూలై 5 (నినాదం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రామంజ్యారం పంచాయతీ కొండాయిగూడెం పవిత్ర గోదావరి నది తీరం శ్రీ భ్రమరాంబ సమేత వైద్యనాథ లింగేశ్వర స్వామి దేవస్థానం లో శ్రీ వారాహి గుప్త నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులు పాటు చండీయాగం అత్యంత వైభవ్వేతంగా నిర్వహించారు. చండీయాగం చివరి రోజు శనివారం మహా పూర్ణ హుయూతి అన్నప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇపురస్కరించుకొని భక్తులు వందలాది మంది పాల్గొని చండీయాగంలో భ్రమరాంబ ఆశీర్వాదాన్ని పొందారు. ఈ చండీయాగాన్ని దేవాదాయ అర్చకులు దేవి ఉపవాసకులు డాక్టర్ పవన్ శర్మ వారి బృందం ఎంతో అత్యంత వైభవ్వేతంగా త్యాగాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ సహాయ సహకారాలతో పవిత్ర గోదావరి తీరాన చండీయాగం నిర్వహించడం ఈ ప్రాంత వాసులకు మేలు జరుగుతుందని డాక్టర్ శర్మ పేర్కొన్నారు. ఇప్పుడిప్పుడే వర్షాలు పడి గోదావరి నది జలకళ రావడం చండీయాగం నిర్వహించడం భ్రమరాంబిక త్యాగఫల మే నని డాక్టర్ పవన్ శర్మ భక్తులకు విన్నయించారు.

## బెస్ట్ అవైలేబుల్ స్కూల్ స్కీమ్ పెండింగ్ బకాయిలను చెల్లించాలి

- పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్




నిజామాబాద్ ప్రతినిధి, జులై 5 (నినాదం న్యూస్) : రాష్ట్ర వ్యాప్తంగా 210 కోట్లకు పైగా పేరుకుపోయిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీం పెండింగ్ బకాయిలను రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలోని నీలం రామచంద్రయ్య భవన్ లో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద ఎస్సీ విద్యార్థులు చదువుకునే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీమ్ లో గత మూడు సంవత్సరాలుగా నిధులను కేటాయించడం లేదని, దీనివలన ఈ విద్యా సంవత్సరం విద్యార్థులే పుస్తకాలు యూనిఫామ్ లు కొనుక్కుంటున్నారని , బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్స్ పాఠశాలలు మేము నిర్వహించలేము అని చేతులెత్తేస్తున్నారని అన్నారు. పేదల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విద్యార్థులు చదువుకునే స్కీమ్ కి నిధులు కేటాయించకపోవటం వారిపై ఆర్థిక భారమేనని అన్నారు. పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్స్ బకాయిలను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నిజామాబాద్ నగర నాయకులు నిఖిల్, దేవిక, సాయికిరణ్, దుర్గాప్రసాద్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేత



నిజామాబాద్ ప్రతినిధి, జులై 5 (నినాదం న్యూస్): నిజామాబాద్ నగరంలోని మాలపల్లి ముజాయిత్ నగర్ కు చెందిన అభిబా కౌసర్ గత కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం స్థానిక ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ను సంప్రదించారు. ఆయన సీఎం సహాయ నిధి పథకం ధ్వరా మంజూరైన రూ.4 లక్షల విలువ గల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే తన మొదటి కర్తవ్యం అని ఏ ఒక్కరినీ ఆరోగ్య సమస్యలతో బాధపడనివ్వకుండా, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి పౌరునికి చేరవేయడమే తన లక్ష్యం అని తెలియజేసారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలని డీఈఓకు ఫిర్యాదు




నిజామాబాద్ ప్రతినిధి, జులై 5 (నినాదం న్యూస్) : ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఓ ఎమ్మెల్యే వద్ద పీఏగా విధులు నిర్వహిస్తున్నధర్పల్లి మండలంలోని మైలారం గ్రామంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సమీర్ డీఈఓకు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలారం గ్రామంలోని జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి సెలవు దినాలలో విధులలో చేరుతూ పని దినాలలో సెలవులో వెల్లడం నిబంధనలకు విరుద్ధమన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సెలవులో ఉన్న వ్యక్తి ఎక్కడ పని చేయవద్దని కానీ శ్రీనివాస్ రెడ్డి అధికారికంగా ఎమ్మెల్యే వద్ద పని చేస్తూ తన స్థానంలో మరో ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్ లో పని చేయించడం ఏమిటని ప్రశ్నించారు. సదరు ఉపాధ్యాయునిపై కొన్ని పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఇకనైన ఆ ఉపాధ్యాయుని పై చర్యలు తీసుకోవాలని డీఈఓను కోరినట్లు తెలిపారు.

## విలువలతో కూడిన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి




వైరా, జూలై 5 (నినాదం న్యూస్): విద్యార్థులు విద్యార్థి దశలోనే విలువలతో కూడిన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వర విశ్వావిద్యాలయం సంస్థ ఉపదేశకులు గీతా విద్యార్థులకు ఉపదేశించారు. శనివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నవీనజ్యోతి అధ్యక్షత ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నవీన్ జ్యోతి మాట్లాడుతూ. తెలంగాణ ఇంటర్ విద్యా మండలి ఈ మధ్యకాలంలో విద్యార్థుల యొక్క మానసిక వికాసానికి మరియు వెల్నెస్ హార్ట్ ఫుల్ నెస్ కార్యక్రమంలో భాగంగా వ్యక్తిత్వ వికాసలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఉపదేశకుల గీత మాట్లాడుతూ. విద్యార్థి దశ నుంచి విలువలు గురించి తెలుసుకోవాలని,విద్యార్థి దశలో మంచి క్రమశిక్షణతో చదివితే భవిష్యత్తు జీవితం చాలా సంతోషంగా గడపవచ్చు అని తెలిపారు.విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకొని ముందుకు పోవాలని తెలిపారు. అంకితభావంతో విద్యార్థులు చదువుకోవాలని తెలిపారు. నేర్చుకోవాలనే తపనతో చదవాలని తెలిపారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని తెలిపారు .భయంతో చదువు వద్దని ఇష్టంతో చదవాలని కోరారు. అధ్యాపకులు చెప్పేటప్పుడు విద్యార్థులు శ్రద్ధగా వినాలని విజ్ఞప్తి చేశారు. మనల్ని మనం గుర్తుంచుకోవాలి అని మనలో లోపాలను సరిదిద్దుకోవాలని ప్రతి ఒక్కరిలో శక్తి ఉంటుందని దాన్ని గుర్తించి,దాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన స్టూడెంట్ కౌన్సిలర్లు శ్రీమతి స్వప్న, ఎన్ ప్రసాద్ బాబు, సుధాకర్, సర్వేశ్ తదితరులు మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి మానసిక ఇబ్బందులు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమం కళాశాల సిబ్బంది. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రిమిలేయర్ ఇబ్బందులను తొలగించండి

- కలెక్టర్‌కు బీసీటీయూ వినతి



నిజామాబాద్ ప్రతినిధి, జులై 5 (నినాదం న్యూస్) : విద్యార్థులు ఉన్నత చదువుల విషయంలో బీసీలకు జారీ చేసే నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్ల జారీల విషయంలో జరుగుతున్న ఇబ్బందులను తొలగించాలని బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. జిల్లాలో తహసీల్దార్ల ద్వారా జారీ అవుతున్న బీసీ నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్ల విషయంలో 8 లక్షల గరిష్ట ఆధాయ పరిమితి, భార్యభర్తల్లో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక వేతనం పొందుతున్నప్పుడు నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో తహసీల్దార్లు జాప్యం చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని తహసీల్దార్లకు క్రిమిలేయర్ సర్టిఫికెట్ల జారీ విషయంలో అవగాహన కల్పించడంతో పాటు వెంటవెంటనే సర్టిఫికెట్ల జారీకి ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో బీసీటీయూ జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాఘవపురం గోపాలక్రిష్ణ తదితరులున్నారు.

## కార్మికులకు రక్షణ కిట్లు పంపిణీ



నాచారం, జులై 5 (నినాదం న్యూస్): నాచారం డివిజన్‌లోని పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాలు కిట్లు నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ వార్డు కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని జిహెచ్ఎంసి అందజేసిన గ్లౌజులు, కోట్లు తదితర రక్షణ కిట్లను తప్పనిసరిగా ఉపయోగించాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, రామ్ చందర్, దాసరి కర్ణ, కట్ట బుచ్చన్న గౌడ్, మల్లికార్జున్ గౌడ్, యూసుఫ్ బాయ్, సుగుణాకర్ రావు, కెప్టెన్ కృష్ణ, మరియు ఎస్ఎఫ్ఏలు యాక స్వామి, భూలక్ష్మి, రాజేష్ పాల్గొన్నారు.

## మొక్కజొన్న కంకులతో శ్రీవారి అలంకరణ



అల్వాల్, జూలై 5(నినాదం న్యూస్): ఆనంద్ బాగ్ చౌరస్తాలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని అలంకారాలకు నిలయంగా భక్తులచే పిలువబడుతున్న శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయం. నేటి శనివారం ఆలయంలోని మూలవిరాట్ శ్రీవారికి 500 మొక్కజొన్న కంకులతో అనన్యమైన అలంకరణ చేసిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు. ఈ శనివారం సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని సేవించి తీర్థప్రసాదాలు స్వీకరించారని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి అన్నారు. ఈ చుట్టుపక్కల ప్రాంతాలలో ఎక్కడ కూడా ఇలా నిత్యాలంకృతుడైన స్వామివారి ఆలయాలు చూడలేదని, ఈ ఆలయంలో నిత్యం వచ్చి స్వామివారిని దర్శించుకున్న కూడా ఏదో ఒక అద్భుత అలంకరణలో దర్శన భాగ్యాన్ని అనుగ్రహిస్తున్నారు. ఇలాంటి అలంకరణ సేవ చేస్తున్న ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని భక్తులు తెలిపారు.

## అల్వాల్‌లో మేకల దోపిడీ

అల్వాల్, జూలై 5 (నినాదం న్యూస్) : అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త తరహా దొంగతనం చోటు చేసుకుంది. ఆషాడ మాసం బోనాల పండుగల ఉత్సవాల్లో ప్రజలంతా నిమగ్నమైన నేపథ్యంలో పండుగను ఘనంగా జరుపుకోవడం కోసం ఎవరి ఏర్పాట్లలో వారు ఉన్నారు. బోనాల పండుగ అంటేనే సుక్క ముక్క లేనిది నడవదు అనేది బహిరంగ రహస్యమే. ఐతే డబ్బులు పెట్టుకొని కొనుకోవడం ఎందుకను కున్నాడో ఏమో తెలియదు కాని ఏకంగా 12మేక పోతులను దొంగిలించారు. అర్ధరాత్రి 2గంటల సమయంలో బొలెరో వాహనంలో వాటిని చోరీ చేసుకొని వెళ్లి పోయారు. ఈ అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగింది. వివరాలలోకి వెళితే మాంసం వ్యాపారి ప్రధాన రోడ్డుకు దుకాణం ఉండగా దుకాణం వెనకాలే ఇల్లు ఉంది. తన ఇంటికి ఆనుకొని ఒక రూములో మేకలను ఉంచాడు. ఉదయం లేచి చూసేసరికి మేకలు కనిపించకపోవడంతో లబోదిబో మంటూ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసాడు. బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు.

## త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం




వైరా, జూలై 5 (నినాదం న్యూస్): వైరా మండలం రెబ్బవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివి మండలంలోని అత్యధిక మార్కులు సాధించిన రెబ్బవరం గ్రామానికి చెందిన విద్యార్థులు జె మాధవి, షేక్ జమీనా బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం జరిగింది. బాసర త్రిబుల్ ఐటీ లో విద్యార్థులు సీటు సంపాదించిన విషయాన్ని తెలుసుకున్న వైరా ఎస్సై పి రామారావు పోలీస్ సిబ్బందితో కలిసి శనివారం వైరా పోలీస్ స్టేషన్ లో త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన జై మాధవి, షేక్ జమినాలను శాలువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి రామారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు పట్టుదలతో చదివి అత్యధిక మార్కులు పదో తరగతిలో సాధించి బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం అంటే వారిలో ఉన్న విద్య నైపుణ్యత వారిని ఆ స్థాయికి తీసుకెళ్లింది అన్నారు. ప్రతి విద్యార్థి కూడా ఈ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని అర్థం చేసుకొని పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఎస్సై రామారావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు, వరప్రసాద్, సూర్య ప్రకాష్, కిరణ్ పలువురు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిజామాబాద్ కమీషనరేట్‌లో పలువురు ఎస్సైల బదిలీలు

- ఎస్‌హెచ్‌ఓలు మహిళల ఎస్ఐలకు అవకాశం

నిజామాబాద్ ప్రతినిధి, జులై 5 (నినాదం న్యూస్) : నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ ( బాసర జోన్ 2) పరధిలో పనిచేస్తున్న ఎస్ఐ లను బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. 14 మందిని ఎస్సైలను బదిలీ చేయగా అందులో 7 గురు కొత్త ఎస్ఐలకు పోస్టింగ్ లు ఇవ్వగా, మిగితా ఏడుగురిని వీఆర్ కు పంపుతున్న ఉత్తర్వులు వెలువడ్డాయి. నిజామాబాద్ వీఆర్ లో ఉన్న కొత్త ఎస్ఐలలో సిరికోండ ఎస్ హెచ్ ఓ గా మామిడిపల్లి కళ్యాణిని నియమించగా, మోపాల్ ఎస్ హెచ్ ఓగా సి హెచ్ సుస్మీతను, మెండోరా ఎస్ హెచ్ ఓగా జాదవ్ సుహాసిని నియమించారు. వీఆర్ లో ఉన్న పడాలా రాజేశ్వర్ ను ఎర్గట్లకు, కలమడుగు కిరణ్ పాల్ లను మూడవ టౌన్ రెండవ ఎస్ఐగా, కావల్ల శైలెంధర్ ను బాల్కోండ ఎస్ హెచ్ ఓగా, ముత్యాల రామును ఎడపల్లి ఎస్ హెచ్ ఓగా నియమించారు. సిరికోండ ఎస్ హెచ్ ఓ రామును , మోపాల్ ఎస్ హెచ్ ఓ యాదగిరి, ఎడపల్లి ఎస్ హెచ్ ఓ వంశీ క్రిష్ణ, మెండోరా ఎస్ హెచ్ ఓ యాసర్ ఆరాఫత్ ను, ఎర్గట్ల ఎస్ హెచ్ ఓ బి రాములను నిజామాబాద్ వీఆర్ కు బదిలి చేయగా, బాల్కోండ ఎస్ హెచ్ఓ నరేష్, మోర్తాడ్ ఎస్ హెచ్ ఓ విక్రంలను అదిలాబాద్ విఆర్ లకు అటాచ్ చేశారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా



మహాదేవపూర్ జులై 5, ( నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ పూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ పార్టీ దళిత నాయకుడు మెరుగు లక్ష్మణ్ శనివారం పార్టీ క్రియాశీల సభ్యత్వా నికిరాజీనామా చేశారు. బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని పార్టీలో అణగారిన వర్గాల కార్యకర్తల పట్ల పార్టీమంథని నియోజకవర్గ ఇన్చార్జ్, మండల నాయకులు వ్యవహరిస్తున్న తీరు పట్ల చాలా బాధ కలిగి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. ఇకనుండి ప్రజా సంఘాలతోనే మండలంలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజల సమస్యల కొరకై పోరాటం చేస్తానని తెలిపారు.

## వాట్సప్ గ్రూపులో సైబర్ లింకులు

### -ఎస్సై పవన్‌కుమార్

మహదేవపూర్ జులై 5, ( నినాదం న్యూస్): వాట్సాప్ గ్రూపులో ఎస్బిఐ, ఏపీకే, అనే లింకులు పెట్టి సైబర్ నేరాలకు పాల్పడుతు న్నారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలి పారు. వాట్సాప్ గ్రూపులో వచ్చిన లింకులను ఓపెన్ చేయకూడదని ఒకవేళ ఓపెన్ చేస్తే వెంటనే వారి యొక్క పర్సనల్ డేటా సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లి నాన్న ఇబ్బందులను ఎదుర్కొంటారని ఆయన వివరించారు. ఒకవేళ తెలిసో తెలియకో ఓపెన్ చేస్తే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని ఆయన సూచించారు.

## స్టేట్ డ్యూటీ మీట్‌కు ఎంపికైన జాగిలం బ్రేవో



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ యంత్రాంగానికి చెందిన జాగిలం జోనల్ డ్యూటీ మీట్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చి స్టేట్ డ్యూటీ మీట్‌కు ఎంపికైంది. ఈ నెల 2,3న రామగుండం కమీషనరేట్ పరిధిలో జరిగిన జోనల్ డ్యూటీ మీట్ లో జాగిలం బ్రేవో, హేండిలర్ పి.రమేష్‌లు ఉత్తమ ప్రతిభ కనబరిచి స్టేట్ డ్యూటీ మీట్ కు ఎంపికయ్యారు. కాగా పేలుడు పదార్ధాలను గుర్తించే విభాగంలో జోన్ -1 లో ప్రథమ స్థానంలో నిలిచిన జాగిలం, జాగిలం ఉత్తమ ప్రదర్శన పట్ల ఆర్ఐ ఆపరేషన్స్ కిరణ్ అభినందనలు తెలిపారు.

## హేమాచలుని శాంతి కళ్యాణం



మంగపేట, జూలై 05 ( నినాదం న్యూస్ ) : రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానంలో శనివారం స్వామి వారి శాంతి కళ్యాణం ( మాస కళ్యా ణం ) నిర్వహించారు . లక్ష్మీ నృసింహస్వామి తిరు నక్షత్రం ( జన్మ నక్షత్రం ) స్వాతి నక్షత్రం . దీంతో ప్రతీ నెల స్వాతి నక్షత్రం రోజు స్వామి వారి శాంతి కళ్యాణం నిర్వహిస్తారు . శనివారం ఉదయం ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం స్వామి వారి శాంతి కళ్యాణం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారా యణ, ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖరశర్మ , అర్చకులు కారంపూడి పవనకుమారాచార్యులు, ఈశ్వర్ చందు శర్మ, మురళీకృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది ఎన్.సీతారాములు, గోనె లక్ష్మీనారాయణ, శివరాజు శేషు, గణేష్, నవీన్, నాగార్జున్, అజయ్, పుల్లయ్య, నర్సింగ రావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాలను విజయవంతం చేయాలి

చింతపల్లి, జులై 5(నినాదం న్యూస్) : ఈ నెల 7న నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన విజయవంతం చేయాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నియోజకవర్గ ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ పిలిపునిచ్చారు. గత 30 సంవత్స రాల నుంచి మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితి, సమా జంలో వివిధ ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి పరిష్కార మార్గాల దిశగాప యని స్తుందని అన్నారు.బి సి. సామాజిక వర్గానికి తమ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని, ఎస్సీ వర్గీకరణకు సహకరించిన వారందరికీ మద్దతుగా ఉంటామని ఆయన అన్నారు.జులై 7న నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామా ల్లో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవే యాలని, వివిధ కుల సంఘాల నాయకుల్ని వేదిక దగ్గరి కి, ఆహ్వానించి సన్మానించాలని సూచించారు.

## కాంగ్రెస్ ప్రతి కార్యకర్త మా కుటుంబ సభ్యులే

### -మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



హుజూర్ నగర్ జూలై 05 ( నినాదం న్యూస్): నిన్న హైదరాబాద్ లాల్ బహుదూర్ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై తిరుగు ప్రయాణంలో తన సొంత హుజూర్నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం చెన్నై పాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుర్రి శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందగా తెలంగాణ రాష్ట్ర బారీ నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి నకిరేకల్ ప్రభుత్వ హాస్పిటల్ కు చేరుకొని కుర్రి శ్రీనివాస్ పార్థివ దేహం పై పూలమాలలు తో ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని, తక్షణ సహాయం కింద పది లక్షల రూపాయలను అందజేసి, వారి పిల్లల విద్య కోసం, భార్యకు ఉద్యోగ అవకాశం కోసం ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామని బరోసా కల్పించి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బుజ్జి మోతిలాల్, హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పు చేయకున్నా జైలుకు పంపాలని చూశారు

### -మండల అధ్యక్షుడు తిరుపతి



మహదేవపూర్ జులై 5,(నినాదం న్యూస్): తాను ఏ తప్పు చేయకుండా తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపాలని చూశారని జయశంకర్ భూపాల పల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి అన్నారు. శనివారం పలిమెల మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ తప్పు చేయకుండా తప్పుడు కేసులు బనా యించి జైలుకు పంపాలని చూసి ప్రజాస్వామ్య బద్ధంగా తీర్పు వెలువరించి కుండబద్దలు కొట్టినట్టుగా నిజం వైపు నిలబడిన న్యాయస్థానానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. పుట్టినప్పటి నుండి ఆదరించిన నేతకాని కులాన్ని పదేపదే కించపరుస్తున్నారని వెంటనే కేసును సుమోటోగా తీసుకొని ఎస్సీ ఎస్టీ కేసు కింద నమోదు చేయాలని తెలిపారు. ఇచ్చిన ఫిర్యాదుకు నమోదైన కేసులకు సంబంధం లేకుండా పోలీస్ అధికారులకు పోస్టింగులు ఇచ్చిన అని చెప్పుకుంటూ తిరిగేవాళ్లు నా మీద తప్పుడు సెక్షన్లు బనాయించడానికి కుట్రలు చేశారని అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని, కాంగ్రెస్ వాళ్లు దక్కన్ సిమెంట్ కంపెనీపై కేసు నమోదు చేయించి పలిమేల రైతుల పేర్ల మీద పట్టాలు ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్ని ఇబ్బందులు పెట్టిన పలిమేల రైతులకు పట్టాలు అయ్యేవరకు మండల సమస్యలు పరిష్కరించే వరకు నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తానని ఆయనే వివరించారు. పలిమెల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజలు ఎలాంటి కేసులకు బెదిరింపులకు భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని మేము అండగా ఉంటామనిభరోసాని ఇచ్చారు. ఏ తప్పు చేయకుండా కొందరు రాజకీయ కక్షలో భాగంగా కేసుకు సంబంధం లేని కఠినమైన శిక్షణలు పెట్టించి నన్ను అరెస్టు చేయించారని, జడ్జి ముందుకు వెళ్లాక కుట్రలు తేటతెల్లమయ్యాయని ఇచ్చిన ఫిర్యాదుకు పెట్టిన కేసులకు సంబంధం లేదని మెజిస్ట్రేట్ తీర్పు ఇచ్చారని న్యాయస్థానం ఆదరించకపోతే సంబంధం లేని కేసులో మూడు నెలల పాటు నన్ను జైల్లో ఉండే విధంగా చేశారని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడులంగారి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దింటి మల్లయ్య, మండల ప్రచార కమిటీ చైర్మన్ మట్టి సత్యం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాగి చడవలి, మాజీ సర్పంచ్ మడే సత్యనారాయణ, కుమ్మరి సారయ్య, మట్టి పవన్, దందెర భానుచందర్, లాట్కరి అశోక్, కుమ్మరి తిరుపతి, దందెర బాపు, పాగే రవి తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కాలేశ్వరం కెనాల్ పనులు ఆపించండి

### -మంత్రి శ్రీధర్ బాబుకు రైతుల వినతి పత్రం



మహాదేవపూర్ జులై 5, ( నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో జరుగుతున్న చిన్న కాలేశ్వరం కెనాల్ పనులను ఆపించాలని మండల కేంద్రానికి చెందిన రైతులతో పాటు బొమ్మపూర్, బ్రాహ్మణపల్లి గ్రామాలకు చెందిన రైతులు శనివారం ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. శనివారం మంథనిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి వచ్చిన ఆయనకు మండల రైతులు కలిసి తమ విన్నపాన్ని అందజేశారు. మా భూముల్లో వాణిజ్య పంటలు సాగు చేసుకుంటున్నామని ఈ కెనాల్లతో తాము వ్యవసాయం చేసి వాణిజ్య పంటలు సాగు చేసుకోలేమని వివరించారు. ఎలాగైనా ఈ పనులను ఆపించి తమకు న్యాయం చేయాలని లేదంటే తాము తీవ్రంగా నష్టపోయి ఇబ్బందులను ఎదుర్కొంటామని ఆయనకు వివరించారు.

## విపత్తుల నిర్వాహనకు యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి

- కలెక్టర్ ఇలా త్రిపాటి ఎస్పీ శరత్చంద్ర పవర్



నల్లగొండ ప్రతినిధి జులై 5 ( నినాదం న్యూస్) విపత్తుల నిర్వహణకు నల్గొండ జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ అధికారులకు తెలిపారు. శనివారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ అధికారుల బృందం జాయింట్ అడ్వైజర్ నావెల్ ప్రకాష్, అండర్ సెక్రెటరీ అభిషేక్ బీస్వాల్ , వసీం ఇక్బాల్ ల బృందం రాష్ట్ర విపత్తుల నిర్వహణ అధికారి గౌతమ్ ఆధ్వర్యంలో ఒక రోజు నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. జాతీయస్థాయిలో విపత్తుల నిర్వహణ అథారిటీ ఉన్నట్లుగానే జిల్లా స్థాయిలో జిల్లా విపత్తుల నిర్వహణ అథారిటీని ఏర్పాటు చేశామని,ఇందులో అన్ని శాఖల అధికారులను భాగస్వామ్యం చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు .వివిధ సందర్భాలలో వచ్చే విపత్తులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగాన్ని సంసిద్ధం చేయడం జరిగిందని, ప్రత్యేకించి వడదెబ్బ ,వరదలు, తుఫానులు,ప్రమాదాలు, తదితర సమయాలలో తీసుకోవాల్సిన చర్యలపై ఇదివరకే సమావేశాలు నిర్వహించినట్లు ఆమె వెల్లడించారు. నల్గొండ జిల్లా తుఫాను,వరదలు, తదితర ప్రకృతి వైపరీత్యాల పరిధిలో లేనప్పటికీ ఒకవేళ విపత్తులు సంభవిస్తే ఆయా సమయాల్లో ఎలా స్పందించాలో ప్రణాళిక ఉన్నట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పవర్ మాట్లాడుతూ పోలీస్ తరపున జిల్లాలో 12 వ పోలీస్ బెటాలియన్ ఉందని ,ఒక కంపెనీ దళాలు (సుమారు 80 నుండి 100 మంది) కి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ జాయింట్ అడ్వైజర్ నావెల్ ప్రకాష్ మాట్లాడుతూ జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ కింద 2021 లో ఆపదమిత్ర వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని జిల్లాలలో ఆపదమిత్రలను ఏర్పాటు చేస్తున్నామని, అంతేకాక విపత్తుల సమయంలో అవసరమైన రిసోర్సెస్ ఏర్పాటు చేస్తున్నామని, ఆపద మిత్రుల శిక్షణ, విపత్తుల్లో వారు తీసుకోబోయే చర్యలపై అవసరమైన సహాయం అందజేస్తున్నట్లు వెల్లడిం చారు. ఒవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## జానకినగర్‌లో ఉద్రిక్తత.. ఇరు వర్గాల ఘర్షణ

- డొంకదారిని సర్వే చేసింది వచ్చిన అధికారులు
- అధికారులు సర్వే చేయకుండా వాగ్వాదం
- సమన్వయం ఉంటేనే సర్వే చేస్తామని తేల్చి చెప్పిన అధికారులు



కోదాడ (చిలుకూరు),జూలై 5 (నినాదం న్యూస్): భూమి సర్వే విషయంలో ఇరు వర్గాలు ఘర్షణ పడడంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకున్న సంఘటన చిలుకూరు మండలం జానకి నగర్ లో శనివారం చోటుచేసుకుంది. జానకినగర్ లో గ్రామంలో పొలాలకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన డొంకదారిని కొందరు గ్రామస్థులు ఆక్రమించారు. ఈ విషయమై ఓ వర్గం వారు పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు సర్వే చేసేందుకు గతంలో గ్రామానికి వెళ్లారు. అప్పుడు కూడా సర్వే వాయిదా పడింది. వివాదస్పదంగా మారిన డొంక దారి భూమి సర్వే శనివారం రెండో సారి కూడ నిలిచిపోయింది. డొంక దారిని సర్వే చేసేందుకు సర్వే అధికారులు ముందస్తుగా రైతులకు నోటీసులు జారీ చేశారు. ఇరువర్గాలకు చెందిన రైతులు సర్వేకు వచ్చారు. కలెక్టర్ అదేశాల మేరకు ఉదయం 11 గంటలకు పోలీసు బందోభస్తుతో డొంక భూమిని సర్వే చేసేందుకు రెవిన్యూ, సర్వే అధికారులు ఘటన స్థలంకు వచ్చారు. సర్వేకు వచ్చిన అధికారులు ఇరు వర్గాల రైతులతో మాట్లాడారు. ఒక వర్గం వారు ఇచ్చిన దరఖాస్తు మేరకు డొంక దారి ఒక్కటే సర్వే చేస్తామని అంటే ఒప్పుకోమని, గ్రామంలో ఆక్రమణలు ఇంకా ఉన్నాయని వాటికి కూడ దరఖాస్తులు ఇచ్చామని మొత్తం ఒకే సారి సర్వే చేయాలని సర్వే అధికారులతో వాగ్వివాదంకు దిగారు. ఇరు వర్గాల రైతులతో అధికారులు చాలా సేపు చర్చలు జరిపినారు. అ తరువాత ఇరు వర్గాల మధ్య సమన్వయం లేకపోవడంతో సర్వేను అధికారులు నిలిపివేశారు. సర్వే చేసేందుకు ఇరువర్గాల వారు సహకరిస్తేనే చేస్తామని లేకపోతే సాధ్యం కాదని సర్వే అధికారులు ఘటన స్థలం నుండి వెళ్ళిపోయ్యారు.

**పెట్రోల్ పోసుకొని ఆందోళన...**

సర్వే అధికారులు వెళ్ళిపోవడంతో ఘటన స్థలం నుండి రెవిన్యూ అధికారులు వెళ్ళిపోయ్యేందుకు సిద్ధం కాగా సర్వే చేయకుండా ఇక్కడ నుండి వెళ్ళిపోవడానికి వీలు లేదంటు ఒక వర్గంకు చెందిన భట్టు అమృనాయక్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని తమ వర్గం వారితో తహసీల్దార్ కారు ముందు కూర్చొని నిరసన తెలియజేశారు. దీంతో కొద్ది సేపు ఉద్రిక్తత నెలకొంది. జిల్లా అధికారులతో మాట్లాడి మరో మారు పూర్తి స్థాయిలో సర్వే చేస్తామని రెవిన్యూ అధికారులు హామీ ఇవ్వడంతో సమస్య తాత్కాలికంగా సద్దుమణిగింది. అవాంఛనీయ ఘటన లు జరగకుండా ఉండేందుకు చిలుకూరు ఎస్ఐ సురభి రాంబాబు గౌడ్ భారీగా పోలీసు బందోస్తు ఏర్పాటు చేశారు.తహసీల్దార్ ధృవకు మార్, డీఐఓలు వంశీధర్, మంచ్యానాయక్, మండల సర్వేయర్ నాగార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

## జడ్పీ బాయ్స్ హై స్కూల్ ఇద్దరు విద్యార్థులకు త్రిబుల్ ఐటీ సీట్లు

- త్రిబుల్ ఐటీ బాసరలో సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మాన అభినందనలు
- విద్యార్థులు లక్ష్యంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలి
- మండల విద్యాధికారి కోదాడ, ఎండి. సలీం షరీఫ్



కోదాడ, జూలై 5(నినాదం న్యూస్): పి ఎం శ్రీ జెడ్పి బాయ్స్ హై స్కూల్ కోదాడ ఇద్దరు విద్యార్థులు త్రిబుల్ ఐటీ బాసరలో సీట్లు సాధించిన సందర్భంగా శనివారం నాడు పాఠశాల ప్రాంగణంలో కోదాడ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్, విద్యార్థులను శాలువా పుష్పగుచ్చాలతో సన్మానించి అభినందించారు. జిల్లాలో ఒకే పాఠశాల నుండి ఇద్దరికీ త్రిబుల్ ఐటీ సీటు రావటం గర్వకారణం అని తెలిపారు. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో జిల్లా టాపర్ గా ప్రతిభ కనబరిచి, తాళ్లూరి రేఖ శ్రీ, కె.నరేంద్ర విద్యార్థులు త్రిబుల్ ఐటీ బాసరలో సీట్లు సాధించడం అభినందనీయమని తెలిపారు. లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని, పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనపరచడానికి కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో పాఠశాల విద్యా సంబంధమైన విజయాలను సాధించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు లింగయ్య, శ్రీనివాస్ రెడ్డి, పాండురంగ చారి, ఖాజామియా, వేణు, దేవరాజ్, బ్రహ్మానందం, జానకిరామ్, బడుగుల సైదులు పాల్గొని విద్యార్థులను అభినందించినారు.

## అఖిలభారత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




హుజూర్ నగర్, గరిడేపల్లి జూలై 05 ( నినాదం న్యూస్) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య అఖిలభారత రైతుకూలీ సంఘం డివిజన్ అధ్యక్షుడు మేకల కనకారావు పిలుపునిచ్చారు.ఈ సార్వత్రిక సమ్మెలో అఖిలభారత రైతుకులిసంఘం తో పాటు ఇతర ప్రజా సంఘాలు కూడా క్రియాశీలకంగా పాల్గొంటున్నాయి రైతులు పండించిన పంటలకు ప్రకటించిన మద్దతు ధరకు చట్ట భద్ధత లేకపోవడంతో ఎకరానికి కనీసం పదిహేను వేల రూపాయలు నష్టపోతున్నారు అని అన్నారు.అలాగే స్వామినాథన్ చేసిన సిఫార్సు %జ%2o50 శాతం మద్దతు ధర ప్రకటించి చట్ట భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. త్వరలోనే కరెంటును ప్రైవేటీకరణ చేసే బిల్లు రాబోతుంది, అలాగే దేశంలో ఉన్నటువంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి రవాణా, ఉక్కు, విద్య, ఆరోగ్య తదితర సంస్థలన్నీ ప్రైవేటు కని చేపడుతున్నది. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులన్నీ 4 కోడులుగా మార్చడంతో సంఘాలు తమ నిరసనలు తెలిపే హక్కులను కోల్పోతున్నవి కావున వీటన్నింటికీ వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు కర్షకులు మేధావులు సానుభూతిపరులు విధిగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు కూలి సంఘం సీనియర్ నాయకులు మాచిట్టి అంజయ్య, చనగాని పెద్ద సాంబయ్య, చామకూరి వెంకటయ్య, కారింగుల బ్రహ్మయ్య, వల్లపు దాసు వెంకటయ్య, రాములు, రమేష్, అంబటి వెంకట నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెడ్ డే వేడుకలు



చింతపల్లి, జూలై 5( నినాదం న్యూస్) బలము, శక్తి, సంకల్పానికి ప్రతీకగా నిలిచిన ఎరుపు రంగు దినోత్సవ వేడుకలను మండలంలోని గడియ గౌరారం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గడియ గౌరారం గ్రామంలోని మొదటి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు జి. వెంకటమ్మ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని చిన్నారులకు ఎరుపు రంగు దుస్తులతో పాటు చేతులకు కూడా ఎరుపు రంగు పూసి, ఎరుపు రంగు తో ఉన్న వివిధ రకాల బొమ్మలను ప్రదర్శిస్తూ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు జి. వెంకటమ్మ ఎరుపు రంగు యొక్క ప్రాధాన్య తను సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారుల తల్లులు కూడా ఎరుపు రంగు దుస్తులు ధరించి రావడం విశేషం. ఈ కార్యక్రమంలో హెల్పర్ప్రసన్న, పూజ, నాగమ్మ, శివలీల, అఖిల, మమత, జ్యోతి, ఎం. శివలీల తదితరులు పాల్గొన్నారు.

## సమరభేరి సభతో సామాజిక న్యాయం

- సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఇంటికి అందాలి
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి, జులై 5 (నినాదం న్యూస్) సమరభేరి సభతో అందరికీ సామాజిక న్యాయం చేకూరుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఇంటికి అందించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక న్యాయ సమరభేరి సభతో కాంగ్రెస్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రస్తుతం తెలంగాణలో 119 ఎమ్మెల్యే స్థానాలు ఉన్నాయని, అవి నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 153 కాబోతున్నాయని, కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పనిచేసే కార్యకర్తలకు రాబోయే కాలంలో మంచి రోజులు ఉంటాయని చెప్పారు. నామినేటెడ్ పదవుల బర్తీ వెంటనే చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇప్పటికే రాష్ట్ర అధినాయకత్వానికి సూచించడం జరిగిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను పెంచే విధంగా పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులకు ఎంపిక చేయనుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఖాతాలో కేవలం 9 రోజుల్లో రూ.9000 కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా అన్నదాతల ఖాతాలో జమ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ గొప్ప విజయాన్ని రైతులకు, ప్రజలకు కార్యకర్తలు వివరించాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్తు, ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పెంపు, నూతన రేషన్ కార్డుల మంజూరు, పాత రేషన్ కార్డులలో సభ్యుల చేరికల వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి పథకాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, సీఎం సహాయ నిధి వల్ల పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు రూ.500 బోనస్ వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. వరి ధాన్యం సేకరించిన వెంటనే రైతుల ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కార్యకర్తలతో కలిసి సామాజిక న్యాయ సభకు వెళ్లడం ఎంతో సంతోషాన్నిచ్చిందని, కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా తాను ముందుండి పనిచేస్తానని, నియోజకవర్గ ప్రజలకు ఇంటి పెద్ద కొడుకుగా.. అన్నగా.. తమ్ముడిగా.. పనిచేసి పెడతానని ఆయన అన్నారు

## రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు శీతల భవాని పండుగ జరుపుకోవాలి

### -గూగులోతు అంజి నాయక్



హుజూర్ నగర్, గరిడే పల్లి జూలై 05 ( నినాదం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని గిరిజన తండాలలో సీత్ల భవాని చాందిని రాత్ ఈనెల 8వ తారీకున మంగళవారం నాడు అన్ని గిరిజన తండా లలో శీతల భవాని గొడ్ల దాటుడు పండుగను జరుపుకోవాలని గిరిజన శక్తి హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు గుగులోతు అంజి నాయక్ శనివారం నాడు గరిడేపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ లంబాడిలు మొదటిగా జరుపుకునే పండుగ శీతల భవాని పండుగను ఏడుగురు అమ్మవార్లతో శీతల మాత ఆధ్వర్యంలో కొలువుదిరినగా పేర్కొంటారు. పంట పైర్లు బాగుండాలని గో సంపద బాగుండాలని తండాలలో యువతి యువకులకు పెళ్లిళ్లు మంచిగా జరగాలని ఎలాంటి అంటూ రోగాలు దారి చేరకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆషాడ మాసం శుక్లపక్ష మొదటి మంగళవారం కానీ రెండో మంగళవారం కానీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న లంబాడీల శీతల భవాని పండుగను లంబాడిల ఆరాధ్య దైవమైన మహంకాళి కాళీకా మాత యాడి, తోల్జయాడి మేరమా యాడి జగదంబ మాత ఏడుగురు అమ్మ వాళ్లను కొలిచే పండుగ శీతల భవాని పండుగను రాష్ట్రంలో ప్రతి తండా నాయకులు జాతి పెద్దలు కుల పెద్దలు ప్రతి ఒక్కరూ ఏకమై పండుగను గిరిజనులు తండాలల్లో విజయవంతం చేయాలని వారు అన్నారు అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల రైతులను ఒకేరోజు జరుపుకుని గిరిజన జాతి ఐక్యత చాటాలని గిరిజనులను ఏకతాటిపై ఉన్నారని నిరూపించుకోవాలని వారు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ రోజు సెలవు దినంగా ప్రకటించాలని ప్రత్యేకంగా కోరారు.

# విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో రోబోటిక్, ఏఐ ల్యాబ్ ప్రారంభం**

**కుత్బుల్లాపూర్, జులై 5 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 126 – జగద్గిరిగుట్ట డివిజన్ భగత్ సింగ్ మార్గ్ లో గల చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన రోబోటిక్ ల్యాబ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏ.ఐ.)తరగతి గదులను బిఆర్ఎస్ విప్,కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం ను పంది పుచ్చుకుంటూ అభివృద్ధి సాధించాలన్నారు. శాస్త్ర సాంకేతిక అభివృద్ధి సాధిస్తున్న నేటి విద్యావిధానంలో వస్తున్న మార్పులక నుగుణంగా రోబోటిక్ విద్య విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. విద్యా వ్యవస్థలో రోజురోజుకు పెరుగుతున్న మార్పులకు అనుగుణంగా సాధారణ విద్యతోపాటు, సాంకేతిక విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముందుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చైతన్య పాఠశాలలో రోబోటిక్, ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేయడం పట్ల పాఠశాల యాజమాన్యానికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.రోబోటిక్ ద్వారా సులభతరంగా పాఠ్యాంశాలు విద్యార్థులు అర్థం





చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా విద్యాధికారిణి ఐ.విజయకుమారి, కార్పొరేటర్ జగన్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు, చైతన్య విద్యాసంస్థల చైర్మన్, కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి, ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జె.నాగరాజు, కోశాధికారి పరుశు రాం గౌడ్, వివిధ ట్రస్మా కె. శ్రీనివాస్ చారి, నర్సిరెడ్డి, శ్రీకాంత్, సుశీల్ కుమార్, కాశిరెడ్డి, సుబ్రహ్మణ్యం, షోయబ్, అంజన్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, ధన్ సాగర్ తో పాటు వివిధ పాటల కరస్పాండెంట్ లు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## త్యాగాలకు ప్రతీక మొహర్రం : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**నాచారం, జులై 5 (నినాదం న్యూస్) :** మొహర్రం సందర్భంగా కర్బాలా యుద్ధంలో ప్రాణ త్యాగాలు చేసిన వారిని తలచుకుందాం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ చాంద్ పాష దర్గాలో జరిగిన మొహర్రం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వారి త్యాగ నిరతిని కొనియాడారు. మొహర్రం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్, గుండు రమేష్ గౌడ్, ఆశు భాయ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

### 9న జరిగే అఖిల భారత సార్వత్రిక సమ్మెను

# జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దత్తునాయక్




**మహేశ్వరం, జులై 5 (నినాదం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఏఐటియుసి ఐఎన్టియుసి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి పి. దేవేంద్ర గౌడ్ అధ్యక్షత వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి దత్తు నాయక్, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు శివ వారు హాజరై మాట్లాడుతూ జులై 9న జరిగే అఖిల భారత సార్వత్రిక సమ్మెను కార్మికులు, ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ తెచ్చి కార్మిక హక్కులను హరిస్తోంది. నాలుగు లేబర్ కోడ్ ల ను వెంటనే రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను పునర్దించాలని డిమాండ్ చేశారు. సార్వత్రిక సార్వత్రిక సమ్మెలో యావత్ కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక లోకానికి ఆయన పిలుపునిచ్చారు. తుక్కుగూడ మంకల్ రావిరాల ఆదిభట్ల మహేశ్వరం కందుకూరు ఈ ప్రాంతాలలో వేలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తితే చూపించుకోవడానికి హాస్పటల్ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే ఈఎస్ఐ హాస్పిటల్లో నియమించాలని వారు డిమాండ్ చేశారు తాత్కాలికంగా తుక్కుగూడ కేంద్రంలో ఈఎస్ఐ డిస్పెన్సర్ సెంటర్ నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మహేశ్వర మండల అధ్యక్ష కార్యదర్శులు పి దేవేంద్ర గౌడ్ కొమ్మ గళ్ళ రాజు ఎం యాదగిరి శివ రమేష్ జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య కార్మికులకు

# సేఫ్టీ కిట్ల పంపిణీ

**నాచారం, జులై 5 (నినాదం న్యూస్) :** ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా వీధులు శుభ్రం చేసే పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి సూచించారు. మల్లాపూర్ వార్డు కార్యాలయంలో ఆరోగ్య సంరక్షణ కోసం జిహెచ్ఎంసి అందజేసిన రక్షణ కిట్లను కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పారిశుద్ధ కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఎల్ లు, మల్లాపూర్ డివిజన్ పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



### డబుల్ బెడ్ రూమ్ నివాసితుల

# మౌలిక వసతులపై దృష్టి సారించాలి

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్, జులై 5 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతుల అభివృద్ధిపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హౌసింగ్ కార్పొరేషన్, మున్సిపల్ శాఖతోపాటు వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల వద్ద తాగు నీటి సౌకర్యం, సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, లిఫ్ట్ ల నిర్వహణతో పాటు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యుత్ మీటర్లను జిహెచ్ఎంసి పేరు మీద కాకుండా లబ్ధిదారుల పేరుకు మార్చి బిల్లును ఇవ్వాలి.పారిశుద్ధ నిర్వాహణలో భాగంగా చెత్త సేకరణను చేపట్టి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశుభ్రంగా ఉంచాలి.ఎమర్జెన్సీ సమయంలో అందరికీ ఉపయోగపడే విధంగా ఆరోగ్య కేంద్రంతో పాటు మహిళ, శిశు, గర్భిణీ స్త్రీలకు ఉపయోగపడే అంగన్వాడి సెంటర్లను ఏర్పాటు



చేయాలి. దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయడంతో పాటు ఇతర మౌలిక వసతులను కల్పించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమీషనర్లు సాబేర్ అలీ, వెంకటేష్ నాయక్, హౌసింగ్ కార్పొరేషన్ ఈఈ రవీందర్, నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ ప్రజాప్రతినిధులు బాలాజీ నాయక్, జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్, సునీల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాధితులపై చర్యలు తప్పవు

- మేడ్చల్ జిల్లా అటవీ అధికారి రేణుక

**కాప్రా, జులై 5 (నినాదం న్యూస్):** జీవరాశులకు ఆవాసంగా ఉన్న వంద ఏళ్ళ నాటి పురాతనమైన మర్రి మహా వృక్షం చెట్టును నరికేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని మేడ్చల్ జిల్లా అటవీ అధికారి రేణుక స్పష్టం చేశారు. కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ పరిధిలోని శివ సాయి నగర్ లో నరికివేతకు గురైన ఏళ్ల కాలం నాటి మర్రి మహావృక్షాన్ని శనివారం జిల్లా అటవీ డిప్యూటీ రేంజర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా అటవీ అధికారి రేణుక సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహా మర్రి వృక్షం నరికివేతతో పక్షులు చనిపోయిన విషయాన్ని గుర్తించామన్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు పంచనామా నిర్వహించి సంతకాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, శివ సాయి నగర్



సంక్షేమ సంఘం ప్రతినిధులు కొండగళ్ల అశోక్ బింగి బిక్షపతి గౌడ్, కందుల సత్యనారాయణ, షాబాద్ దామోదర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సరికొండ రమేష్, సత్యనారాయణ, గోపాలకృష్ణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రరావుకు కార్పొరేటర్ శుభాకాంక్షలు

**కుత్బుల్లాపూర్, జులై 5 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా ఎంపికైన ఎన్.రామచంద్ర రావు పార్టీ పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా



గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ బిజెపి నేత రావుల శేషగిరి ప్రత్యక్షంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగా చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం నందు అమ్మవారిని దర్శించుకొని, తదనంతరం అమరవీరుల స్థూపం దగ్గర అమరవీలకు నివాళులు అర్పించి నాంపల్లి బిజెపి పార్టీ ఆఫీస్ వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ ,శంకర్ ,శ్రీనివాస్, యువ నాయకులు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

- వికారాబాద్ ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు రాజుకుమార్ గౌడ్



**కొడంగల్, జులై, 05 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కొడంగల్ నియోజకవర్గం లో ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజుకుమార్ గౌడ్ మాట్లడుతూ,రాష్ట్రంలో విద్యార్థులు, ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్స్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా జులై 5 నుండి 7 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు ఎస్ ఎఫ్ ఐ పిలుపు నిచ్చిందనీ, విద్యార్థులు భాగస్వాములై ఆందోళన లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో రాజు, నరేష్ నవీన్. తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ పడాల యాదమ్మ మృతి బాధాకరం

- సంతాపం తెలిపిన వివిధ పార్టీల నాయకులు

**చేవెళ్ల, జులై 5(నినాదంన్యూస్):** కాంగ్రెస్ పార్టీ మాజీ డిసిసి అధ్యక్షుడు పడాల వెంకట్ స్వామి సతీమణి మాజీ జడ్పీటీసీ సభ్యులు, మాజీ ఎంపిపి పడాల యాదమ్మ వెంకట్ స్వామి శుక్రవారం రాత్రి మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీం భరత్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డిలు సొంత గ్రామమైన ముడిమ్యాల్లో తన నివాసంలో యాదమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంకట్ స్వామి కుటుంబనికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. యాదమ్మ చేవెళ్ల మండలానికి ఎన్నో సేవాలు చేసిందని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూన్నమని తెలిపారు.



దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతు




**కుత్బుల్లాపూర్, జులై 5 (నినాదం న్యూస్):** జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు భారతప్రజాతంత్ర యువజన సమాఖ్య, డివైఎఫ్ఐ, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా కుత్బుల్లాపూర్ మండల కమిటీలు సమ్మెకు పూర్తిగా మద్దతు ప్రకటిస్తు షాపూర్ నగర్ కార్యాలయంలో సమ్మె పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పసుల అంజయ్య, కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఆది నాగరాజు, ఐద్వా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షురాలు రావుల స్వాతి మాట్లాడుతూ యువతీ యువకులు, మహిళలు, నిరుద్యోగులు అందరూ సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, పెట్టుబడిదారీ ప్రయోజనాల కోసం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని జులై 9న సార్వత్రిక సమ్మెను మన ప్రాంతంలో కూడా జయప్రదం చేయాలని తెలిపారు. కార్మికులకు కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని, 8 గంటల పని విధానం ఉండాలని, అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్మిక వర్గం పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాల రద్దు వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల డివైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి ఎండి భాష యువజన సంఘం నాయకులు సాయికుమార్ బీరయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్మీ ఉన్నతాధికారులను కలిసిన ఎమ్మెల్యే



**అల్వాల్, జులై 5(నినాదం న్యూస్):** తెలంగాణ ఆంధ్రప్రదేశ్ సబ్ ఏరియా హెడ్ క్వార్టర్ బొల్లారంలో కంటోన్మెంట్ బోర్డు ప్రెసిడెంట్ రాజీవ్, కర్నల్ క్యా వినయ్ కుమార్, కమాండింగ్ జి . ఎస్.సురేష్ లను మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఏవోసిపరిధిలో అదనపు రోడ్ల నిర్మాణానికి త్వరితగతన చర్యలు తీసుకోవాలని,రైల్వే బ్రిడ్జిల నిర్మాణానికి సహకరించాలని వినతిపత్రాలు అందజేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందుకుగాను ఉన్నతాధికారులు సానుకూలంగా అందించినట్లు ఆయన తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో రైల్వే అధికారులు సీనియర్ సెక్షన్ ఇంజనీర్ జగదీష్ బాబు , మితానియల్, బి ఆర్ ఎస్ నాయకులు అరుణ్ రావు పాల్గొన్నారు.

### టీవీఆర్ మోడల్ హైస్కూల్లో

# ఘనంగా క్రమశిక్షణ మండలి కార్యక్రమం






**కుత్బుల్లాపూర్, జులై 5 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలో టివిఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో క్రమశిక్షణ మండలి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. టీవీఆర్ మోడల్ హై స్కూల్ ప్రిన్సిపల్ ఎం. జయరాజ్ ఆధ్వర్యంలో పాఠశాల క్యాబినెట్ ఏర్పాటు కోసం విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించి ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో హెడ్ బాయ్ గా గోవింద నందన్, హెడ్ గర్ల్ గా తనుశ్రీ , సి సి ఏ గా వైష్ణవి, సంచిత్ వాంకడే , స్పోర్ట్స్ కెప్టెన్ గా రష్మీ దశ, జితేందర్ వర్మ లను స్టూడెంట్ క్యాబినెట్ లీడర్స్ గా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమానికి లెఫ్టినెంట్ కల్నల్ పీయూష్ షా ముఖ్యఅతిథిగా హాజరై వారి చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు బి బ్యాడ్జెస్, స్లాషేస్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు ఏర్పరచుకొని క్రమశిక్షణ, పట్టుదల, జిజ్ఞాస వంటి అలవాట్లను అలవర్చుకొని గొప్ప విద్యార్థులుగా రాణించాలని సూచించారు. సమయం ఎంతో విలువైనదని, సమయం వృధా చేయకుండా తరగతి గదిలో విద్యను అభ్యసించి ఇటువంటి కార్యక్రమాలకు పాఠశాల గొప్ప వేదికగా భావిస్తూ జీవిత భవితవ్య పునాదులు పాఠశాల నుండి మొదలవుతాయని హితవు పలికారు. టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి లు విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అల్వాల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా ప్రశాంత్

**అల్వాల్, జులై 5 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (ఎస్‌హెచ్‌ఓ)గా ఏ. ప్రశాంత్ పదవి బాధ్యతలు తీసుకున్నాడు. ఇంతకుముందు ఉన్న రాహుల్ దేవ్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఏ ప్రశాంత్ ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు తీసుకున్నాడు.



## భర్త గొంతు నులిమి హత్య



**కుత్బుల్లాపూర్, జులై 5 (నినాదం న్యూస్):** మద్యం మత్తులో ఉన్న భర్తను భార్య గొంతు నులిమి హత్య చేసిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే మహబూబ్ నగర్ జిల్లా నారాయణపేట్, రామకృష్ణయ్యపల్లికి చెందిన అంజిలప్ప, రాధకు 2014 సంవత్సరంలో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ దంపతులు వలస కూలీలుగా జీవనోపాధి కొనసాగించేవారు. 2025 ఏప్రిల్ లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లిలోని కాంట్రాక్టర్ వెంకటయ్య ఆధ్వర్యంలో జరుగుతున్న వజ్ర ప్రతీక కన్స్ట్రక్షన్స్ లో కూలీలుగా పనిచేస్తూ ఉండేవారు. రాధ తరచుగా తన ప్రియుడితో ఫోన్లో మాట్లాడేది. జూన్ 22న అంజిలప్ప మద్యం సేవించి వచ్చాడు.అదే రోజు సాయంత్రం రాధ భర్త రాధపై దాడి చేశాడు. అనంతరం రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో భర్త మద్యం మత్తులో ఉండడంతో రాధ అతని ఛాతిపై కూర్చొని, గొంతు నులిమి హత్య చేసింది. హత్యను దాచేందుకు తన భర్త మితిమీరిన మద్యం సేవించడం వల్ల మరణించినట్లు స్థానికులను, కుటుంబ సభ్యులను నమ్మించి, మృతదేహాన్ని అంత్యక్రియల కోసం తన స్వగ్రామానికి తరలించింది. మృతుని శరీరంపై ఉన్న గాయాలను అతని సోదరుడు గుర్తించాడు. తమ సోదరుడు అంజిలప్ప మృతిపై అనుమానం ఏర్పడడంతో నారాయణపేట గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కృతుని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నారాయణపేట గ్రామీణ పోలీసులు అంజిలప్ప ఈ కేసును బాచుపల్లి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈ నెల 1న బాచుపల్లి పోలీసులు నిందితురాలిని అరెస్టు చేసి విచారించగా తన భర్త రోజూ మద్యం సేవించి హింసిస్తున్నాడనే హత్య చేసినట్లు ఒప్పుకున్నదని బాచుపల్లి పోలీసులు తెలిపారు. ఈమేరకు నిందితురాలిపై సెక్షన్ 103(1), 238 బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరినట్లు బాచుపల్లి పోలీసులు తెలిపారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలి

**నాచారం, జులై 5 (నినాదం న్యూస్) :** మీర్పేట్ – హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలో ఓల్డ్ మీర్పేట్, శాంతినగర్, అన్నపూర్ణ కాలనీలలో తాగునీటి సరఫరా సమస్య మరియు లో ప్రెషర్ విషయంపై కాలనీ వాసుల పిర్యాదు నిమిత్తం జలమండలి అధికారులతో సమావేశమైన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. మంచినీటి సరఫరా సమస్యపై



సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురాగా పరిష్కార దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం సతీష్, ఏజిఎం వేణుగోపాల్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## వంగరలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నియామకం

**భీమదేవరపల్లి, జులై 5 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో శనివారం రోజు ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఆదేశాల మేరకు నూతన కమిటీని హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో నియమించడం జరిగింది. అధ్యక్షులుగా గిన్నార కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా గజ్జల కుమారస్వామి ఉపాధ్యక్షుడిగా మాట్ల శ్రీనివాస్, మిడిదొడ్డి ప్రభాకర్ లు, కార్యదర్శిగా మెరుగు శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా గజ్జల చిన్న వెంకటస్వామి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ



సీనియర్ నాయకులు కండే రమేష్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్ గజ్జల సురేష్ చక్రపాణి, కడారి బాబు అంబాల రాజు అంబాల అనిల్, మిడిదొడ్డి తిరుపతి గజ్జల రమేష్ ఇల్లందుల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# 6 ఏళ్లలో రూ.20 వేల కోట్ల అభివృద్ధి

## కరీంనగర్ పార్లమెంట్ ను నెంబర్ వన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ప్రజల అభ్యున్నతి కోసం స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి పనిచేస్తున్నా
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**జమ్మికుంట, జులై 5 (నినాదం న్యూస్):** 6 ఏళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.20 వేల కోట్లకుపైగా నిధులను ఖర్చు చేసినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కేంద్ర మంత్రిగా మరిన్ని నిధులు తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దడమే లక్ష్యం పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల అభ్యున్నతి, సంక్షేమం కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా స్థానిక ఎమ్మె ల్యేలతో కలిసి పనిచేస్తున్నానని తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తో కలిసి జాతీయ ఉపాధి పథకం కింద వీణవంకలో రూ.78 లక్షల వ్యయంతో నిర్మించిన 18 అంతర్గత సీసీ రోడ్లను, జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి, ఇతర గ్రామాల్లో 78 లక్షల వ్యయంతో నిర్మించిన 13 అంతర్గత రోడ్లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం రోడ్లకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఉంటూ ఎక్కువ నిధులు కరీంనగర్ పార్లమెంట్ కు రోడ్ల కోసమే తీసుకొని వచ్చానని అన్నారు. అందులో సింహభాగం గ్రామీణ ఉపాధి హామీ, ప్రధానమంత్రి సడక్ యోజన, సీఆర్ఐఎఫ్ కార్యక్రమాల నిధులతోపాటు జాతీయ రహదారుల విస్తరణ కోసం అధిక నిధులు తెచ్చానని తెలిపారు. 5 ఏళ్లు ఎంపీగా ఉన్నప్పుడు రెండేళ్ల కాలాన్ని కరోనా కు పోగా ప్రజల కోసం మోదీ ఒప్పించి భారీ నిధులు తీసుకొని వచ్చానని వెల్లడించారు. మొదటిసారి ఎంపీ అయినప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించడంతో రాష్ట్రమంతా తిరిగాల్సి వచ్చింది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధిలో నెంబర్ 1గా తీర్చిదిద్దడమే లక్ష్యంతో పనిచేస్తున్నానని, సి ఆర్ ఐ ఎఫ్ ఎఫ్ కింద 291 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 1341 కిలోమీటర్ల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్లను నిర్మించమన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత ఆర్థిక సంవత్సరంలో పార్లమెంట్ నియోజకవర్గంలో 31 కోట్ల 13 లక్షల రూపాయలు ఖర్చు చేసి రోడ్లను వేశామన్నారు. మొత్తంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఇప్పటి వరకు దాదాపు 650 కోట్ల రూపాయల నిధులను మన పార్లమెంట్ పరిధిలో ఖర్చు చేసినట్లు వెల్లడించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ రహదారుల నిర్మాణం కోసం దాదాపు 5 వేల కోట్లకుపైగా ఖర్చు చేసినట్లు తెలిపారు.కొద్ది రోజుల్లోనే కరీంనగర్– జగిత్యాల రోడ్డ నిర్మాణ పనులను చేపట్టబోతున్నామని, టెండర్ల ప్రక్రియ కూడా త్వరలోనే మొదలు కాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి



రమేష్ అర్ధిదారుల సంఘం నాయకుడు ఎర్రబెల్లి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ సరిగోమ్ముల పావని వెంకటేష్ వీణవంక మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి మాజీ పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, తో పాటు నాయకులు పలువురు టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## జెట్ స్కి బోట్ల తరలింపును అడ్డుకున్న బిఆర్ఎస్



**కరీంనగర్, జులై 5(నినాదం న్యూస్):** కరీంనగర్ లోగల లోయర్ మానేరు నదిలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి రాష్ట్ర మంత్రి ప్రస్తుత శాసనసభ్యులు గంగుల కమలాకర్ నేతృత్వంలో.. నగరపాలక సంస్థకు కేటాయించిన సీఎం అస్సూర్యెన్స్ నిధుల ద్వారా కొనుగోలు చేసిన జెట్ స్కి స్కూటర్ ను నేడు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు తరలిస్తున్న విషయాన్ని తెలుసుకొని.. బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో.. లేక్ పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. కరీంనగర్ నగర ప్రజల డబ్బులతో కొనుగోలు చేసిన స్కూటర్ ను వెంటనే తిరిగి తీసుకురావాలంటూ నినాదాలు చేశారు. జై కేసీఆర్ జై గంగుల జై వినోద్ అంటూ నినాధాలు చేశారు. ధర్నా విషయం తెలుసుకున్న పర్యాటకశాఖ అధికారులు తిరిగి జెట్ కి స్కూటర్ను మానేరు నదిలో యధాస్థానానికి చేర్చారు.ఈ సందర్భంగా నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్ కరీంనగర్ పై ప్రత్యేక దృష్టితో కరీంనగర్ పట్టణాన్ని అభివృద్ధి లో హైదరాబాద్ తర్వాత రెండో స్థానంగా ఉంచేందుకు వందల కోట్ల రూపాయలను తీసుకువచ్చి అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అందులోనే భాగంగా 24 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యం గల లోయర్ మానేరు నదియందు పర్యాటక రంగంగా అభివృద్ధి చేసెందుకు మానేరు నదిలో రెండు జెట్స్ కి స్కూటర్లను, స్పూకఈజ్ బోట్ ను కొనుగోలు చేసి. కాలేశ్వరం జలాలతో మానేరు నదిలో ఎప్పుడూ 20 టీఎంసీలు తగ్గకుండా నీరు నిల్వ ఉంచి.. పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉండేందుకు బోట్లను నడిపిన విషయాన్ని గుర్తు చేశారు. ఒకప్పుడు మానేరు నది వద్ద పర్యాటకులతో కలకలలాడేదని.. ఇటు మానేరు నది తో పాటు దక్షిణ భారతదేశంలోనే కరీంనగర్ నగరం ఒక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో మానేరు రివర్ ఫ్రంట్ లాంటి ఒక గొప్ప ప్రాజెక్టును అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ను ఒప్పించి కరీంనగర్ కు తీసుకువచ్చిన ఘనత మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్ కే దక్కుతుందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడదిన్నరకాలంలో కలకలాడిన మానేరు నది వెలవెలబోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓవైపు మానే రివర్ ఫ్రంట్ పనులు ఆపేశారని.. ఎల్ఎండిలో నీటి నిలువ డెడ్ స్టోరేజ్ కి పడిపోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇటు ఎల్ఎండిలో నీళ్లు నింపడంతో పాటు.. పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దాంతోపాటు రివర్ ఫ్రంట్ పనులు కూడా పూర్తి చేయాలన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం కరీంనగర్ ప్రజలకు సంబంధించిన ఏ ఆస్తిని తరలించాలని చూసిన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అడ్డుకుంటుందని హెచ్చరించారు. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని నీటితో సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు కేసీఆర్ అని.. ఆయన బాటలోనే నడుస్తూ కరీంనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడు గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్లో గంగుల కమలాకర్ చేసిన అభివృద్ధిని గంగుల కమలాకర్ పేరును కనుమరుగు చేసే దిశగా కాంగ్రెస్ నాయకులు కుట్ర పన్నుతున్నారని అందులో భాగంగానే నేడు దొంగతనంగా ఎల్ఎండి లో ఉన్నటువంటి స్కూటర్ను హైదరాబాద్కు తరలించే ప్రక్రియ చేపట్టారని విమర్శించారు. గంగుల కమలాకర్ చేసిన అభివృద్ధిని కానీ.. వారి ఆనవాళ్లను కానీ తుడిచేస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదని కరీంనగర్ ప్రజల డబ్బులు ద్వారా కొనుగోలు చేసిన జెట్ కి స్కూటర్ను తిరిగి తెప్పించడమే ఇందుకు నిదర్శనం అన్నారు. కరీంనగర్ ప్రజల ఆస్థి కాపాడుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ తో పాటు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు దిండిగాల మహేష్,ఏవి రమణ, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, మైనార్టీ శాఖ అధ్యక్షులు మీర్ షౌకత్ ఆలీ, ప్రధాన కార్యదర్శి వాజిద్ హుస్సేన్,పార్టీ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్,ఆరే రవి, జల్లోజి శ్రీనివాస్, నారదాసు వసంతరావు, నదీమ్, ఒద్నాల రాజు, పటేల్ సుధీర్ రెడ్డి,కొత్త అనిల్ కుమార్, బి ఆర్ ఎస్ వి నాయకులు చుక్క శ్రీనివాస్, నరేష్ రెడ్డి, నాయకులు ధీరజ్, ఉమాశంకర్, పలువురు బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమం

**కరీంనగర్, జులై 5(నినాదం న్యూస్):** స్థానిక వావిలాలపల్లిలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఈరోజు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులతో కలిసి పాఠశాల ప్రిన్సిపల్ తిరుమల్ పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ, ప్రతి ఒక్కరూ సంవత్సరానికి కనీసం రెండు మొక్కలను నాటాలని అంతే కాకుండా దాన్ని ఎదిగేలాగా చూసుకోవడం వారి బాధ్యతని చెప్పారు మొక్కలు నాటడం వలన మనము పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు భవిష్యత్ తరాల వారికి ఈ చెట్లు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం రాజు, కోఆర్డినేటర్లు ప్రవీణ్, మమత, సరిత, డీన్ శ్రవణ్, ఇంచార్జ్ నవ్య, శ్రీజ, పాఠశాల ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ : యువకుడు మృతి

**జమ్మికుంట, జులై 5 (నినాదం న్యూస్)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి చివరన రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనగా ఓ యువకుడు మృతి చెందాడు. మృతుడి తల్లి సమ్మక్క తెలిపిన వివరాల ప్రకారం భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెంకట్రావు పల్లి గ్రామానికి చెందిన జోడు కుమార్(27) అనే యువకుడు పట్టణంలోని తమ బంధువుల ఇంటిలో శుభకార్యం ఉండగా అక్కడికి వెళ్ళాడు. అనంతరం తిరిగి తన ద్విచక్ర వాహనంపై జమ్మికుంట లోని కొత్తపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి చివరికి వచ్చేసరికి ఎదురుగా అతివేగంగా ద్విచక్ర వాహనంపై వస్తున్న రామన్నపల్లి కి చెందిన పూరెల్ల మధుకర్ తన ద్విచక్ర వాహనంతో ఢీకొనడంతో కుమార్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడని మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.



## క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడమే మా లక్ష్యం

- మీ సహకారంతోనే న్యూ మిలీనియం విద్యాసంస్థలకు గుర్తింపు
- మిలీనియం స్కూల్స్ విద్యాసంస్థల చైర్మన్ ఎం తిరుపతిరెడ్డి
- ఘనంగా పేరెంట్స్ ఓరియంటేషన్ డే వేడుకలు




**జమ్మికుంట, జూలై 5 (నినాదం న్యూస్):** న్యూ మిలీనియం విద్యాసంస్థల ఆధ్వర్యంలో పేరెంట్స్ ఓరియంటేషన్ డేను విద్యా సంస్థల చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై, పాఠశాల విద్యా విధానం, పిల్లల అభివృద్ధి మార్గదర్శకాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. వారి ఉత్సాహం, భాగస్వామ్యం పాఠశాల అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తోందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా న్యూ మిలీనియం స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు వరుణ్ రెడ్డి, విశ్వనాథరెడ్డి లు మాట్లాడుతూ"తల్లిదండ్రుల సహకారం వల్లే విద్యార్థుల ప్రగతి వేగవంతం అవుతుంద ని అన్నారు. ఈ కార్యక్రమానికి వారు పెద్దఎత్తున హాజరైనందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాం" అన్నారు. "మన పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి నడవాలని విద్యార్థుల భవిష్యత్తు కొరకు టీచర్లు ఎంత కష్టపడతారో పిల్లల భవిష్యత్తు కోసం వారి తల్లిదండ్రులు కూడా అంతే కష్టపడాలని పిల్లల భవిష్యత్తు కోసం తల్లి దండ్రులు ఇంటి వద్ద సమయం కేటాయించి వారికి చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఎదుగుదలకు ఇది మంచి మౌలిక స్థంభం" అని తెలిపారు. అనంతరం విద్యా సంస్థల చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ "ఓరియంటేషన్ కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రులకు స్పష్టత పెరుగుతుందని ఇది పిల్లలపై వారి దృష్టిని మరింత మెరుగుపరుస్తుంది"అని అన్నారు.తల్లి దండ్రులు కార్యక్రమం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యా ప్రమాణాలు, పాఠశాల నిబద్ధత పై విశ్వాసం కలిగి ఉన్నామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వామ్యం అయిన టీచర్లు, సిబ్బంది తల్లిదండ్రులకు న్యూ మిలీనియం విద్యా సంస్థ లు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## రైస్ మిల్లుల నుండి వచ్చే కాలుష్యాన్ని నియంత్రించండి

### తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు



**జమ్మికుంట, జులై 5 (నినాదం న్యూస్)** జమ్మికుంట నుండి కోరపల్లి గ్రామానికి వెళ్లే రహదారి లో సైదాబాద్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న శ్రీదేవి కనకదుర్గ తిరుమల రైస్ మిల్లుల నుండి వచ్చే కాలుష్యాన్ని దస్తును భరించలేకపోతున్నామని వెంటనే ఆ మిల్లులపై చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్ ఎమ్మార్వో కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రతినిత్యం ఈ రహదారి గుండా ప్రయాణం చేయడం గగనంగా మారిందని ఈ ప్రాంతంలో ఉన్న రైస్ మిల్లుల నుండి వచ్చే కాలుష్యం ద్వారా ఊపిరితిత్తుల సమస్యలు ఏర్పడుతున్నాయని వాహనదారులకు కండ్లల్లో ఉనక పడడం వల్ల తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే ఈ మిల్లు నుండి వెలుపడే కాలుష్యాన్ని నియంత్రించాల్సిన అవసరం అధికారులపై ఉందని దీనిపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగర్ల మహేష్ ముస్కే శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగిరెడ్డి రాధమ్మ ఆత్మ శైవాత్మకం చెందాలి

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**జమ్మికుంట, జూలై 5 (నినాదం న్యూస్)** సింగిరెడ్డి రాధమ్మ మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని ఆమె పవిత్ర ఆత్మ శైవైక్యం చెందాలని ఆమె చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. ఇల్లంతకుంట మండల మాజీ బిజెపి అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ మండలంలోని భోగంపాడు గ్రామంలో వేల వారి నివాసానికి చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సంజయ్ మాట్లాడుతూ రాధమ్మ మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని వారి కుటుంబానికి అండగా బిజెపి పార్టీ ఉంటుందని వారికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానని సంజయ్ తెలిపారు. తరువాత సింగిరెడ్డి తిరుపతి రెడ్డిని ఓదార్చుతూ ఆమె మృతికి గల కారణాలను తెలుసుకొని ధైర్యంగా ఉండమని ఆయనను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి ఇల్లంతకుంట మండల బిజెపి అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి నాయకులు మట్టా పవన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన గిరివేన స్పందన




**జమ్మికుంట, జూలై 5 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన గిరివేని స్పందన ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించింది. గ్రామీణ ప్రాంతమైన కోరపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద కుటుంబానికి చెందిన స్పందన పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించడంతో పాటు ఇటీవల నిర్వహించిన కపిల్ వారధి లో మొదటి స్థానాన్ని సంపాదించుకుంది. ప్రభుత్వ పాఠశాలలో చదివి బాసరలోని ట్రిబుల్ ఐటీ లో మంచి ర్యాంక్ సాధించి సీటు సాధించడం వల్ల పాఠశాలకు గర్వకారణంగా ఉందని ప్రధానోపాధ్యాయుడు సమ్మయ్య పేర్కొన్నారు. విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని మంచి స్థాయిలో ఉండాలని వారు కోరారు.

## ఓటర్ నమోదును సమర్థవంతంగా నిర్వహించాలి

### బిఎల్ఓ సూపర్వైజర్ల శిక్షణ కార్యక్రమంలో ఆర్డిఓ ఎస్ రమేష్ బాబు



**జమ్మికుంట, జూలై 5 (నినాదం న్యూస్):** బూత్ స్థాయి అధికారులు ఓటర్లు నమోదు ను సమర్థవంతంగా నిర్వహించాలని హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్ రమేష్ బాబు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట రైతు వేదిక లో ఏర్పాటుచేసిన బిఎల్ఓ సూపర్వైజర్ల శిక్షణ కార్యక్రమంలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఓటరు నమోదు చేర్పులు మార్పులపై బూత్ స్థాయి అధికారులకు ఒకరోజు శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్ నమోదు కు అర్హులైన వారిని నమోదు చేయాలని మరణించిన వారిని ఓటర్ జాబితా నుండి తొలగించాలని ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారికి నమోదు చేయాలని సూచిం చారు. దీనిపై బూత్ స్థాయి అధికారులకు ఇబ్బందులు ఎదురైతే సూపర్వైజర్ల సలహా లు తీసుకోవాలని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి నాయబ్ తహసిల్దార్ శ్రీని వాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ శంకర్ తోపాటు పలువురు రెవెన్యూ సిబ్బంది బిఎల్వోలు పాల్గొన్నారు.




## వైభవ గీతం పోస్టర్ ను ఆవిష్కరించిన కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్, జులై 5(నినాదం న్యూస్):** సినీ గేయ రచయిత గుండేటి రమేష్ రచన, గానం, దర్శకత్వం లో రూపుదిద్దుకోనున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా వైభవ గీతం పోస్టర్ ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శనివారం రోజున కరీంనగర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శకులు గుండేటి రమేష్ మాట్లాడుతూ, ఈనెల 19 నుండి ఉమ్మడి కరీంనగర్ వైభవ షూటింగ్ ప్రారంభమవుతుందని, ఆగస్టు 2న గుండేటి మ్యూజిక్, మూవీస్ ద్వారా ఆల్బమ్ రిలీజ్ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల సమితి బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, మాజీ కార్పొరేటర్ బండరమణ రెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పారమిత స్కూల్ లో ఎన్నికల కార్యక్రమం

**కరీంనగర్, జులై 5(నినాదం న్యూస్):** స్థానిక కొత్తపల్లి మండలం,పద్మనగర్ పారమిత హెరిటేజ్ సి.బి.యస్.సి. పాఠశాలలో విద్యార్థి నాయకులను ఎన్నుకోవడానికి ఎన్నికలను నిర్వహించారు. దానిలో భాగంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా రంగానికి, క్రమశిక్షణ రంగానికి సాంస్కృతిక రంగానికి లీడర్లను ఇ-బ్యాలెట్ విధానంలో ఓటుహక్కును వినియోగించుకొని ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమలో విద్యార్థులే బూత్ అధికారులుగా, ఎలక్షన్ అధికారులుగా ప్రిసైడింగ్ అధికారిగా విద్యార్థులు విధులను నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ ఆసక్తిగా వారి ఓటు హక్కును వినియోగించు కున్నారు. పాఠశాల అధినేత డా. ఇ. ప్రసాద్ రావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొని ఓటు హక్కు వినియోగించుకుని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యా యులను విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే సమాజంలో ఓటుకు ఉన్న ప్రాధాన్యత ను మరియు విలువను తెలుపుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని భవిష్యత్తు లో ఈ విద్యార్థులే రాష్ట్ర, దేశ రాజకీయాలలో కీలక బాధ్యతలు నిర్వహించినా ఆశ్చర్య పోనవసరం లేదని అన్నారు. విద్యార్థుల నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే దిశగా ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే దిశగా ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, టి.యస్.వి. రమణ, వినోద్ ,హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**మల్యాల ,జులై 5 (నినాదం న్యూస్):** స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు శనివారం మండలంలోని 35 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మంజూరైన రూ 7 లక్షల 18వేల విలువ గల చెక్కులను నాయకులు మల్యాల రైతు వేదిక వద్ద అందించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద్ రెడ్డి, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, శనిగారపు తిరుపతి ,వెల్మ లక్ష్మారెడ్డి, ఇట్టి రెడ్డి అంజిరెడ్డి ,బండి రవి, కోరే గంగయ్య, గుర్రం వెంకన్న, మరాటి బుచ్చిరెడ్డి ,మల్లయ్య ,ఎండి ఇమామ్, బి వి రమణ, శంకర్ గౌడ్, విజయ్, కరుణాకర్ఉ న్నారు.



## హరిహరాదుల వేడుకకు

# వేళాయేరా



### పుణ్యస్నానాలతో పుణ్యఫలమనే ఆచారం
### తొలి ఏకాదశికి ఉపవాసాలే ప్రత్యేకత
### హిందువులకు తొలి పండుగగా గుర్తింపు
### నేడు తొలి ఏకాదశి పర్వదినం

ఆషాఢ బహుళ ఏకాదశిని భక్తులు 'తొలి ఏకాదశి' గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. తొలి ఏకాదశి పర్వదినం రోజున హరిహరాదులను స్మరిస్తూ నదీస్నానాలు చేసి, వారిని దర్శించుకుంటే పుణ్యఫలమని పురాణాలు చెబుతున్నాయి. భక్తులు తొలి ఏకాదశి రోజంతా ఉపవాసాలు ఉండి భక్తి శ్రద్ధలతో హరిహరాదులను కొలుస్తుంటారు. ముఖ్యంగా తొలి ఏకాదశితో పాటు ప్రతి మాసంతో వచ్చే ఏకాదశి రోజున అధికంగా శివుడిని ప్రార్థిస్తూ పూజలు చేస్తారు. మరో వైపు వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని రైతులు తొలి ఏకాదశి రోజు మొక్కలు నాటుతారు. ఇంతటి విశిష్టత గల తొలి ఏకాదశి పర్వదినాన్ని ఆదివారం భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు.

– జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం)

**తొలి ఏకాదశి పండుగ ప్రత్యేకత**

తెలుగు సంవత్సరాల్లో 12 మాసాలు ఉంటాయి. వీటిలో 24 పర్యాయాలు ఏకాదశి వస్తుంది. ఇది హిందువులకు తొలి పండుగ. ఈ రోజు క్షీర



సముద్రంపై శేషతల్పంపై విష్ణుమూర్తి నిద్రిస్తాడనే నమ్మకం ప్రజల్లో ఉంది. అందుకే దీనిని శయన ఏకాదశి అని కూడా పిలుస్తారు. ఉపవాస దీక్షతో పాపాలన్నీ తొలుగుతాయని ప్రజల విశ్వాసం. ఈ రోజు యోగ నిద్రలోకి వెళ్లిన విష్ణుమూర్తి నాలుగు నెలల అనంతరం (కార్తీక శుద్ధ ఏకాదశి)న మేల్కొంటారు. ఈ నాలుగు నెలలను పుణ్యకాలంగా భావించి కొందరు చాతుర్మాస దీక్ష పాటిస్తారు. కామ, క్రోధ, మోహ, లోభ, మధ మాత్సర్యాలను త్యజిస్తారు.

**ఏకాదశికి విశేష ప్రాధాన్యం**

తొలి ఏకాదశికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఇది ముఖ్యంగా రైతుల పండుగ. ఏరువాకలాగే తొలి ఏకాదశిని వేడుకలా చేసుకుంటారు. అతివృష్టి, అనావృష్టిలాంటి ప్రకృతి వైపరీత్యాలు జరగకూడదని, పైరుకు ఎలాంటి తెగుళ్లు సోకకూడదని పూజలు చేస్తారు. ఈ రోజు మహిళలు గర్భం దాలిస్తే సత్సంతానం కలుగుతుందని, శ్రీ మహావిష్ణువు వరం ప్రసాదిస్తాడని నమ్మకం. అలాగే హరిహర క్షేత్రాలు దర్శిస్తే మేలు కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అంతే కాకుండా ఏకాదశి శివుడికి ప్రీతికరమైంది కావడంతో చాలా మంది భక్తులు శివనామ స్మరణ చేస్తూ ముక్కంటికి పూజలు చేస్తారు. దీనిలో భాగంగా హరిహర క్షేత్రాల్లో పుణ్యస్నానాలు చేసి వారిని దర్శిస్తే పునర్జన్మ ఉండదని పురాణాలు చెబుతున్నాయి. జన్మరాహిత్యం ప్రాప్తించేందుకు జీవనదుల వద్దకు వెళ్లి ప్రాతఃకాలంలో స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు చేస్తారు.

### ఈ రోజన ఈ నియామాలు పాటిస్తే

- దశమి నాడు రాత్రి నుంచి ఏకాదశి రోజు మొత్తం నిరాహారులై ఉండాలి. ఏకాదశి నాడు సూర్యోదయానికి ముందుగా కాలకృత్యాలు తీర్చుకుని శ్రీహరిని పూజించాలి.
- పూజగదిని శుభ్రం చేసుకుని, విష్ణుమూర్తి ప్రతిమకు లేదా పటానికి పసుపు, కుంకుమలు పెట్టి. పువ్వులతో అలంకరించు కోవాలి. తర్వాత చక్కెర పొంగలిని నైవేద్యంగా పెట్టి కర్పూర హారతినివ్వాలి.
- ఈ రోజు వ్రతమాచరించే వాళ్లు కాల్చి వండినవి, మాంసాహారం, పుచ్చకాయ, గుమ్మడికాయ, చింతపండు, ఉసిరి, ఉలవలు, మినుములు, వెల్లుల్లి తీసుకోకూడదు. మంచం మీద పడుకోకూడదు.
- ఈ రోజున మొక్కజొన్న పేలాలను మెత్తటి పొడిగా దంచి, అందులో నూరిన బెల్లం కలిపి దేవుడికి నైవేద్యంగా సమర్పించాలి.
- తొలి ఏకాదశి రోజున అబద్ధమాడరాదు, దుష్ట ఆలోచనలు చేయకూడదు. అంతేకాదు రాత్రంతా జాగరణ చేయాలి.
- తర్వాత రోజైన ద్వాదశి ఉదయాన్నే కాలకృత్యాలు తీర్చుకున్నాక ఆ దేవదేవుడిని పూజించి నైవేద్యాదులు సమర్పించి భోజనం చేయాలి.
- ఏకాదశి రోజున అన్నదానం చేయడం వల్ల ఎంతో పుణ్యం దక్కుతుంది.



**ఉపవాస దీక్షలు... జాగరణలు**

తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు ఉపవాస దీక్షలు, జాగరణలు చేస్తారు. శివనామస్మరణతో ప్రత్యేక పంచామృత అభిషేకాలు చేస్తారు. వీటితో పాటు శ్రీలలితసహస్ర నామ పారాయణం, గీతా పారాయణం, ఓం నమః శివాయ, హరిహర మహదేవ నామస్మరణతో భక్తులు స్వామిని స్మరించుకుంటారు.

నినాదం మార్కెట్

## రెనాల్ట్ కార్లపై బంపర్ ఆఫర్లు..
## ఏకంగా రూ.80 వేల వరకు తగ్గింపులు

రెనాల్ట్ కంపెనీ సంబంధించిన కిగర్ వేరియంట్‌పై కంపెనీ రూ. 80,000 వరకు తగ్గింపులను ప్రకటించింది. జూలై 2025లో తన అమ్మకాలను పెంచుకునేందుకు ఈ మేరకు ఆఫర్‌ను ఇస్తుంది.

ముఖ్యంగా నగదు తగ్గింపులతో పాటు ఎక్స్ఛేంజ్ బోనస్‌లను అందిస్తుంది. ముఖ్యంగా ఎంపిక చేసిన వేరియంట్‌లకు వర్తించే ఈ ఆఫర్‌లు పరిమిత కాలానికి అందుబాటులో ఉన్నాయి. అలాగే పోటీతత్వ ఎంట్రీ-లెవల్, కాంపాక్ట్ విభాగాలలో కొత్త కొనుగోలుదారులను ఆకర్షించడానికి రెనాల్ట్ ఈ తగ్గింపులను ఆఫర్ చేస్తుంది. రెనాల్ట్ కిగర్ కారుపై రూ. 40,000 వరకు నగదు తగ్గింపుతో పాటు మరో రూ.40 వేల ఎక్స్ఛేంజ్ బోనస్‌ను అందిస్తుంది. కిగర్ కారు ప్రస్తుతం ఐదు సీట్ల ఫేస్‌లిఫ్ట్ అవతార్‌తో ఆకట్టుకుంటుంది. పబ్లిక్ రోడ్లపై అనేకసార్లు పరీక్షిస్తున్నట్లు గుర్తించిన ఈ అప్‌డేటెడ్ కిగర్ ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్‌లో అనేక అప్‌డేట్స్




ఉంటాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

అలాగే రెనాల్ట్ క్విడ్ నగదు తగ్గింపు రూ. 10,000, ఎక్స్ఛేంజ్ బోనస్ రూ. 15,000తో మొత్తం రూ. 25,000 తగ్గింపును అందిస్తున్నారు .రెనాల్ట్ ట్రైబర్ నగదు తగ్గింపు రూ. 25,000 వరకు, ఎక్స్ఛేంజ్ బోనస్ రూ. 25,000 వరకు అంటే దాదాపు రూ. 50,000 ఆఫర్ చేస్తుంది. ముఖ్యంగా సౌకర్యవంతమైన సీటింగ్ కాన్ఫిగరేషన్‌కు పేరుగాంచిన రెనాల్ట్ ట్రైబర్ ఎంపిక చేసిన ఎంవై 2025 వేరియంట్‌లకు మాత్రమే వర్తిస్తుంది. ఈ కారకు సంబంధించిన అప్‌డేటెడ్ వెర్షన్ కూడా త్వరలో లాంచ్ అవతుందని నిపుణులు చెబుతున్నారు.

ఎంట్రీ లెవల్ కారు విభాగంలో మొదటిసారి కొనుగోలు చేసేవారిని లక్ష్యంగా చేసుకుని రూ. 10,000 క్యాష్ డిస్కౌంట్, రూ. 15,000 ఎక్స్ఛేంజ్ బోనస్ రూపంలో అందిస్తున్నారు. అయితే ఈ అన్ని ప్రయోజనాలు 2025 మోడల్ ఇయర్ వేరియంట్లకు మాత్రమే పరిమితం చేశారు. అలాగే నిర్దిష్ట డీలర్‌షిప్‌లలో లభ్యతపై ఆధారపడి ఉంటాయి.

## వచ్చే రెండేళ్లలోరూ.75 కోట్ల పెట్టుబడులు


హైదరాబాద్ : వచ్చే రెండేళ్లలో తెలంగాణలో రూ.75 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు పీవీఆర్ ఐనాక్స్ ప్రకటించింది. శుక్రవారం నాడిక్కడ హఫీజ్‌ఫేట్‌లో సరికొత్త 4 స్క్రీన్స్ మల్టీప్లెక్స్ థియేటర్‌ను ప్రారంభించిన సందర్భంగా కంపెనీ సీఓఓ రోహన్ సాబ్లే మాట్లాడుతూ.. కార్యకలాపాల విస్తరణలో భాగంగా రానున్న రెండేళ్లలో ప్రతిపాదిత పెట్టుబడులతో మరో ఐదు




మల్టీప్లెక్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఈ మల్టీప్లెక్స్‌తో 20 కొత్త స్క్రీన్స్ అందుబాటులోకి రానున్నాయ న్నారు. అంతేకాకుండా కొత్తగా 400 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. దీంతో తెలంగాణలో మొత్తం ఉద్యోగాల సంఖ్య 1,700కు చేరుకుంటుం దని చెప్పారు. ప్రస్తుతం దక్షిణాది రీజియన్‌లో పీవీఆర్ ఐనాక్స్ 565 స్క్రీన్స్‌ను నిర్వహిస్తుండగా అం దులో 106 స్క్రీన్స్ హైదరాబా ద్‌లోనే ఉన్నాయన్నారు.

### పసిడి ప్రియులకు
## గుడ్‌న్యూస్..
### తగ్గిన బంగారం ధరలు..



భారత స్త్రీలకు బంగారం అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఎంత బంగారం ఉన్నా.. ఇంకా కావాలనే అంటారు. ఇక, శుభకార్యాల్లో కూడా బంగారం కీలక పాత్ర పోషిస్తూ ఉంటుంది. జనం పెట్టుబడులకు కూడా బంగారాన్ని ఎంచుకుంటున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటు చేసుకున్న పరిణామాలతో గత కొద్ది రోజుల నుంచి బంగారం ధరలు పెరుగుతూ పోయాయి. నేడు మాత్రం బంగారం కొనాలనుకునే వారికి ఊరట లభించింది. బంగారం ధరలు తగ్గాయి.

**హైదరాబాద్‌లో బంగారం ధరలు..**

హైదరాబాద్‌లో నిన్న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,730 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90,500 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 74,050 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాముల బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు తగ్గింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,720 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90,490 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర .. 74,050 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

## ఎస్బీఐ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారా..?
### జూలై 15 నుంచి అమల్లోకి కొత్త మార్పులు

మీరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్రెడిట్ కార్డ్ వినియోగిస్తున్నారా. అయితే ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే జూలై 15 నుంచి SBI క్రెడిట్ కార్డ్‌లలో కీలక మార్పులు అమల్లోకి రానున్నాయి. ఈ మార్పులు కార్డ్ హోల్డర్లు తమ చెల్లింపులను ఎలా నిర్వహిస్తారు. కార్డ్‌లతో లభించే ప్రయోజనాలను ఎలా ఉపయోగించు కుంటారనే విషయాలపై ప్రభావం చూపించనున్నాయి. ఈ నేపథ్యంలో జూలై 15 నుంచి SBI క్రెడిట్ కార్డ్‌ల కనీస చెల్లింపు మొత్తం (MAD) లెక్కింపు విధానం మారనుంది. మీరు ఏదైనా EMI ద్వారా చెల్లింపులు చేస్తే ఆ మొత్తం కూడా కనీస చెల్లింపు మొత్తంలో చేరుతుంది.

వివిధ ఛార్జీలు: లేట్ ఫీజు, ఓవర్ లిమిట్ ఛార్జీలు, ఇతర ఫీజులు ఫైనాన్స్ ఛార్జీలు: వడ్డీ రూపంలో విధించే ఛార్జీలు
2% మిగిలిన బ్యాలెన్స్: మీ కార్డ్‌లో మిగిలిన బ్యాలెన్స్‌లో 2% MADలో చేరుతుంది

ఈ కొత్త లెక్కింపు విధానం వల్ల కార్డ్ హోల్డర్లు ప్రతి నెలా చెల్లించాల్సిన కనీస మొత్తం పెరుగుతుంది. ఈ మొత్తాన్ని సకాలంలో చెల్లించకపోతే, మీ బకాయిలు వేగంగా పెరిగే




అవకాశం ఉంది. అలాగే వడ్డీ ఛార్జీలు కూడా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి మీ బడ్జెట్‌ను సరిగ్గా ప్లాన్ చేసుకోవడం చాలా ముఖ్యం.

సెటిల్‌మెంట్ ప్రక్రియలో మార్పు

SBI క్రెడిట్ కార్డ్‌లతో చెల్లింపులు సెటిల్ చేసే విధానం కూడా మారనుంది. ప్రస్తుతం మీరు చేసే చెల్లింపులు క్రమంగా క్రింది విధంగా సెటిల్ అవుతాయి.

GST: మీ చెల్లింపు మొత్తం మొదట GST కోసం ఉపయోగించబడుతుంది

EMIT: తర్వాత EMI చెల్లింపులకు వెళ్తుంది

ఛార్జీలు: లేట్ ఫీజు, ఫైనాన్స్ ఛార్జీలు, ఇతర ఫీజులు కూడా వర్తిస్తాయి.

ప్రిన్సిపల్ మొత్తం: చివరగా మీ రిటైల్ కొనుగోళ్లు లేదా క్యాష్ విత్ డ్రాయల్స్ వంటివి ప్రిన్సిపల్ మొత్తానికి వర్తిస్తాయి

ఈ కొత్త విధానం వల్ల మీరు పాక్షిక చెల్లింపులు చేస్తే, GST, EMI, ఛార్జీలు, వడ్డీలు మొదట క్లియర్ అవుతాయి

యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రద్దు

మరో ముఖ్యమైన మార్పు ఏమిటంటే ఆగస్టు 11, 2025 నుంచి SBI కొన్ని క్రెడిట్ కార్డ్‌లపై ఉచిత ఎయిర్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ సౌకర్యం రద్దు కానుంది. ఈ ఇన్సూరెన్స్ ద్వారా గతంలో రూ. 50 లక్షల నుంచి రూ. 1 కోటి వరకు కవరేజ్ లభించేది. ఈ సౌకర్యం UCO బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి బ్యాంకులతో కలిసి జారీ చేసిన కార్డ్‌లకు, అలాగే ఇతర ప్రముఖ SBI కార్డ్ వేరియంట్‌లకు వర్తిస్తుంది. కాబట్టి మీ కార్డ్ ఈ జాబితాలో ఉందో లేదో చెక్ చేసుకోండి.

### పేరుకుపోయిన కొలెస్ట్రాల్
# జాడే కనిపించదు
### వారంలోనే చెడు కొవ్వు మాయం, గుండె భద్రం



**కొలెస్ట్రాల్ అనేది ఒక మైనపు జిగట పదార్థం. ఇది రెండు రకాలుగా ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్. చెడు కొలెస్ట్రాల్ ఎక్కువైతే గుండెపోటు, స్ట్రోక్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది మారుతున్న కాలంతో పాటు ప్రజల జీవనశైలి, ఆహారపు అలవాట్లలో పెద్ద మార్పులు వచ్చాయి.**

ఏది పడితే అది తినడం, గంటల తరబడి ఒకే చోట పనిచేయడం, రాత్రి పూట ఆలస్యంగా నిద్రపోవడం.. చాలా మంది జీవితాల్లో భాగమ్మయాయి. జీవనశాలి, ఆహారపు అలవాట్లలో ఈ మార్పులు ఆరోగ్యంపై ఎఫెక్ట్ చూపిస్తున్నాయి. దీంతో, చిన్నవయసులోనే అనేక వ్యాధులకు గురవుతున్నారు. వీటిలో అధిక కొలెస్ట్రాల్ సమస్య ఒకటి. కొలెస్ట్రాల్ శరీరంలో ఉండటం మంచిదే. కానీ, ఇది పెరిగితే అనేక సమస్యలు వస్తాయి.





కొలెస్ట్రాల్ పెరిగితే ఒక్కోసారి ప్రాణాంతకం అవుతుంది. చాలా మంది యువత కొలెస్ట్రాల్



సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ రక్తనాళాలకు అడ్డుపడి గుండెపోటు, స్ట్రోక్ వంటి ప్రాణాంతక పరిస్థితులకు కారణమవుతుంది. అందుకే కొలెస్ట్రాల్ స్థాయిల్ని తగ్గించుకోవాలి. దీని కోసం కొందరు మెడిసిన్ వాడుతుంటారు. అయితే, ప్రముఖ ఆయుర్వేద నిపుణులు డాక్టర్ అభివన్ రాజ్ కొలెస్ట్రాల్ తగ్గించేందుకు ఒక అద్భుత చిట్కా చెప్పారు. ఈ చిట్కా రెగ్యులర్‌గా ఫాలో అయితే కొలెస్ట్రాల్ సమస్య ఉండదు. ఇంతకీ ఆ చిట్కా ఏంటో తెలుసా? డాక్టర్ చెప్పిన చిట్కా ఆయుర్వేద నిపుణులు . కొలెస్ట్రాల్ సమస్యకు దాల్చిన చెక్క చిట్కా చెప్పారు. కొలెస్ట్రాల్‌ను నియంత్రించడానికి ఆయుర్వేదంలో అనేక నివారణలు ఉన్నాయని ఆయన తెలిపారు. వీటిలో దాల్చిన చెక్క ఒకటని ఆయన చెప్పుకొచ్చారు. డాక్టర్ చెప్పిన విధంగా దాల్చిన చెక్క తీసుకుంటే కొలెస్ట్రాల్ పరిమాణాన్ని శరీరంలో తగ్గించవచ్చు. దీంతో గుండెపోటు, స్ట్రోక్ వంటి పెద్ద సమస్యల నుంచి తప్పించుకోవచ్చు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

### -అభినందించిన ఐపిఎస్ అధినేతలు కృష్ణప్రియ సంజీవ్‌కుమార్




సుల్తానాబాద్, జులై 05 (నినాదం న్యూస్) : జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం పెద్దపల్లి జిల్లా అథ్లె టిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో పట్టణ కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు 1 4 సంవత్సరాల బాలుర విభాగంలో ఎం సంప్రీత్ 60 మీటర్లలో గోల్డ్ మెడల్, లాంగ్ జంప్ గోల్డ్ మెడల్,జి హర్షవర్ధన్ 60 మీటర్లలో గోల్డ్ మెడల్, లాం గ్ జంప్ గోల్డ్ మెడల్, 600 మీటర్లలో గోల్డ్ మెడల్, ఎస్ గగన్ 60 మీటర్లలో సిల్వర్ మెడల్, లాంగ్ జంప్ సిల్వర్ మెడల్ సాధించారు. అదేవిధంగా 14 సంవత్సరాల బాలికల విభాగంలో శ్రీనిధి 60 మీ టర్లలో సిల్వర్ మెడల్, 600 మీటర్ బ్రాంచ్ మెడ ల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి ఎంపికైన క్రీడాకారులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అ భినందించారు.ఎంపికైన విద్యార్థులు ఈనెల 6 వ తేదీన హనుమకొండ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీ లలో పాల్గొననున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశా ల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,శివ,సతీ ష్, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలను చైతన్య వంతులను చేయండి

### మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు



సుల్తానాబాద్, జులై 05 (నినాదం న్యూస్): మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రజల కు సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పిలుపునిచ్చారు.శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో వందరోజుల ప్రణాళిక లో భాగంగా పారిశు ధ్య పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,ఇంటి పరిసరాలలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, నీరు నిల్వ ఉన్న ప్రదేశా లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమలు వృద్ధి చెంది, డెం గ్యూ, మలేరియా వంటి వ్యాధులకు గురయ్యే ప్ర మాదం అధికంగా ఉందన్నారు. ఇళ్లలోని చెత్తను రోడ్లపై గాని, ఖాళీ ప్రదేశాల్లో వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,రోడ్లపై పడవేస్తేజరిమా నా విధించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పె క్టర్ నాగరాజు, వాట్ ఆఫీసర్ వినాయక్, ఆర్పీలు, సిబ్బంది శ్రావణ్ కుమార్ రాజ్ కుమార్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నోబెల్ విద్యార్థినికి బాసర ఐఐఐటిలో సీటు



పెద్దపల్లి,జులై05(నినాదం న్యూస్): పెద్దకల్వల గ్రామంలోని నోబెల్ హైస్కూలులో 10వతరగతి పూర్తి చేసిన విద్యార్థిని బాసర ఐఐఐటిలో సీటు సాధించింది.ఈ సందర్భంగా పాఠశాలలో శనివారం అభినందన కార్యక్రమం జరిగింది.చిన్నకల్వలకు చెందిన పల్లెర్ల అంజలి 10వ తరగతిలో 581 మార్కులు సాధించి, బాసర ఐఐఐటిలో ధరఖాస్తు చేసుకోగా మొదటి విడతలోనే సీటు దక్కించుకుంది.అంజలి సీటు సాధించడం పట్ల పాఠశాల కరెస్పాండెంట్ ఎర్రోజు మోహన్ రాజా, ప్రిన్సిపల్ ప్రణీత,ఉపాధ్యాయులు రమేష్, వెంకట్, షబానా,సంపత్ తదితరులు అభినందించారు.


## పారదర్శకతకే సామాజిక తనిఖీ



కోదాడ (అనంతగిరి),జులై 5 (నినాదం న్యూస్): గ్రామాల్లో ఉపాధిహామీ పథకం పారదర్శకంగా, నిబంధనల ప్రకారం అమలు చేసేందుకే ఏటా సామాజిక తనిఖీ నిర్వహించి ప్రజా వేదికలో సమీక్షిస్తున్నట్లు జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి డిప్యూటీ సీఈవో, ఇన్చార్జి అడిషనల్ పీడీ శిరీష తెలిపారు.శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 4వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం ఇన్చార్జి ఎంపీడీవో రామచంద్రరావు, ఇంచార్జ్ ఏపీవో వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతగిరి మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఉపాధి హామీ పనుల ఆడిట్ ను నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులు వాటి బిల్లుల వివరాలు తదితర అంశాలపై అధికారులు ఆరా తీశారు. సామాజిక సమావేశంలో అధికారులు చెప్పిన సమాధానాలకు టీఏలు, గ్రామ కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్ లు జవాబు ఇచ్చారు.గ్రామాల్లో చేపట్టిన సామాజిక తనిఖీల్లో ఏ గ్రామాల్లో ఎంత మేరకు తప్పుదాలు చోటు చేసుకున్నది సామాజిక తనిఖీ బృందాలు అధికారులకు వివరించారు. రూ. 68.432 మేర తప్పుదాలు చోటు చేసుకోగా వెంటనే వాటిని చెల్లించాలని ఉపాధి హామీ సిబ్బందిని రికవరీ చేసుకోవాలని జిల్లా పై అధికారులు ఆదేశించారు.

## 30 రోజుల్లో ఇల్లు ఖాళీ చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
- తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత సంతానం పై ఉంటుంది



పెద్దపల్లి, జులై05(నినాదం): వయో వృద్ధుల సంరక్షణ చట్టం పరిధిలోని ఒక కేసు విచారించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష 30 రోజులలో కొడుకు ఇళ్ళు ఖాళీ చేయాలని తీర్పును వెల్లడించారు.జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వయో వృద్ధులు సంరక్షణ చట్టం పరిధిలోని కేసు విచారించారు.రామగుండం మండలములోని ఎఫ్.సి.ఐ ప్రాంతానికి చెందిన ఒక వృద్ధురాలు తన కుమారుడు తన సంక్షేమం,పోషణ చూసుకోవడం లేదని తనని మానసికంగా వేదిస్తూ భయ భ్రాంతులకు గురిచేస్తున్నాడని, అంతే కాకుండా రెవెన్యూ డివిజనల్ అధికారి, పెద్దపల్లి తన కుమారుడిని ఇంటి నుండి ఖాళీ చేయుటకు ఇచ్చినటువంటి ఉత్తర్వులు అమలు జరుగలేదని తెలుపుతూ తన భర్త నిర్మించిన ఇంటి నందు తన మిగిలిన శేష జీవితాన్ని అందులో ప్రశాంతంగా గడపాలని తన కుమారుడిని ఇంటి నుండి ఖాళీ చేపించి తనకు న్యాయం చేయమని కోరుతూ జిల్లా కలెక్టర్, పెద్దపల్లికి తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ చట్టం, 2007 క్రింద దరఖాస్తు చేసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, దరఖాస్తును పరిశీలించి తల్లిదండ్రులు,వయో వృద్ధుల పోషణ , సంరక్షణ చట్టం, 2007 క్రింద అప్పీలు గా నమోదు చేసి ఇరు వర్గాలకు నోటీసులు జారీ చేసి విచారణ జరుపగా అర్జీదారు కుమారుడు అర్జీదారు యొక్క పోషణ, సంక్షేమం సరిగా చూసుకోవడం లేదని అందువల్ల అర్జీదారు మానసికంగా వేదనకు గురిఅవుతున్నాడని విచారణలో తేలడంతో ఈ విషయములో అర్జీదారు యొక్క కుమారుడికి ఇంటి నుండి ఎందుకు ఖాళీ చేయకూడదో తెలుపుటకు నోటీసులు జారీ చేయగా అర్జీదారు కుమారుడు అట్టి ఇల్లు వారసత్వ సంపద అని అందులో తనకు వాటా కలదని తెలిపినారు. ఈ అంశంలో పూర్తి విచారణ జరిపి తల్లిదండ్రులు, వయో వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం, 2007 లోని సెక్షన్ (23) , 21(3)(%ఎ%) నియమం క్రమం అర్జీదారు యొక్క భద్రత, శ్రేయస్సు గౌరవాన్ని పరిగణనలోకి తీసుకొని అర్జీదారు యొక్క కుమారుడిని (30) రోజులలో ఇంటిని ఖాళీ చేస్తూ ఇకపై అర్జీదారునకు ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు . ఒకవేళ ఇట్టి ఆదేశాలను ఉల్లంఘించినచో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇట్టి ఆదేశాల అమలు జరిగేలా చూడాలని జిల్లా సంక్షేమ అధికారి,పెద్దపల్లి, సంబంధిత పోలీసు అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.జన్మనిచ్చిన తల్లితం డ్రుల బాగోగులను చూసుకోవాల్సిన భాద్యత వారి సంతానం పై ఉంటుందని, వారిని నిర్లక్ష్యం చేసిన వారిపై చట్ట రిత్యా చర్యలు గైకోనబడునని కలెక్టర్ తెలిపారు.

## పోచమ్మ తల్లి ఆలయం వద్ద పరిశుభ్రత పాటించాలి

- బిజెపి పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు
- పట్టణ బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్



సుల్తానాబాద్,జులై 05 (నినాదం న్యూస్): గ్రామ దేవత పోచమ్మ తల్లి ఆలయం వద్ద పరిశుభ్రత పాటించాలని అని బిజెపి పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు.శనివారం పట్టణ బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించి, బిజెపి శ్రేణులు పోచమ్మఆలయంవద్ద చెత్త చెదారం తొలగించి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , ఆషాడ మాసం,తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొనిగ్రామ దేవత పోచమ్మ తల్లి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకుని మొక్కులు చెల్లిస్తారని అన్నారు. ఆలయం వద్ద మెరుగైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.రాత్రి పూట మందు బాబులకు అడ్డగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో మాజీ పట్టణ అధ్యక్షులు ఏళ్లంకి రాజన్న, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు వనజా, మాటూరి లత, ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్ ఉపాధ్యక్షులు ఎనగందుల సతీష్, గజభింకర్ పవన్, చిట్టవేని సదయ్య, శేకర్ మా స్టర్, బుర్ర సతీష్, శ్రీగిరి సుధాకర్,రామిడి రవీం దర్, వేముల శ్రీనివాస్, పోచంపల్లి ఈశ్వర్, కొత్తి రెడ్డి అరవింద్ రెడ్డి, కందునూరి మనోహర్, దేషెట్టి అనిల్, గాదం శివ, గాదాసు విజయ్, పురెళ్ళ అ శోక్, అసరి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రూ. 48 కోట్ల రుణాలు మహిళా సంఘాలకు అందించాం

- టీజీబీ మంచిర్యాల రీజనల్ మేనేజర్ ప్రభుదాస్



మంచిర్యాల ప్రతినిధి, జులై 5(నినాదం న్యూస్ ): మహిళా సంఘాల సభ్యులు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మంచిర్యాల రీజనల్ మేనేజర్ ప్రభుదాస్ పేర్కొన్నారు. శనివారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు సీతారాం పల్లి శాఖ, సింగపూర్ శాఖ మరియు నస్పూర్ మెప్మా ల సంయుక్త ఆధ్వర్యంలో నస్పూర్ మెప్మా కార్యాలయంలో మహిళా సంఘాలకు రుణ మంజూరు మరియు ఖాతాల నిర్వహణ కోసం పాటించవలసిన విషయాల మీద కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీతారాంపల్లి, సింగపూర్ శాఖల పరిధిలో మహిళా సంఘాలు బాగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ రెండు శాఖల పరిధిలో ఇప్పటివరకు రు.48 కోట్ల రుణాలు మహిళా సంఘాలకు అందజేయడం జరిగిందని తెలిపారు. మహిళా సంఘాలు వారి వారి సంఘాల పుస్తకాల నిర్వహణ, అంతర్గత రుణ చెల్లింపుల పనితీరు, బ్యాంకు రుణాల సక్రమ చెల్లింపుల ఆధారంగా ఆయా గ్రూపులకు మరిన్ని సౌకర్యాలు లభిస్తాయని తెలిపారు. రెండు శాఖల పరిధిలోని సంఘాలకు అర్హతను బట్టి 20 లక్షల రూపాయల వరకు రుణం మంజూరు చేయడం జరుగుతుందని, అదేవిధంగా సక్రమంగా చెల్లించే గ్రూపులలోని సభ్యులు ఇతర వృత్తులు చేసుకునేందుకు గాను మహిళా ముద్ర యోజన కింద రూ. 50 వేల రూపాయల వరకు అదనపు రుణం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాలు తమ తమ నెలవారి మీటింగులను సక్రమంగా నిర్వహించుకోవాలని అంతర్గత పొదుపులను, రుణకిస్తులను ప్రతినెలా సమయానుసారం సక్రమంగా చెల్లించాలని తెలియజేశారు. బ్యాంకు రుణాలు తీసుకోవడంతో పాటు సామాజిక భద్రతా పథకాలైన ప్రతి సంవత్సరం 20 రూపాయలు కట్టడం ద్వారా లభించే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో చేరి రు. 2 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని, అలాగే ప్రతి సంవత్సరం 436 రూపాయలు కట్టి ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకం ద్వారా సాధారణ మరణానికి 2 లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం పొందవచ్చునని, అలాగే 18 నుండి 40 సంవత్సరాలలోపు వయసు గల మహిళలు గాని పురుషులు గాని అటల్ పెన్షన్ యోజన పథకంలో చేరి ప్రతినెల లేదా మూడు నెలలకు ఒకసారి లేదా ఆరు నెలలకు ఒకసారి తగినంత ప్రీమియం 60 సంవత్సరముల వరకు చెల్లించడం ద్వారా, 60 సంవత్సరాలు నిండిన తర్వాత ప్రతి నెల 1000 నుండి 5000 వరకు పెన్షన్ సౌకర్యం భార్యాభర్తలిరువురు తమ జీవితకాలమంతా పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సీతారాంపల్లి శాఖ మేనేజర్ నరసింహస్వామి, సింగపూర్ శాఖ మేనేజర్ రాము, ఫీల్డ్ ఆఫీసర్లు రవి, డేవిడ్ మెప్మా యొక్క టీఎంసీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి




మంచిర్యాల ప్రతినిధి, జులై 5(నినాదం న్యూస్): కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని శ్రీరాంపూర్ ఓసిపి దగ్గర నుంచి నస్పూర్ మీదుగా శ్రీరాంపూర్ బస్టాండ్ వరకు సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా నాయకులు సంకే రవి, సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులు, కార్మికులు, ప్రజలపై వివిధ పద్ధతిలో దాడి చేస్తున్నాను. కార్మిక వర్గం పొందుతున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థపై, దేశ అభివృద్ధిపైన పెద్ద ఎత్తున దాడి జరుగుతుందని కార్పొరేట్లకు, పెట్టుబడు దారుల కు తప్ప ఏ వర్గ ప్రజానీకానికి ఉపయోగపడదని అన్నాను. బిజెపి మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లను రద్దుచేసి కార్మిక చట్టాలను కొనసాగిస్తూ, ఇంకా మెరుగైన చట్టాల సవరణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఈ కార్మిక వర్గ పోరాటాలు నాటి రైతాంగ పోరాట స్ఫూర్తితో పెద్ద ఎత్తున ముందుకు కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కేస్ సిఐటియు శ్రీరాంపూర్ డివిజన్ కార్యదర్శి గట్టు మహేందర్, శ్రీరాంపూర్ ఓసిపి ఫిట్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కే రాజేష్, సంపత్ , నాయకులు పి సురేష్ కె సతీష్, సంపత్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి





### కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జులై 05 (నినాదం న్యూస్): జిల్లాలో చేపట్టిన మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న జిల్లా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులను పంచాయతరాజ్ ఈ ఈ అజ్మీర కృష్ణ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత నిస్తుందని, 5 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులతో చేపడుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలన్నారు. అక్టోబర్ నెల చివరివారం లోగా పనులు పూర్తిచేసి ప్రభుత్వానికి అప్పగించాలని సదరు కుత్తేదారును ఆదేశించారు. పనులలో నాణ్యత ఉండేలా ఇంజనీరింగ్ అధికారులు ఈ రోజు పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలో జనకాపూర్ లో గల ఆర్. ఆర్. కాలనీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలని, బేస్ మెంట్ వరకు పూర్తి చేసుకున్న ఇండ్లకు సంబంధించి వివరాలు పోర్టల్ లో నమోదు చేయడం ద్వారా ప్రతి సోమవారం ఇందిరమ్మ లబ్ధిదారుల ఖాతాలో నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు. లెంటల్ లెవెల్, స్లాబ్ లెవెల్, స్లాబ్ పూర్తయిన వారికి విడతల వారీగా నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, లబ్ధిదారులు మీ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఇంజనీరింగ్ అధికారులు ప్రతి లబ్ధిదారుడికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ గజానంద్, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘంకు స్థలం కేటాయించాలని వినతి



మంథని జులై 5 ( నినాదం న్యూస్): ఫిష్ పాండ్ స్థలం మత్స్య పారిశ్రామిక సంఘం కు కేటాయించాలని తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మత్స్య పారిశ్రామిక సంఘం సెక్రటరీ గుండ రాజు, మత్స్య పారిశ్రామిక సంఘం నాయకులు శనివారం కలిసి వినతిపత్రం సమర్పించారు. మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో 202 మంది సభ్యులు చేపలు పట్టే వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నామని, ప్రభుత్వం ఫిష్ సాండ్ కోసం మంథని అయ్యగారి చెరువు వద్ద ఎకరం 38 గుంటలు కేటాయించిందని, ఈ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా అన్యక్రాంతం అవుతుందని వారు తెలిపారు. మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘంకు కేటాయించి, చేప పిల్లల పెంపకం కేంద్రం మంజూరు చేయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు అట్టెం రాజు, సుంకరి జగదీష్, సబ్బని సమ్మయ్య, తీగల సమ్మయ్య, అంకరి కుమార్, గంధం వెంకటస్వామి, పోతరవేణి నడిపి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ఆధారిత జ్వలన యంత్రం ప్రారంభం



మంథని జులై 5 (నినాదం న్యూస్): సీతారామ సేవా సదన్ వారి సౌజన్యంతో గ్యాస్ ఆధా రిత జ్వలన యంత్రాన్ని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి శనివారం ప్రారంభిం చారు. మున్సిపల్ పరిధి గోదావరి నది తీరాన శ్రీ సీతారామ సేవాసదన్ సౌజన్యంతో గ్యాస్ ఆధారిత జ్వలన యంత్రాన్ని మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ సేవా సదన్ వ్యవస్థాపకులు గట్టు నారాయణ గురూజీ, మంథని మున్సిపల్ కమీషనర్ వెంకన్న, శ్రీ సీతారామ సేవా సదన్ అధ్యక్షుడు కేవీఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కోశాధికారి శ్రీ అంబరీష్ రావు, సదన్ సభ్యులు హరి, చంద్రశేఖర్, రాధమ్మ, రాధా కిషన్, మనోహర్, ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు గంగాదేవి బోనాల ఆహ్వానం



మంథని జులై 5( నినాదం న్యూస్): గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఈనెల 16న బుధవారం మంథనిలో నిర్వహించనున్న గంగాదేవి బోనాలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ప్రత్యేక ఆహ్వాన పత్రిక ద్వారా ఆహ్వానించారు. శనివారం మంథని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగపుత్ర సంఘం నాయకులు మంత్రి శ్రీధర్ బాబును ఘనంగా సన్మానించి ఆహ్వాన పత్రికను అందజేశారు ఈ కార్యక్రమంలో గంగా దేవి బోనాల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు గంధం వెంకటస్వామి సభ్యులు అంకరి ప్రకాష్, మద్రి రఘు, సొల్ల స్వామి, అటికెటి కోటేశ్వర్, అటికేటి నరేష్, మోసం నరసయ్య, అంకరి లింగయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ సర్కిల్ సెంటర్ కోసం మంత్రికి సీతక్కకు వినతి



నినాదం కాగజ్ నగర్ : కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం లోని చింతలమానపల్లి మండలం డబ్బ గ్రామంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని కోరుతూ మంత్రి సీతక్కకు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ ఆధ్వర్యంలో హైదరాబాదులో సిర్పూర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి, త్వరలోనే స్టడీ సర్కిల్ సెంటర్ కు ఏర్పాటు చేస్తమని మంత్రి హామీ ఇచ్చరు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడం గణపతి, మాజీ కౌన్సిలర్ షబ్బీర్ హుస్సేన్, రాచకొండ శ్రీ వర్ధన్, కోడప విశ్వేశ్వరరావు ఉమామహేశ్వర్ గజ్జిరామయ్య తదితరులు పాల్గొన్నారు

## డబ్బా గ్రామంలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జులై 05 (నినాదం న్యూస్): సిర్పూర్ నియోజకవర్గం లోని చింతలమాన పల్లి మండలం డబ్బా గ్రామంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని కోరుతూ మంత్రి సీతక్కకు కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి, త్వరలోనే స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విటల్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడం గణపతి, చింతలమానెపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉమా మహేష్ మాజీ కౌన్సిలర్ షబ్బీర్ హుస్సేన్, రాచకొండ శ్రీ వర్ధన్, కోడప విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

## బాలికలకు భోజన ప్లేట్ల పంపిణీ

నూతనకల్ జులై 5(నినాదం న్యూస్): మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలిక వసతి గృహంలో శనివారం డిసిసి వైస్ ప్రెసిడెంట్ జనతా రెడ్డి జన్మదిన సందర్భంగా అశోక చక్రవర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో బాలికలకు ప్లేట్ల పంపిణీ చేశారు. జనతా రెడ్డి ఇలాంటి పుట్టిన రోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజాక్షేత్రంలో ఉన్నత పదవులు పొందాలని ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగయ్య, సైదులు యాదవ్, మోహన్ నాయక్, శ్రీధర్ నాయక్, కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



హుజూర్ నగర్, గరిడేపల్లి జులై 05 ( నినాదం న్యూస్): కేంద్రంలో అధికారం లో వున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9న దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యం లో జరుగుతున్న టువంటి సార్వత్రిక సమ్మెను, గరిడేపల్లి మండలంలో కూడా విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ప్రజలను కోరారు.

నినాదం



# ప్రభుత్వ భూముల ఆక్రమణలపై దృష్టి పెట్టాలి

## మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్



**కరీంనగర్, జులై 5(నినాదం న్యూస్):** ప్రభుత్వ భూముల ఆక్రమణల పై టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం రోజు రెవెన్యూ డివిజన్ అధికారితో కలిసి నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ శాఖ మరియు నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, ఫుట్ పాత్, రోడ్డు ఆక్రమణలు, అక్రమ కట్టడాలు, అనాథరైజ్డ్ హోర్డింగ్స్, రెవెన్యూ, ఇరిగేషన్ కు సంబంధించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సమస్యలు, డీటీఎఫ్ సమస్యలు, ప్రజావాణీ, నగరపాలక సంస్థ స్పెషల్ డెస్క్, పౌర సేవా కేంద్రం దరఖాస్తుల సమస్యలు, హౌజ్ నెంబర్ల సమస్యలు తదితర అంశాలపై సుదీర్ఘంగా అధికారులతో చర్చించారు. సబంధిత సమస్యల పై అధికారులను వివరాలు అడగి తెలుసుకున్నారు. అనంతరం పలు సూచనలు చేస్తూ, ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ,ప్రాధాన్యత క్రమంలో నగరంలోని ఆక్రమణలను తొలగించేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి కట్టిన నిర్మాణాలతో పాటు ఫుట్ పాత్, రోడ్స్ ఎంక్రోమెంట్ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అలాంటి సమస్యలు ఏమున్నా అధికారులు సమన్వయంతో ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి... నోటీసులు ఇచ్చి తొలగించేందుకు చర్యలు తీస్కోవాలని కోరారు. కొత్తపల్లి, చింతకుంట, బొమ్మకల్, వల్లం పహాడ్, మల్కాపూర్ లక్ష్మీపూర్, రేకుర్తి, సీతారాంపురం, ఆరేపల్లి లాంటి విలీన గ్రామాల డివిజన్లలో ప్రభుత్వ భూముల సర్వే నెంబర్లు ప్రకారం, ఎలాంటి ఆక్రమణలు ఉన్న టీం వర్క్ ద్వారా ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి గుర్తించాలన్నారు. సర్వే నెంబర్లు ప్రకారం ఆక్రమణకు గురైన నివాస గృహాల వివరాలను అందించాలన్నారు. వాటికి ఏమైన నగరపాలక సంస్థ సంస్థ హౌజ్ నెంబర్లు ఇచ్చి ఉంటే వాటికి నోటీసులు జారీ చేసి నియమ నిబంధనల ప్రకారం హౌజ్ నెంబర్లు తొలగించేలా చర్యలు తీస్కోవాలని కోరారు. నగర వ్యాప్తంగా ఎక్కడైన అనాథరైజ్డ్ అక్రమ కట్టడాలను గుర్తించినవి ఉంటే నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి తొలగించేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. నగరంలో ఎక్కడ ఫుట్ పాత్, రోడ్డు ఎంక్రోజ్ మెంట్స్ ఉన్న వెంటనే డిఆర్ఎఫ్ సహాయంతో తొలగింపు చేయాలని ఆదేశించారు. నగరంలో ఎక్కడ ప్లెక్సీలు కనబడకూడదని ఎక్కడ ప్లెక్సీలు ఉన్న వెంటనే తొలగించాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ అనుమతులు లేకుండ ఎక్కడైన ప్రకటన బోర్డులు ఉన్నా (అనాథరైజ్డ్ హోర్డింగ్స్)వాటిని కూడ గుర్తించి తొలగించాలని కోరారు. నగరంలోని ప్రకటన బోర్డుల పన్నులను వెంటనే వసూలు చేయాలని అన్నారు. ప్రజా వాణీలో, పౌర సేవా కేంద్రం ద్వారా వచ్చే ప్రజల దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత దరఖాస్తును ఫీల్డ్ లెవల్ తనిఖీ చేసి... సమస్యను వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీస్కోవాలన్నారు. ప్రధానంగా నగరపాలక సంస్థ కు సంబంధించిన ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల్లో రెవెన్యూ, ఇరిగేషన్ పరంగా వచ్చే సమస్యలను అధికారులు సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించేలా చూడాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల సమస్యలు త్వరగా పరిష్కరించి... పెండింగ్ లేకుండా చూడాలని కోరారు. అలాగే డీటీఎఫ్ సమస్యలను కూడ వేంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీలింగ్ భూముల్లో ఎల్ ఆర్ ఎస్ అనుమతు ఇవ్వకూడదని అలాంటి సైట్స్ ఏమున్నా గుర్తించి వివరాలను అందించాలని కోరారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి ఎలాంటి నిర్మాణాలు చేసిన వాటిని రూల్స్ ప్రొసిజర్ ప్రకారం తొలగించడానికి చర్యలు చేపట్టాలని అలాంటివి భవన నిర్మాణానికి అనుమతులు వస్తే గుర్తించి తిరస్కరించాలని కోరారు. అలాంటి నిర్మాణాల్లో ఎమైనా హౌజ్ నెంబర్లు ఉన్నాయా లేవా గుర్తించి ఇష్యు చేసి ఉంటే వాటిని రెవెన్యూ విభాగం అధికారులు నెంబర్లు క్యాన్సల్ చేయాలని ఆదేశించారు. ఆక్రమణల పై ప్రత్యేక ఎన్ఫోర్స్ మెంట్ నిర్వహించాలని పోలీస్ వారి సహకారం తో ఆక్రమణలను తొలగించేలా అధికారులు చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల సర్వే నెంబర్లు వారిగా వివరాలను అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్టీవో మహేశ్వర్, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, ఇంచార్జ్ డిసిపి బషిరొద్దిన్, ఏసీపీలు వేణు, శ్రీధర్, ఎమ్ఆర్ఓ రాజేష్, టీపిఎస్ లు తేజస్విని, సంధ్య, ఆర్వో భూమానందం, టీపిఎస్లు, సూపరింటెం డెంట్, సెక్షన్ క్లర్కులు పాల్గొన్నారు.

## ఘనంగా వారాహి దేవి

# నవరాత్రి ఉత్సవాలు

### త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాల భాగంగా అమ్మవారికి హోమం



**కోరుట్ల, (నినాదం న్యూస్):**జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వారాహి మాతకు శుక్రవారం రాత్రి అమ్మవారి సన్నిధిలో లక్ష్మీ గణపతి,చండీ, వారాహి రుద్ర హోమం నిర్వహించారు. వారాహి నవరాత్రులు ఆషాఢ మాసంలో 9 రోజుల పాటు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని ఈ సమయంలో వారాహి దేవిని పూజించడం ద్వారా భక్తులు శత్రువుల నుండి రక్షణ పొందుతారని, కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. ఈ నవరాత్రులు జూన్ 26 నుండి జూలై 4 వరకు నవరాత్రులు నిర్వహిస్తామని జూలై 5 నాడు వారాహి మాత నిమజ్జనం జరుగుతుంది. వారాహి నవరాత్రుల ప్రత్యేకత ఏంటంటే శత్రువుల నుండి రక్షణ వారాహి దేవిని పూజించడం ద్వారా శత్రువుల నుండి దుష్ట శక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ముతారు. వారాహి దేవి అనుగ్రహంతో భక్తుల కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారు. ఆషాఢ మాసంలో వచ్చే ఈ నవరాత్రులు గుప్త నవరాత్రులలో భాగంగా జరుపుకుంటారని తెలిపారు. గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ మాట్లా డుతూ గత మూడు సంవత్సరాల నుండి వారాహి దేవి నవరాత్రులు జరుపుతున్నామని, కానీ ఈ సంవత్సరం నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహం పెట్టి వారాహి పూజలు జరుగుతున్నాయని వారు తెలిపారు. వారాహి మాత నవరాత్రులు జరుపుకోవడం కోరుట్ల పట్టణంలో ఇదే మొదటిసారి అని ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారని వారు పేర్కొన్నారు. దసరా నవరాత్రులకు, వారాహి నవరాత్రులకు తేడా ఉంటుందని వారాహి నవరాత్రులను గుప్త నవరాత్రులు అంటారని, ఈ మాతకు రాత్రి వేళ పూజిస్తారని, వారాహి మాతకు రాత్రి వేళలో ధూ పం, దీపం, నైవేద్యం అభిషేకం హోమం ఉంటా యని, సూర్యాస్త సమయములో పూజ కార్యక్రమా లు జరుపుకుంటారని వారు తెలిపారు. అలాగే జులై 5న అమ్మవారిని ప్రజల, భక్తుల సమక్షంలో నిమజ్జనం చేయబడునని ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోగలరని మనస్ఫూర్తిగా కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో గణేశ నవ దుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్ మండలి సభ్యులు సంకు అశోక్, కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ పాల్గొన్నారు.



# విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

### ఆల్ ఫోర్స్ లో విద్యార్థులకు హౌస్ ఎలక్షన్స్ - ఆల్ఫోర్స్ అధినేత వి. నరేందర్ రెడ్డి



**సుల్తానాబాద్ జులై 05 (నినాదం న్యూస్):** పాఠశాల నుంచి విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రో త్సహించేం దుకు ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్ల ప్పుడూ ముందుంటాయని అధినేత నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ధ్రువ, లక్ష్య, సరస్, తేజస్ గ్రూపులకు హౌస్ ఎలక్షన్స్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మారుతు న్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యార్థులకు అన్ని రంగాల్లో తర్ఫీదు ఇచ్చేందుకు నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యాబోధన చేస్తున్నామని, అందులో భాగంగానే వివిధ అంశాలపై పోటీలు నిర్వహించేందుకు పాఠశాలలో నాలుగు గ్రూపులను ఏర్పాటు చేసి, ప్రతి ఏటా ఎన్నికలు నిర్వహి స్తున్నామన్నారు. ఎన్నికల తతంగాన్ని తలపించే విధంగా విద్యార్థులను ఓటింగ్ ద్వారా కెప్టెన్, వైస్ కెప్టెన్లను ఎన్నుకోవడంతో గ్రూపుల మధ్య పోటీత త్వం ఏర్పడు తున్నారు. పోటీల్లో నిలబడ్డ విద్యార్థులు తమకు ఓటు వేయాలని అభ్యర్థులు నిర్వ హించిన ప్రచారం ఎన్నికల వాతావరణాన్ని తల పించాయి .ఈ ఎన్నికలలో విద్యార్థులు తమ యొ క్క ఓటు హక్కును విధిగా ఉపయోగించుకున్నారు చిన్నతనంలోనే ఓటు హక్కునువినియోగించు కోవడం తో చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. దీంతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవాడ తాయని భవిష్యత్తులో మంచి రాజకీయ నాయ కులు ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్ర మంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు, ప్రిన్సిపల్, ఆధ్యాపబృందం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హాజరు పర్యవేక్షించాలి


### కాలేజీలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జులై 5(నినాదం న్యూస్):** జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల నమో దు శాతం పెంచాలని, కాలేజీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభు త్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ప్రతి విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చేలా ప్రోత్సహించాలని, వారి తల్లి దండ్రులతో మాట్లాడి అడ్మిషన్లు పెంచాలని అన్నారు. కళాశాలలో విద్యా ర్థుల హాజరు శాతం పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాల్లో జూనియర్ కాలేజీ విద్యా ర్థుల వసతి అంశాన్ని పరిశీలిస్తామని అన్నా రు. ఒకేషనల్ కోర్సులు చదివే విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారికి అవసరమైన మెటీరియల్ ను జిల్లా యంత్రాంగం నుండి సమకూరుస్తామని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు తదుపరి ఉన్నత విద్యలో ఉచితంగా ప్రవేశాలు, అనేక అవకాశాలు ఉన్నాయని, ఇలాంటి వెసులుబాట్లను తెలియజేసేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలు ఉన్నచోట్ల ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ అంశాన్ని అధికారులతో చర్చిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి వి.గంగాధర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## ఓ భామ అయ్యో రామ అంటోన్న సుహాస్



సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధ దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. జులై 11న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.ట్రైలర్ చూస్తుంటే.. ఇదొక క్యూట్ అండ్ ఎంటర్-టైనింగ్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్‌లోని ప్రతి ఫ్రేమ్ కలర్‌ఫుల్‌గా ఉంది. సుహాస్ ఎంతో ఎనర్జీగా కనిపించాడు. హీరోయిన్ మాళవిక, హీరో సుహాస్ మధ్య వచ్చే సన్నివేశాలు ఎంతో వినోదాన్ని పంచాయి. ఇక ఈ చిత్రంలో దర్శకులు హరీశ్ శంకర్, మారుతి అతిథి పాత్రల్లో మెరవబోతున్నారు.

## హీరోగా వస్తున్న టూరిస్ట్ ఫ్యామిలీ డైరెక్టర్

టూరిస్ట్ ఫ్యామిలీ సినిమాతో మొదటి చిత్రంతోనే బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు అభిషన్ జీవింత్. శశి కుమార్, సిమ్రాన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ చిత్రం తమిళంలో రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత అభిషన్ మరో సినిమాను తెరకెక్కిస్తాడు అనుకుంటే హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. అభిషన్ హీరోగా అరంగేట్రం చేయబోతున్న ఈ సినిమాకు 'కరెక్టెడ్ మచ్చి' అనే టైటిల్ పెట్టినట్లు తెలుస్తుంది. ఇందులో మలయాళ నటి అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించబోతున్నట్లు- సమాచారం. అభిషన్ జీవింత్ 'టూరిస్ట్ ఫ్యామిలీ' సినిమాలో ఒక చిన్న పాత్రలో నటించిన విషయం తెలిసిందే. చేసింది చిన్న పాత్రే అయిన తన నటనతో అందరిని మెప్పించాడు. అయితే ఇప్పుడు పూర్తిస్థాయి నటుడిగా మారుతుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. 'కరెక్టెడ్ మచ్చి' సినిమాకు టూరిస్ట్ ఫ్యామిలీ చిత్రానికి కో-డైరెక్టర్‌గా పనిచేసిన అభిషన్ సహచరుడు దర్శకత్వం వహించనున్నారని టాక్. ఈ ప్రాజెక్ట్ ప్రారంభ దశలో ఉందని, త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. అనస్వర రాజన్ సూపర్ శర, థగ్స్, రేఖచిత్రం, పైంకిలి వంటి చిత్రాలతో గుర్తింపు పొందింది.



## రాజాసాబ్ ముగింపులో ప్రభాస్

*కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్' చిత్రీకరణను ముగించే పనిలో ఉన్నారు. అలాగే ప్రభాస్‌తో హను రాఘవపూడి చేస్తోన్న చిత్రాన్ని చకచకా పరుగులు పెట్టిస్తున్నారు. ఇక ఇప్పుడు మరోవైపు 'స్పిరిట్'ను పట్టాలెక్కించేందుకు జోరుగా సన్నాహాలు చేసుకుంటున్నారు. 'యానిమల్' విజయం తర్వాత సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ--సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రి కథానాయిక. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు నుంచి సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు- సమాచారం. ఇప్పటికే దీని కోసం ప్రభాస్ బల్క్ డేట్స్ కేటాయించినట్లు- సమాచారం ప్రస్తుతం దీనికి తగ్గట్లు-గానే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసినట్లు తెలిసింది. హైఓల్టేజ్ కాప్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. దీన్ని తొమ్మిది భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్.*



## రజనీ సినిమాలో గెస్ట్ రోల్ కోసం

# ముంబై తారల ఆసక్తి

సౌత్ హీరోలు నార్త్‌లో సిసినిమాలు చేయాలనుకోవం కామన్. అయితే ఇప్పుడు ముంబయి స్టార్ హీరోలు దక్షిణాది చిత్రాల్లో వర్క్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. సల్మాన్, అమితాబ్, సైఫ్, అక్షయ్, అజయ్ దేవగన్ స్టార్స్ టాలీవుడ్ తెరంగేట్రం జరిపోయింది. కానీ వీరంతా వివిధ స్టార్స్‌తో వర్క్ చేశారు. కానీ కేవలం ఒక్క రజనీకాంత్ కోసం నార్త్ స్టార్ హీరోలు క్యూ కట్టడమంటే మామూలు విష యం కాదు. ఒకప్పుడు బాలీవుడ్‌లో సౌత్ హీరోలు పెద్దగా క్లిక్ అవ్వని టైంలో రజనీకాంత్ తన మార్క్ క్రియేట్ చేసి తనకంటూ ఓన్ మార్కెట్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రజెంట్ కోలీవుడ్ డబ్బింగ్ చిత్రాలతోనే హిందీ ఆడియన్స్‌ను పలకరిస్తున్నారు. రజనీ.. ఇప్పుడు బీటౌన్ స్టార్ హీరోలకు కోలీవుడ్‌లో ఐడెండిటీని క్రియేట్ చేస్తు న్నాడు. వెట్టయాన్‌తో తొలిసారిగా తమిళ తంబీలను పలకరించాడు బిగ్ బి. 33 ఏళ్ల తర్వాత లెజెండరీ యాక్టర్లు తెరపై కనిపించారు. బొమ్మ బ్లాక్ బస్టర్ అయ్యింటే ఈ ఆనందం డబుల్ ఉండేది. కానీ ఫ్లాప్ వల్ల బిగ్ బి కనిపించినా.. ఉపయోగం లేకుండా పోయింది. ఇప్పటి వరకు సౌత్ మొహమే చూడని అమీర్ ఖాన్ రజనీకాంత్ మూవీతోనే కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తోన్న కూలీలో ఓ స్పెషల్ రోల్ చేయబోతున్నాడు. దహ అనే క్యారెక్టర్ చేస్తున్నట్లు- రీసెంట్లీ- పోస్టర్ పంచుకుంది యూనిట్. సుమారు 15 నిముషాలు కనిపించబోతున్నాడని టాక్. 1995లో వచ్చిన ఆటంక్ హి ఆటంక్ తర్వాత అంటే 30 ఇయర్స్ తర్వాత ఈ ఇద్దరు స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారు. ఈ ఇద్దరే కాదు షారూఖ్ ఖాన్ ను కూడా రజనీ కోసం పట్టుకు రాబోతున్నాడట నెల్సన్ దిలీప్ కుమార్. జైలర్ 2లో క్యామియో రోల్ కోసం అప్రోచ్ అయ్యారని తెలుస్తోంది.



## సొంతింటికి దూరమైన

# భావన కలుగుతోంది

అలంకార పాత్రల కంటే.. యాక్షన్ పాత్రలకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తానని అంటోంది నాయిక ప్రియాంక చోప్రా హాలీవుడ్‌లో వరుస సినిమాలతో మెప్పిస్తూనే.. మరోవైపు సిరీస్‌లతోనూ సత్తా చాటు తున్న కథానాయికీమె. ఇటీవలే ప్రియాంక 'హెడ్స్ ఆఫ్ స్టేట్' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది. ఇందులో ప్రపంచాన్ని కాపాడే ఏజెంట్ నోయల్ బిస్సెట్ పాత్రలో కనిపించి తన నటనతో ఆకట్టుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రియాంక ఈ సినిమా, తన రాబోయే ప్రాజెక్టుల గురించి కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది. ఇలాంటి పాత్రలు రావడం అరుదు... ''దర్శకుడు ఇల్యా నైషుల్లర్ 'హెడ్స్ ఆఫ్ స్టేట్' గురించి నాతో మొదటిసారి మాట్లాడిన రోజే ఇందులో భాగం కావాలని నిర్ణయించుకున్నా. ఈ యాక్షన్ చిత్రానికి ఒక మహిళ నాయకత్వం వహించడం ముఖ్యమని దర్శకుడు భావించారు. అదే నన్ను ఈ సినిమా చేయాలనే కోరికను కలిగించింది. ఇలాంటి పాత్ర లు నటీమణుల దగ్గరికి రావడం చాలా అరుదు. సినిమాలు ఎక్కువగా కథానాయకులే ప్రధాన కథాంశంగా రూపొందుతుంటాయి. కానీ ఇలా హీరోలకు దీటుగా యాక్షన్ సీక్వెన్స్ చేసే మహిళా పాత్రల్ని సృష్టించడం గౌరవంగా ఉంది.

# ఐశ్వర్య-అభిషేక్ బచ్చన్‌ల విడాకుల పుకార్లు

## రూమర్స్‌ను మేము పట్టించుకోమన్న అభిషేక్

కొన్ని రోజులుగా అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ విడాకులు అంటూ నానా రకాల రూమర్స్ వస్తున్నాయి. కానీ వాటిపై వీరిద్దరూ స్పందించట్లేదు. తరచూ వీరిద్దరూ వేర్వేరుగా కనిపిస్తుండటంతో ఈ రూమర్లు మరింత పెరుగుతున్నాయి. తాజాగా అభిషేక్ బచ్చన్ వీటిపై ఇన్ డైరెక్ట్ గా స్పందించాడు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని మా ఇంట్లో పెద్దగా పట్టించుకోం. కేవలం వర్క్ గురించి మాత్రమే మేం డిస్కస్ చేసుకుంటాం. ఖాళీగా ఉంటే అందరం కుటుంబ విషయాలను పంచుకుంటాం. మా అమ్మ, నా భార్య బయటి విషయాలను ఇంట్లోకి అస్సలు తీసుకురారు. బయట ఎన్ని రకాల రూమర్లు వచ్చినా వారు పెద్దగా పట్టించుకోరు. రీసెంట్ గా ఇలాంటివి మా గురించి ఎక్కువగా వస్తున్నాయి అంటూ అభిషేక్ పరోక్షంగా తమ విడాకుల రూమర్స్‌పై తెలిపాడు. మా కుటుంబం అంతా చాలా సంతోషంగా ఉన్నాం. ఎలాంటి సమస్యలు లేవు. నేను ఐశ్వర్యరాయ్ ను స్విట్జర్లాండ్ లో 1995లో ఫస్ట్ -టైమ్ కలిశాను. అప్పుడే ఆమె నాకు ఎంతో నచ్చింది. ఫస్ట్ టైమ్ మేం డిన్నర్‌కు వెళ్లాం. అప్పటి నుంచే ఇద్దరి మధ్య క్లోజ్ నెస్ పెరిగింది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741